www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 శనివారం

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

రంగారెడ్డి। 23, నవంబర్ 2024

తెలుగు దిన పత్రిక

సంపుటి: 6 సంచిక: 174, పేజీలు: 12, వెల: రూ.5/-



## తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి

- డిసెంబర్ 9న విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సీఎం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 21 (వెలుతురు): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులను శుక్ర వారం నాడు పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .అక్కడ పనిచేస్తున్న కూలీలను పలకరించి.పనులు జరుగుతున్న తీరు, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి.కాగా వచ్చే నెల డిసెంబర్ 9న రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు కానున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా తమను కలిసి తెలంగాణ తల్లి విగ్రహా ఏర్పాటు పనులు. తమ యోగ క్షేమాలను అడిగి తెలుసుకునందుకు సంతోషంగా ఉందని అక్కడ పనులు నిర్వహించున్న కార్మికులు తమ ఆనందాన్ని తెలియజేశారు. తెలంగాణ తల్లి విగ్రహం పనులను త్వరగా పూర్తి చేస్తామని కార్మికులు తెలిపారు.



## డిసెంబర్ 15,16 తేదీల్లో గ్రూప్ -2 పరీక్షలు

- తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల షెడ్యూల్ విడుదల





హైదరాబాద్,నవంబర్22(వెలుతురు): తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలో 783 గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ కోసం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. డిసెంబర్ 9వ తేదీ నుంచి హాల్ మిగతా..2లో

## 26న ఓయూలో జాబ్‌మేళా



హైదరాబాద్,నవంబర్22(వెలుతురు): ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 26 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు.

## ఏనుగులు పోతుంటే కుక్కలు మొరుగుతాయి

- మీవి ఏనాడైనా వ్యవసాయం చేసిన మొహాలా
- రైతులకు బేడీలు వేసిన వారు రైతుల గురించి మాట్లాడడమా
- ఖరీఫ్‌కు, రబీకి తేడా తెలియని వారా విమర్శలు చేసేది
- గుట్టలు మాయం చేసిన మీకు ప్రజల గురించి తెలుసా: మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డ రేణుక

2లో



# అనర్హతపై...

## - స్పీకర్ నిర్ణయమే ఫైనల్

- తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం
- ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన
- నాలుగు వారాల గడువు పెడుతూ ఇచ్చిన తీర్పు కొట్టివేత
- అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సిజె ధర్మాసనం సంచలన తీర్పు

హైదరాబాద్,నవంబర్22(వెలుతురు): ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌దేనని కూడా స్పష్టం చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత







పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. భారాస తరపున ఎమ్మెల్యేలుగా గెలిచిన మిగతా..2లో





## భారతీయ సంస్కృతీ.. సంప్రదాయాలు గొప్పవి

- వాటిని మరింతగా పటిష్టం చేసుకోవాలి
- లోక్‌మంథన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పిలుపు
- రెండురోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీకి ప్రయాణం

హైదరాబాద్,నవంబర్22(వెలుతురు): భారతీయ సంస్కృతి, ఆచారాలను నిరంతరం పటిష్టం చేయాల్సి ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో లోక్‌మంథన్ ప్రధాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్ మంథన్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. '2018లో రాంచీలో లోక్‌మంథన్ కార్యక్రమంలో పాల్గొన్నా. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పటిష్ఠానికి ఈ ప్రయత్నం గొప్పది. ఇందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నా. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతిలో భాగం. ఇది ఇంద్రధనస్సులోని సౌందర్యాన్ని సూచిస్తుంది' అని ద్రౌపదీ ముర్ము అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేసే గొప్ప కార్యక్రమం అని లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన పరంపర చాలా ఘనమైనవి అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మిగతా..2లో



**భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతిలో భాగం. ఇది ఇంద్రధనస్సులోని సౌందర్యాన్ని సూచిస్తుంది' అని ద్రౌపదీ ముర్ము అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేసే గొప్ప కార్యక్రమం అని లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన పరంపర చాలా ఘనమైనవి అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం.. పాటిస్తాం అన్నారు. ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని తెలిపారు.**





## కర్ణాటక దుర్గాపరమేశ్వరి దేవాలయంలో పూజలు నిర్వహించిన మంత్రి ప్రభాకర్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 22: దక్షిణ కర్ణాటక జిల్లా సుప్రసిద్ధ కటీలు శ్రీ దుర్గాపరమేశ్వరి దేవస్థానంలో శుక్ర వారం నాడు అమ్మ వారిని దర్శించుకున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు. అలాగే కర్ణాటక రాష్ట్రం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కుద్రోలి శ్రీ గోకర్ణనాథ స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, స్పోర్ట్స్ ఛైర్మన్ శివసేన రెడ్డిలు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు. ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు అమ్మ వారికి ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు. స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో మలుపు తిరిగిన యువత భవిత

- ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు
- నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు
- ప్రకటన విడుదల చేసిన సీఎం కార్యాలయం



హైదరాబాద్,నవంబర్22(వెలుతురు): కాంగ్రెస్ ప్రజా పాలనపై తెలంగాణ సీఎంవో నోట్ విడుదల చేసింది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసిందని పేర్కొంది. ప్రజా పాలనలో తెలంగాణ యువత భవిత మలుపు తిరిగిందని, తొలి ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల మేళా నిర్వహించిందని తెలిపింది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసిందని పేర్కొంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటి ఏడాదిలోనే 53 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టింది. గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీ లేక మిగతా..2లో

## వయనాడ్ నుంచి ప్రియాంక గెలుపు ఖాయం

- ఇక బిజెపికి నిద్రలేని రాత్రులు తప్పవు
- అన్నా చెల్లెళ్లు ఇద్దరూ లోక్‌సభలో ఏకిపారేస్తారు
- కాంగ్రెస్ నేత సచిన్ పైలెట్ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,నవంబర్22(వెలుతురు): రాహుల్‌కు తోడు ప్రియాంక కూడా పార్లమెంట్‌లో అడుగు పెట్టబోతున్నారని, ఇక అధికార పార్టీకి వణుకు తప్పదని కాంగ్రెస్ పార్టీ నేత సచిన్ పైలెట్ అన్నారు. ఇద్దరు నేతలు అధికార పార్టీని ఏకి పారేస్తారని అన్నారు. కేరళలోని వయనాడ్ లోక్ సభకు ఇటీవల ఉప ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బరిలో దిగిన ప్రియాంకాగాంధీ కచ్చితంగా విజయం సాధిస్తారని పార్టీ నేత సచిన్ పైలెట్ పేర్కొన్నారు. అంతేకాకుండా పార్లమెంటులో ప్రియాంక, రాహుల్ గాంధీలు కలిస్తే భాజపాకు నిద్రలేని రాత్రులు వస్తాయన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన మిగతా..2లో

## అదానీతో ఒప్పందాలు రద్దు చేసుకోవాలి

- కాంగ్రెస్ డబుల్ స్టాండర్డ్ విధానాలు వీడాలి
- ఒప్పందాలు రద్దు చేసుకునేలా రాహుల్ చర్య తీసుకోవాలి
- మీడియా సమావేశంలో కెటిఆర్ డిమాండ్



హైదరాబాద్,నవంబర్22(వెలుతురు): పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఒకలా, గల్లీలో మరోలా మాట్లాడున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అదానీ విషయంలో కాంగ్రెస్ పార్టీ నేతలంతా రెండు నాలుకల ధోరణితో ఉన్నారని కేటీఆర్ మండిపడ్డారు. అదానీతో తెలంగాణ సర్కార్ చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో మిగతా..2లో

## 'ది సబర్మతి రిపోర్ట్' మూవీకి టాక్స్ మినహాయింపు ఇవ్వండి

- కాంగ్రెస్ కుట్రలను బట్టబయలు చేసిన సినిమా ఇది
- ఒక వర్గానికి కొమ్ము కాస్తూ కాంగ్రెస్ చరిత్రను కనుమరుగు చేస్తూనే ఉంది
- క్రికెట్‌లో పాకిస్తాన్ గెలిస్తే ఇండియాలో సంబురాలు చేసుకునే వాళ్లను ఏమనాలి?
- ఇండియా గెలవొద్దని కోరుకునే వాళ్లను ఏమనాలి?
- ఇప్పటికీ మినీ పాకిస్తాన్, మినీ బంగ్లాదేశ్, మినీ ఆఫ్ఘనిస్తాన్ బస్తీలున్నాయి
- సమాజంలో ఇకనైనా మార్పు రావాలి
- సబర్మతి వంటి సినిమాలు మరెన్నో రావాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....
- హైదరాబాద్ జీవీకే మాల్‌లో 'ది సబర్మతి రిపోర్ట్' మూవీని వీక్షించిన కేంద్ర మంత్రి
- ప్రతి ఒక్కరూ ఈ సినిమాను చూడాలని పిలుపు
- కాంగ్రెస్ కార్యకర్తలంతా ఈ సినిమా చూసి వాస్తవాలు తెలుసుకోవాలని హితవు



హైదరాబాద్ వెలుతురు నవంబర్ 22: 'ది సబర్మతి రిపోర్ట్' సినిమాకు రాష్ట్ర ప్రభుత్వం ట్యాక్స్ మినహాయింపు ఇవ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. గోద్రా ఘటనను తప్పుడుగా చిత్రీకరించి చరిత్రను కనుమరుగు చేసేందుకు యత్నించిన కాంగ్రెస్, ఒక సెక్షన్ మీడియా కుట్రలను ఈ సినిమా ద్వారా బట్ట బయలు చేయడం అభినందనీయమన్నారు. "ది సబర్మతి రిపోర్ట్" వంటి అద్భుతమైన సినిమాను అందించిన దర్శక నిర్మాతలకు, సినీ నటీనటులకు ప్రత్యేక అభినందిస్తున్నట్లు తెలిపారు. మిగతా..2లో



## అదానీతో మోడీది ఆర్థిక బంధం

- అదానీని వెంటనే అరెస్ట్ చేయాలి
- తెలంగాణలో అదానీకి ఇంచుభూమి ఇవ్వలేదు
- కెటిఆర్ వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ మండిపాటు

హైదరాబాద్,నవంబర్22(వెలుతురు): దిగ్గజ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ లంచం వ్యవహారం తెలంగాణ రాజకీయాలను వేడెక్కిస్తోంది. అదానీ అంశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. అలాగే ప్రధాని మోదీపైనా నిప్పులు చెరిగారు. స్కిల్ యూనివర్సిటీకి మిగతా..2లో

## అదానీతో ఒప్పందాలు రద్దు చేసుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. అదానీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలపై తెలంగాణ బీజేపీ వైఖరి ఏంటో చెప్పాలి?. అదానీ వ్యవహారంతో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనని మరోసారి రుజువైంది.అదానీతో దేశానికి నష్టమైతే తెలంగాణకు నష్టం కాదా?. దీనిపై రాహుల్ గాంధీ జవాబు చెప్పాలన్నారు.అదానీ అవినీతిపరుడైతే సీఎం రేవంత్ రెడ్డి నీతిపరుడు ఎలా అవుతాడో రాహుల్ చెప్పాలని అన్నారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే అదానీతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయించాలి. కెన్యా లాంటి చిన్న దేశాలే రద్దు చేసుకున్నప్పుడు రేవంత్ ఎందుకు రద్దు చేసుకోరు?. అదానీతో ఒప్పందాలపై పునరాలోచన చేయాలని ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి సైతం అన్నారు. ఈ అంశంలో షర్మిల సూచనలను ముఖ్యమంత్రి తీసుకోవాలి. మహారాష్ట్ర వెళ్లి అదానీని గజదొంగ అన్న రేవంత్.. తెలంగాణాలో మాత్రం గజమాల వేస్తున్నారు. స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు తీసుకోవడం తప్పా?.. కాదా?. కోహినూరు హోటల్లో మంత్రి పొంగులేటి, అదానీ రహస్య సమావేశమైన మాట వాస్తవం. ఆయనతో రేవంత్ సర్కార్ రద్దు ఒప్పందాలు చేసుకోవటం లేదా?. అదానీ వేల కోట్ల రూపాయల ఒప్పందాలపై రోజూ విమర్శించే రాహుల్ దీనికి సమాధానం చెప్పాలి. రాహుల్‌కు తెలిసే రేవంత్ రెడ్డి విరాళం తీసుకున్నారా?. జాతీయ పార్టీకి ఢిల్లీలో ఒక నీతి ఉంటే గల్లీలో మరొక నీతి ఉంది. బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ అయితే కాంగ్రెస్ డబుల్ స్టాండర్డ్ పార్టీనా?.అని ప్రశ్నలు కురిపించారు. కేసీఆర్ హయాంలో ఎంత ప్రయత్నం చేసినా తెలంగాణలో అదానీకి అవకాశం ఇవ్వలేదు. ఆయనతో మేము ఫొటోలు దిగిన మాట వాస్తవం. అంతే మర్యాదగా బయటకు పంపించాం. రేవంత్ మాత్రం అదానీకి ఎర్ర తివాచీ పరిచి స్వాగతం పలికారు. అదానీతో చేసుకున్న రూ.12,400 కోట్ల ఒప్పందాలను వెంటనే రద్దు చేసుకోవాలి. బడే బాయ్ మోదీ ఆదేశాలను చోటా బాయ్ రేవంత్ అమలు చేశారు. తెలంగాణలో అదానీ వ్యాపార సామ్రాజ్య ఏర్పాటుకు ముఖ్యమంత్రి సహకారం అందిస్తున్నారు. అదానీ వ్యవహారంతో భారతదేశ ప్రతిష్ట మసకబారింది. ఈ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలి. రామన్నపేటలో అదానీ సిమెంట్ పరిశ్రమ వద్దని ఆందోళన చేసినా రేవంత్ పట్టించుకోలేదని అంటూ ధ్వజమెత్తారు.

## వయనాడ్ నుంచి ప్రియాంక గెలుపు ఖాయం

మొదటిపేజీ తరువాయి..

ఇంటర్వ్యూలో ఆయన ఈమేరకు వ్యాఖ్యానించారు. 'వయనాడ్ నుంచి ప్రియాంక చరిత్రాత్మక విజయం సాధించాలని అందరం ఎదురుచూస్తున్నాం. ఆమె చాలా సంవత్సరాలుగా పార్టీలో పనిచేస్తున్నారు. ఒకానొక సమయంలో ఆమె రాహుల్‌గాంధీ, సోనియా గాంధీ, రాజీవ్‌గాంధీలకు మద్దతుగా విస్తృతమైన ప్రచారం చేశారు. కాబట్టి ఆమె దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిన మహిళ. పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఆమె క్యాడర్‌ను ప్రోత్సహించడంలో ఆమె తన సత్తా చూపారు. పార్లమెంట్‌లో కేరళలోని ప్రజల కోసం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న మహిళలు, యువకుల కోసం ఆమె తన గళాన్ని విప్పుతారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీ ఉండటంతో ప్రభుత్వం మరింత జవాబుదారీ తనంగా వ్యవహరించే పరిస్థితి నెలకొంది. ఈక్రమంలో పార్లమెంట్‌లో రాహుల్, ప్రియాంకలు కలిస్తే భాజపా, ఎన్డీఏలకు నిద్ర లేని రాత్రులే మిగులుతాయి' అని ఆయన తెలిపారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఆయన రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు వచ్చాయి.

ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ప్రియాంక పోటీకి దిగారు. ఈనెల 13న వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక జరిగాయి. ఈనెల 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

## డిసెంబర్ 15,16 తేదీల్లో గ్రూప్ -2 పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

టికెట్లో కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. డిసెంబర్ 15,16 తేదీల్లో పరీక్షల్ని నిర్వహిస్తారు.తెలంగాణ గ్రూప్-2 రాత పరీక్ష షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ 9వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ మేరకు పరీక్షల టైం టేబుల్ టీజీపీఎస్సీ విడుదల చేసింది.తెలంగాణలో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి డిసెంబరు 15, 16 తేదీల్లో రాత పరీక్షలు జరుగుతాయని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. గ్రూప్ 2 హాల్ టికెట్లు డిసెంబరు 9 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయనికమిషన్ పేర్కొంది.

తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల టైంటేబుల్, సూచనలతో కూడిన వివరాలను వెబ్‌సైట్‌లో విడుదల చేశారు. ప్రతి పేపర్‌లో 150 ప్రశ్నలుంటాయి. 150 మార్కులకు పరీక్ష జరుగుతుంది.

## ప్రజాపాలనలో మలుపు తిరిగిన యువత భవిత

మొదటిపేజీ తరువాయి..

విసిగి వేసారిన నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు తెచ్చింది.అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేపట్టారు. అప్పటివరకు పెండింగ్ లో ఉన్న పరీక్షలు, ఫలితాలకు ఉన్న అడ్డంకులన్నింటిని ప్రభుత్వం తొలగించిందని తెలిపింది. పదేండ్లుగా ఉద్యోగాల భర్తీ లేకుండా యువత నష్టపోకుండా టీజీపీఎస్సీ నియామకాలకు వయో పరిమితిని సడలించింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రద్దయిన... వాయిదా పడ్డ... పెండింగ్‌లో పెట్టిన ఫలితాలన్నింటినీ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించింది. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వార్షిక జాబ్ క్యాలెండర్ ను ప్రకటించింది. క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిరంతర ప్రక్రియగా నిర్వహించే వినూత్న విధానాన్ని అమల్లోకి తెచ్చింది. బీఆర్ఎస్ హయాంలో పేపర్ల లీకేజీతో ఒకేసారి డీఎస్సీ వేసి 7857 టీచర్ పోస్టులు భర్తీ చేస్తే? కొత్త ప్రభుత్వం కేవలం పది నెలల వ్యవధిలోనే 11062 పోస్టులతో మెగా డీఎస్సీ 2024 నిర్వహించింది. జులైలో పరీక్షలు నిర్వహించి, రికార్డు వేగంతో సెప్టెంబర్ 30వ తేదీన ఫలితాలను వెల్లడించింది. ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. వీరిలో 10006 మంది ఉద్యోగాల్లో చేరారు.

రెసిడెన్షియల్ సొసైటీల పరిధిలో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులన్నీ కలిపి.. కొత్త ప్రభుత్వం 8,304 మందికి నియామక పత్రాలను అందించింది. పేపర్ లీకేజీతో గందరగోళంగా మారిన గ్రూప్ 1 పరీక్షను కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసింది. 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది.

షెడ్యూలు ప్రకారం నవంబర్ లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేసింది. టీజీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఈ ఏడాదిలో 3,393 ఉద్యోగ నియామకాలు చేపట్టింది. ఇరిగేషన్ విభాగంలో 687 మంది ఏఈఈలకు, రవాణా శాఖ పరిధిలో 96 మంది ఏఎంవీఐలకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్వయంగా నియామక పత్రాలు అందించారు.

గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన గ్రూప్ 4 తుది ఫలితాలను టీజీపీఎస్సీ వెల్లడించింది. మొత్తం 8143 మంది ఎంపికైన అభ్యర్థులకు ప్రజా ప్రభుత్వం తొలి విజయోత్సవాల సందర్భంగా నియామక పత్రాలు అందించడం.? పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా కానిస్టేబుల్ పోస్టుల నియామకాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం అధిగమించింది. ఎంపికైన 16067 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించింది. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో 7094 మంది స్టాఫ్ నర్స్ ల నియామకాలు విజయవంతంగా పూర్తి చేసింది. వీరిలో 6956 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చింది.

ఇటీవలే 1,284 ల్యాబ్ టెక్నీషియన్, 2,050 నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్ నర్స్) పోస్టులు, 633 ఫార్మసిస్ట్ (గ్రేడ్ 2) పోస్టుల భర్తీ నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. మొత్తం 5378 పోస్టుల నియామకాలు వివిధ దశల్లో ఉన్నాయని నోట్ లో పేర్కొంది.

# భారతీయ సంస్కృతీ.. సంప్రదాయాలు గొప్పవి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడతాం.. పాటిస్తాం అన్నారు. ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని తెలిపారు. ఇన్ని భిన్న సంస్కృతులు ఒకేచోట ఉండటం నిజంగా చాలా గొప్ప విషయం అన్నారు. ఇవన్నీ కలిసిన సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనదన్నారు. వనవాసి, నగరవాసి అని లోకమంథన్ కార్యక్రమంలో.. అహల్యాబాయ్ హోల్కర్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరాంగనల పై ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని తెలిసి హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రేరణ ఎప్పటికీ మనకు అవసరం అన్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తుండటం అభినందనీయం అన్నారు. ఇండోనేషియా సహా వివిధ దేశాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా తమ సంస్కృతిని ప్రదర్శిస్తుండటాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. భారతదేశ ఆధ్యాత్మిక భావనలు, కళలు, సంగీతలు, విద్య, వైద్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందాయన్నారు. ప్రపంచానికి మనం జ్ఞాన దర్శనం చేశామన్నారు. ప్రపంచమంతా ప్రస్తుత సమయంలో మళ్లీ భారతదేశ జ్ఞానాన్ని పంచాల్సిన అవసరం ఏర్పడింది. విదేశీ శక్తులు శతాబ్దాలుగా మన మీద జులాం ప్రదర్శించాయి. మన సంస్కృతిని, భాషను, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను విధ్వంసం చేశాయి. మనలో ఐకమత్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని తెలిపారు. మనలో బానిస మూలాలను చొప్పించారన్నారు. కానీ మన దేశ ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ.. వీటిని నిరంతరం జీవింపజేశారన్నారు. ఇకపైనా వీటిని కొనసాగించాల్సిన




అవసరం ఉందని తెలిపారు. భారతదేశం బానిసత్వ మూలాలను తొలగించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజ్ పథ్ పేరు కర్తవ్యపథ్ మారిందన్నారు. దర్బార్ హాల్ పేరు.. గణతంత్ర మండప్ గా మార్చామన్నారు. ఇది బానిసత్వ ఆలోచనలను తొలగించే దిశగా జరుగుతున్న ప్రయత్నం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. ఇటీవల.. ఓ హైకోర్టులో మహిళా జడ్జి విగ్రహాన్ని ప్రారంభించారన్నారు.

కానీ ఆ విగ్రహం కళ్లకు నల్లని గంతల కట్టలేదని, ఇది మనం సాధిస్తున్న మార్పుకు సంకేతం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు. ఐకమత్యం, సమరసతే మన సభ్యత.. మన భవిష్యత్తు అన్నారు. ఈ దిశగా మనమంతా కలిసి పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. లోక్ మంథన్ కార్యక్రమం అనంతరం బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుగు ప్రయాణం అయ్యారు. నేటితో రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన ముగింది.

## ముగిసిన రాష్ట్రపతి పర్యటన

### బేగంపేటలో గవర్నర్ తదితరుల వీడ్కోలు

హైదరాబాద్,నవంబర్22(వెలుతురు): భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము రెండు రోజుల హైదరాబాద్ పర్యటన ముగిసింది. రెండురోజులపాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్రపతి తిరిగి రాజధాని ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మా, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

# అనర్హతపై... స్పీకర్ నిర్ణయమే ఫైనల్

(మొదటి పేజీ తరువాయి)

కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు.

సెప్టెంబరు 9న దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి వి. నరసింహాచార్యులు దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది. దీంతో జంపింగ్ జంపాగ్‌లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పారటీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకునేలా అదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం వినోద్ కుమార్‌కు సింగిల్ బెంచ్ ఆదేశించింది.

సింగిల్ బెంచ్ ఆదేశాలను సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ చేశారు. అసెంబ్లీ కార్యదర్శి రిట్ అప్పీల్‌పై హైకోర్టు తీర్పు ప్రకటించింది. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు డివిజన్ బెంజ్ స్పష్టం చేసింది. స్పీకర్‌కు ఏలాంటి నిర్దుష్ట సమయం అంటూ లేదని హైకోర్టు తేల్చిచెప్పింది. తగిన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు కొట్టేవేసింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై 10వ షెడ్యూల్ ప్రకారం నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు సీజే ధర్మాసనం సూచించింది.

## ఫిరాయింపులపై స్పీకర్ చర్య తీసుకోవాలి

### లేదంటే సుప్రీంను ఆశ్రయిస్తాం: కెటిఆర్



హైదరాబాద్,నవంబర్22(వెలుతురు): ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై శాసనసభాపతి నిర్ణయం తీసుకోకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. అనర్హత పిటిషన్ల విషయమై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని బెంచ్ తీర్పుపై ఆయన స్పందించారు. మొన్నటి వరకు సభాపతిని ఆదేశించే అధికారం కోర్టుకు లేదని వాదించారని కేటీఆర్ గుర్తు చేశారు. రీజనబుల్ పీరియడ్‌లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు సీజే స్పష్టం చేశారని, రీజనబుల్ పీరియడ్ అంటే మూడు నెలలు అని మణిపుర్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో స్పష్టంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

# అదానీతో మోడీది ఆర్థిక బంధం

మొదటిపేజీ తరువాయి..

అదానీ నుంచి తెలంగాణ సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అని కేటీఆర్ ప్రశ్నించడంపై మహేశ్ గౌడ్ స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి కేటీఆర్ విరాళం ఇచ్చినా తీసుకుంటామంటూ ఆయన చురకలు అంటించారు.అదానీ కుంభకోణాన్ని అమెరికా అధికారులు బట్టబయలు చేసినందున వెంటనే అతన్ని అరెస్టు చేయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. అదానీ దాదాపు రూ. 2వేల కోట్ల మేర లంచాలు పంచారు. ఆయన అవినీతిపై రాహుల్‌గాంధీ ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ స్పందించలేదు. అర్హత లేకపోయినా అదానీకి రూ.వేల కోట్ల రుణాలు ఇచ్చారు. ప్రధాని మోదీ అండతో అనేక విమానాశ్రయ కాంట్రాక్టులు చేజిక్కించుకుని అవినీతి సామ్రాజ్యం స్థాపించారని అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అదానీపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపేందుకు తక్షణమే జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) ఏర్పాటు చేయాలని కోరారు. 2014 తర్వాత అదానీ సంపద ఎలా పెరిగిందో చూశాం. రూ.100 కోట్ల అవినీతి జరిగిందని చెప్పి సీఎంలను జైళ్లో వేశారు. రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడిన అదానీపై చర్యలేవని మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రశ్నించారు.

అదానీకి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇంచు భూమి ఇవ్వలేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తెలిపారు. నేరం రుజువైతే అదానీతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకుంటామని ఆయన తేల్చి చెప్పారు. అదానీ అరెస్టయితే ప్రధాని మోదీ రాజీనామా తప్పదని టీపీసీసీ చీఫ్ జోస్యం చెప్పారు. అదానీ ఆర్థిక నేరంలో మోదీకీ భాగస్వామ్యం ఉందంటూ మహేశ్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. అదానీని వెంటనే అరెస్టు చేయాలని, లంచం అంశంపై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదానీ అరెస్టయితే అనేక అంశాలు బయటకి వస్తాయని చెప్పుకొచ్చారు. మోదీ ప్రభుత్వంలో ఆయన వేల కోట్ల లబ్ది పొందారని, అదానీ ఆగడాలపై రాహుల్ ఎన్నిసార్లు ప్రశ్నించినా మోదీ కనీసం స్పందించలేదని మహేశ్ గౌడ్ మండిపడ్డారు. అర్హత లేకున్నా అదానీ రుణాలు పొందారని, ఆయన వల్ల ప్రజలపై పెను భారం పడిందని ఆగ్రహించారు. అనేక దేశాలనూ అదానీ మోసం చేశారంటూ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

కెన్యా దేశం మాదిరిగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదానీతో చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. అదానీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ.. ఢిల్లీలో ఒకలా తెలంగాణలో మరోలా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. అదానీ అవినీతిపరుడు అయినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నీతిపరుడు ఎలా అవుతాడో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుంచి రేవంత్ రెడ్డి సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అంటూ ప్రశ్నించారు.

కోహినూరు హోటల్లో మంత్రి పొంగులేటి, అదానీ రహస్య సమావేశం నిజం కాదా అంటూ ధ్వజమెత్తారు. అదానీతో దేశానికి నష్టమైతే తెలంగాణకు నష్టం కాదా అంటూ ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే అదానీతో తెలంగాణ సర్కార్ చేసుకున్న ఒప్పందాలు వెంటనే రద్దు చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మహారాష్ట్ర వెళ్లి అదానీని గజదొంగ అని చెప్పిన రేవంత్.. తెలంగాణలో మాత్రం ఆయనకు గజమాల వేశారంటూ ధ్వజమెత్తారు.

# ఏనుగులు పోతుంటే కుక్కలు మొరుగుతాయి

ఖమ్మం,నవంబర్22 (వెలుతురు): ఏనుగులు పోతుంటే కుక్కలు మొరుగుతూనే ఉంటాయి.. పట్టించుకోవాల్సిన అవసరం లేదని ప్రతి పక్షాలపై రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి హాట్ కామెంట్ చేశారు. ఖమ్మం జిల్లాలో రెండు రోజులపాటు హరీష్ రావు పర్యటన నేపథ్యంలో రేణుకా చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి వరకు కుక్కిన పేనులా ఉన్న అజయ్ నేడు మీసాలు తిప్పుతున్నాడని అన్నారు. రైతులకు బేడీలు వేసిన వాళ్ళు ఇవ్వాళ మాట్లాడుతున్నారని తెలిపారు. దుష్టశక్తులు ఏవో మాట్లాడుతున్నారని అన్నారు. కార్తీక మాసంలో అపశకునం మాటలు మాట్లాడుతున్నారని మండి పడ్డారు. ఖమ్మం జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్షాలను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు.ఖరీఫ్ కు రబీకు తేడా తెలియని వారు మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. పోలీసులు లేకుండా జనాల్లోకి వచ్చినా మొహాలామీవి అని కీలక వ్యాఖ్యలు చేశారు. గుట్టలు మాయం చేసిన మీరా మాట్లాడేది అంటూ మండిపడ్డారు. కోయిన్ని వెంకన్నను అడిగితే మీ పాపాలు బయట పడతాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. మీకు ప్రజల మీద సానుభూతి ఉంటే సలహాలు సూచనలు చేయండి. స్వీకరిస్తాం అన్నారు. రాష్ట్రంలో ఒక మాట దేశంలో ఒక మాట అంటూ మండిపడ్డారు. బిడ్డను జైల్ నుంచి విడిపించుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేశారో దేశ ప్రజలకు తెలుసని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రజలు చాలా హ్యాపీగా ఉన్నారన్నారు. రేవంత్ పాలన భేష్ అన్నారు. బీఆర్ఎస్ వాళ్లకు ఈర్ష్యా ద్వేషాలు పెరిగిపోయాయని మండిపడ్డారు. ఇవాళ హరీష్ రావు పర్యటననే ఓ జోక్ అన్నారు. నాగలి పట్టి దున్నిన మొహలా మీవి అన్నారు. మీ బ్రతుకులు కమిషన్ కాకతీయ, కమిషన్ భగీరథ అని తెలిపారు. మీరు మంచి చేస్తే ఎందుకు ఓడిపోయారన్నారు. బేడీలు వేసిన చరిత్ర మీది కాదా? అని ప్రశ్నించారు. ప్రజలను నానా హింసలు పెట్టింది మీరే అని మండిపడ్డారు. ఓడిపోయి ఏమి చేయాలో తెలియక ఇలాంటి జోకులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిద్రాహారాలు మని రేవంత్ పని చేస్తున్నారని తెలిపారు. మీకు ఆత్మ గౌరవం ఉందా? అని మండిపడ్డారు. మీకు రాష్ట్ర ప్రయోజనాల మీద కమిట్మెంట్ ఉందా అన్నారు. మీ రాజ్యసభ సభ్యులు ఏ స్కీం తెచ్చారన్నారు. పువ్వాడ అజయ్ కు ఏమీ కనబడవు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే నాతో రా?.కలిసి నడుద్దాం అన్నారు. నేను తిరిగిన ఊళు ్ళ నీవు తిరిగావా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వాళ్ళు మోపిన భారాన్ని మీరు, మనం కట్టలిసినా పరిస్థితి అన్నారు. నెలకాగానే జీతాలు ఇస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలతో సుజాతనగర్ లో రైతులు ఇబ్బందులు పడితే రైతుకు 6500 ఇప్పించానని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారులను రాష్ట్ర బహిష్కరణ చేయాలన్నారు. కొత్తగూడెంలో ఫ్రీ కండిషన్ ఎయిర్ పోర్ట్ రానుందన్నారు. ఆ రోజుల్లోనే కార్గో ప్లెయిన్ కూడా అడిగా అని గుర్తు చేశారు. ఖమ్మం జిల్లాలో అడవి అనేది లేకుండా పోయిందన్నారు. వైరాలో రైతులకు పంటలపై అవగాహన కోసం హాస్టల్ కట్టించాలని అనుకున్నామన్నారు. కొత్తగూడెం రైల్వే భూములను మనం తీసుకొని వాళ్లకు వేరే భూమి ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఖమ్మంను మర్చిపోనే పోను..నేను ఖమ్మం జిల్లా ఆడబిడ్డను. ఆ బిరుదు అది శాసిత్వం అన్నారు. వచ్చే ఏడాది స్తంభాద్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబోతున్నామని తెలిపారు. మత్స్యకారుల పండుగ రోజున పాలేరులో ఉత్సవాలు జరుపబోతున్నాం అన్నారు. నేలకొండపల్లి బౌద్ధ స్థూపం ను అభివృద్ధి చేయాలని టూరిజం శాఖ మంత్రిని కోరింది అన్నారు.

కేటీపీఎస్‌లో ఓ స్టేజి వచ్చిందంటే నా కృషి ఉంది అని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం పాల్వంచ స్పాంజ్ ఐరన్ ను మూసి వేసిందన్నారు. అక్కడి ట్రేడ్ యూనియన్ నాయకులతో మాట్లాడి మళ్ళీ తెరిపించాలని పోరాటం చేస్తాం అన్నారు. కేటీఆర్ మాటలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరం మొత్తం డొల్ల అంటే మీరు ఒప్పుకుంటారా? అని ప్రశ్నించారు.

మూసి ప్రక్షాళన ముమ్మాటికీ అవసరమే అన్నారు.ఏనుగులు పోతుంటే కుక్కలు మొరుగుతూనే ఉంటాయి.. పట్టించుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

# 'ది సబర్మతి రిపోర్ట్' మూవీకి టాక్స్ మినహాయింపు ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

శుక్రవారం రోజున హైదరాబాద్ లోని బంజారాహిల్స్ జీవీకే మాల్ లో 'ది సబర్మతి రిపోర్ట్' సినిమాను బండి సంజయ్ కుమార్ వీక్షించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, డాక్టర్ ప్రకాశ్ రెడ్డి, అధికార ప్రతినిధి జె.సంగప్పలతో కలిసి బండి సంజయ్ కుమార్ మాట్లాడారు. ఏమన్నారంటే...

ది సబర్మతి రిపోర్ట్ అద్భుతమైన సినిమా. ఈ సినిమాను తీసిన దర్శక, నిర్మాత, నటీనటులకు నా హ్యాట్యాఫ్. ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా ఇది. వివాదాల్లేకుండా తీసిన సినిమా.

నిజం నిప్పులాంటిది. కాంగ్రెస్ పార్టీ దేశ చరిత్రను వక్రీకరించి అర్థం పర్థంలేని విషయాలను జోడించి వాస్తవాలను తెరమరుగు చేసేందుకు యత్నించింది.

గోద్రా ఘటనలో కాంగ్రెస్ పార్టీ ఒక వర్గానికి మద్దతిచ్చింది. అయోధ్య నుండి వచ్చిన కరసేవకులను హతమార్చాలనే ఉద్దేశంతో ఈ దేశంలో మత విద్వేషాలు సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని కాంగ్రెస్ చేసిన కుట్రను ఈ సినిమా ద్వారా బహిర్గతం చేశారు.

గతం నుండి జాతీయవాదులు, బీజేపీ నాయకులు ఇదే విషయం చెబుతూ వచ్చారు. కరసేవకుల హత్యకు చేసిన కుట్రనే గోద్రా ఘటన అని చెప్పినా కాంగ్రెస్ పార్టీ, ఒక సెక్షన్ మీడియా కావాలని ప్రజల దృష్టి మళ్లించింది. కరసేవకులు అయోధ్య నుండి వస్తున్న రైలులో సిలిండర్ పేలిందని, గ్యాస్ స్టవ్ పేలిందని దుష్ప్రచారం చేశారు. ఈ సినిమాతో వాస్తవాలు బయటకు వచ్చాయి. జరిగిన సంఘటనకు కళ్లకు కట్టినట్లు చూపిన సినిమా ఇది.

నేటికీ సత్యం బయటకు రాకుండా కుట్రలు జరుగుతూనే ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ నిత్యం వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం చేస్తోంది.

ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో ఇండియా, పాకిస్తాన్ మధ్య క్రికెట్ జరిగితే.... పాకిస్తాన్ గెలిస్తే ఇక్కడ సంబురాలు చేసే వాళ్లున్నారు. ఇండియా గెలవొద్దని కోరే వాళ్లూ ఉన్నారు. చాలాచోట్ల మినీ పాకిస్తాన్, మినీ బంగ్లాదేశ్ వంటి కాలనీలున్నాయంటే ఎవరు మారాలో అర్థం చేసుకోవాలి. ఇప్పటికైనా సమాజం మారాలి.




జరుగుతున్న వాస్తవాలను సమాజం గుర్తించాలి. స్పందించాలి. శక్తవంతమైన సమాజ నిర్మాణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి.

ప్రతి ఒక్కరూ సినిమా చూడాలని కోరుతున్నా. వాస్తవాలు తెలుసుకోండి. కాంగ్రెస్ సహా కొన్ని పార్టీలు ఒక వర్గానికి కొమ్ము కాస్తూ హిందువులను ఏ విధంగా దెబ్బతీయాలని చూస్తున్నాయో అర్థం చేసుకోండి. దయచేసి కాంగ్రెస్ కార్యకర్తలంతా ఈ సినిమా చూసి వాస్తవాలు తెలుసుకోవాలని కోరుతున్నా.

అద్భుతమైన ఈ సినిమాకు ఉత్తర ప్రదేశ్ లో ట్యాక్స్ మినహాయింపు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే ది సబర్మతి రిపోర్ట్ సినిమాకు ట్యాక్స్ మినహాయింపు కోరుతున్నా.

చరిత్రను వక్రీకరించి వందల మంది చావుకు, హింసకు కారణమైన కాంగ్రెస్ కుట్రలను ఈ సినిమా ద్వారా బయటపెడితే తప్పేంటి? చరిత్రను తెరమరుగు చేయాలనుకుంటున్న ఈ తరుణంలో వాస్తవాలు బయటకు రావాలనే ఉద్దేశంతో ఈ సినిమా తీసిన దర్శక నిర్మాతలను అభినందిస్తున్నా. ఇలాంటి సినిమాలు ఇంకా తీయాలని సినిమా ఇండస్ట్రీని కోరుతున్నా.



## భాజాపాతోనే విద్య, వైద్య, ఉపాధి అవకాశాలు

**జిల్లాలో గుండంలొద్ది గ్రామం ఎక్కడ ఉందో కూడా చాలామందికి తెలియదు**

**అలాంటి మారుమూల గ్రామాల్లో కనీస సౌకర్యాలతో పాటు విద్య వైద్య ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తుంది**

**- ఎంపీ నగేష్. ఎమ్మెల్యే పాయల్ శంకర్‌లు**

**ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 22:** భాజాపతోనే విద్య వైద్య ఉపాధి అవకాశాలు జిల్లాలో గుండం లొద్ది గ్రామం ఎక్కడ ఉందో కూడా చాలామందికి తెలియదు అలాంటి మారుమూల గ్రామాల్లో కనీస సౌకర్యాలతో పాటు విద్య వైద్య ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తుందని ఎంపీ నగేష్. ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు అన్నారు అదిలాబాద్ మండలంలోని దివ్యగుడా పొట్టాం లోద్ది గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. చించు ఘాట్ నుంచి గ్రామం వరకు బీటి రోడ్డు అయ్యేలా కృషి చేస్తామని ఆయన అన్నారు గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయి త్రీ ఫేస్ కరెంటు లేక సాగునీటి సౌకర్యానికి నోచుకోలేకపోతున్నారని దీనిపై ఎంపీ గారు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు రాబోయే నాలుగు సంవత్సరాలలో గ్రామంలో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు గతంలో ఓట్ల కోసం వచ్చిన నేతలు గెలిచిన తర్వాత తిరిగి మళ్ళీ ముఖం చూపించే వాళ్ళు కాదు ఇప్పుడేం ఎన్నికలు లేవు కేవలం గిరిజన గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకం కింద లక్షల నిధులు మంజూరు చేస్తుందని ఆయన అన్నారు గ్రామంలో ఎలాంటి సమస్యలున్న నిర్భయంగా నన్ను ఎంపీ గారిని కలవచ్చని ఆయన అన్నారు.. కార్యక్రమంలో నాయకులు సంతోష్ దయాకర్ స్వామి ముకుందరావు రాజు తుకారం తదితరులున్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వ ఉదాసీనత వల్ల హిందువుల మనోభావాలు**

## తీవ్రంగా దెబ్బతింటున్నాయి

**తెలంగాణ బీజేపీ నాయకుడు బాల్ రెడ్డి బొక్క**

**రాజేంద్రనగర్ వెలుతురు నవంబర్ 22:** రాష్ట్రంలో హిందూ మందిరాలలో ఉన్న విగ్రహాల ధ్వంసం పట్ల తెలంగాణ బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు



రాష్ట్రంలో సికింద్రాబాద్ మొదలుకొని తాజాగా భూపాలపల్లి జిల్లా లో హనుమంతుని విగ్రహ ధ్వంసం వరకు జరిగిన దాడుల్లో ఇప్పటివరకు ఒక్క నిందితుడి పట్ల కఠినమైన వైఖరి ప్రదర్శించకుండా ఉండడమే ఇటివంటి ఘటనలు జరగడానికి కారణం అని అన్నారు తమ పార్టీ ఎంపీలు ఎక్కడికి వెళు తున్నారో తెలుసుకుని, సంబంధం లేకపోయినా పక్క జిల్లాల్లో కాపలా కాసి అడ్డుకుని అరెస్ట్ చేస్తున్న పోలీస్ లు,అసలు హిందూ మందిరాల మీద ఇటువంటి దాడులు ఎందుకు జరుగు తున్నాయి. ఎవరు చేస్తున్నారు, ఏ కారణం కోసం చేస్తున్నారు అనేది తేల్చి తమ చితశుద్ధి నిరూపించు కోవాలి అన్నారు. ప్రజా సమస్యల కోసం తాము రోడ్డు పైకి వస్తే శాంతి భద్రత పేరు చెప్తున్న పోలీస్ లు,హిందూ మందిరాల పై దాడులు శాంతి భద్రత లకి విఘాతం కాదా అని ప్రశ్నించారు.అమ్మవారి గుడి దగ్గర నుండి హనుమంతుని గుడి వరకు ధ్వంసం అవుతుంటే తెలంగాణ హిందువుల మనోభావాలు దెబ్బతింటుంటే, రేవంత్ రెడ్డి సర్కార్ చోద్యం చూస్తోంది అన్నారు.ధ్వంసం చేస్తున్న వారిని శిక్షించకుండా, వారి మానసిక పరిస్థితి సరిగా లేదని చేతులు దులుపుకోవడం సరికాదు అన్నారు.

హిందువుల ఓర్పుకి కూడా ఒక హద్దు ఉంటుంది అని,తమ సంస్కృతి,తాము నమ్మిన దైవ విగ్రహాలు ధ్వంసం అవుతుంటే ఇక చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని అన్నారు హోమ్ శాఖ స్వయంగా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఉన్నతస్థాయి సమీక్ష చేసి,వరుసగా జరిగుతున్న ఈ దాడులని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.



హైదరాబాద్ వెలుతురు నవంబర్ 22: శుక్రవారం రోజున న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ గౌడన్నతో కులగణన సర్వే గురించి చర్చిస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్.కుల గణనతోనే బీసీలకు రిజర్వేషన్లు పెరుగుతాయని పేర్కొన్న జాజుల లింగంగౌడ్.

# కల్వకుంట్ల కంత్రి రావుకు బహిరంగ సవాల్..!

- పీకుడు గురించి నీకంటే ఎక్కువ ఎవ్వరికి తెల్వద్...!
- ఎందుకంటే ఇతర దేశాల్లో పీకిపీకి ఇక్కడికొచ్చావ్ కనుక..!
- ఇక మీ అయ్య ప్రపంచ మేధావి...! నీవు యూనివర్సల్ మేధావి...!?
- ఎందులోనో తెలుసా
- మందిని ముంచుట్ల...!
- మనీ లాండరింగ్‌ల...!
- మందు గుద్దుట్ల..!
- భూములు దోచుట్ల..!
- నమ్మినోన్ని ముంచుట్ల..!
- దొంగ మాటలు చెప్పుట్ల...!
- దొరగిరి చూపుట్ల...!
- తెలంగాణను దోచుట్ల...!
- ప్రగాల్బాలు పలుకుట్ల...!
- కారుకూతలు కూయుట్ల...!
- కండకావరం చూపుట్ల...!
- కంత్రి మాటలు పలుకుట్ల..!
- ఎమ్మెల్యేలను బానిసలుగా చూసుట్ల..!
- మంత్రులను మనోవేదనకు గురి చేయుట్ల..!
- మానవ విలువలు నాశనం చేయుట్ల...!
- ఇక చెబితే చెంతాడంత.. వింటే వీధికొక్క రామాయణమంతా...



**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 22, 2024:** బిడ్డా కంత్రి కల్వకుంట్ల ప్రజల్ని మభ్యపెట్టి పదియేండ్లు గడిపినవ్.. మళ్ళీ మాయచేసే కుట్రలకు తెర లేపినవ్. కాంగ్రెస్ ల నోరు లేని మంత్రుల వల్ల నీవు ఆడిందే ఆట పాడిందే పాట అయితది అనుకుంటే తప్పుల కాలు వేసినట్టే...! ఎందుకంటే కాంగ్రెస్ లో మంత్రుల మైండ్ దొబ్బి మీకు సరియైన రాడ్ దించట్లేదు.. కొందరు స్వార్థంతో బుద్ది పనిచేయక వారు కూసున్న కొమ్మ వారే నారుకుంటున్నరు. కానీ రేవంత్ రెడ్డి అందరిలాంటోడని కలల బక్షాలు తినుడుమాని సరియైన ప్రతిపక్షం నేతగా ప్రజాపాలన సాగించేలా సరియైన దిశా నిర్దేశం చేసుకొని నడువు. అంతేగాని ఉద్యమం అడ్డం పెట్టుకొని ఉద్యమం చేసినోళ్లను పక్కన పెట్టి నీవు, మీ అయ్యా... మీ చెల్లె,... మీ బావనే మొత్తం పొడిసినట్టు.... తెలంగాణను సాది సంతరిచినట్టు శ్రీరంగం నీతులు వళ్ళిస్తుంటే.. అది విన్న నీ అనుచరగనం పక్కున నవ్వితే పదేండ్ల వాళ్ళ మనోవేదన ఒక్కసారి పగలబడి, నీ బార్ అండ్ రెస్టారెంట్ పార్టీ తగలబడి నీవు ప్రతి పక్షంలో నిలబడేలా చేసినా నీకు మదం తగ్గక మందు తాగిన కోతిలాగ రేవంత్ రెడ్డి ముందు కుప్పిగంతులు వేయచూస్తున్నావ్... ఆ గంతులను చూస్తున్న ప్రజలకు నిన్ను నీ గడీని గుర్తుకు తెచ్చుకొని నవ్వుతున్నారే కానీ, నిన్ను చూసి జాలి కాదు గదా.. కనీసం నీ కుటుంబంపై కొసమెంతు కనికరం కూడా చూపేట్లేదు.

ఇక కాంగ్రెస్ మంత్రులు నీపై కనువిప్పు అవ్వక నీఇష్టా రాజ్యంగా యవ్వారం నువ్వు చేస్తున్నా వాళ్లు నిన్ను చూసి నవ్వుకుంటున్నారు. వాళ్ళకు కూడా రేవంత్ పుణ్యమా మనం ఈ పదవుల్లో ఉన్నామన్న కనీస కామన్ మేధస్సు పని చెయ్యక మీకు సరియైన సమయంలో సరియైన లెక్కలు అప్ప జెప్పట్లేదు. లేకపోతే కాంగ్రెస్ మంత్రులు ఒక్కసారి కన్నెర్ర జెస్తే బిడ్డా మీ బతుకులు దుబాయ్ శేఖర్ కేరాఫ్ గా మారుతాయ్.. అని గుర్తుంచుకొని కోతలు కొయ్యి. ఇక మా మంత్రులకు కూడా ఇదే మంచితనపు హెచ్చరిక.. ఇక మీరు మారకుంటే ఈ దునియాలో మిమ్మల్ని మార్చేటోడు ఉండడు. పుట్టడు.. ఎందుకంటే మీకు రేవంత్ రెడ్డి కృషి అతనిపై ప్రజల్లో వచ్చిన సానుభూతి కనపడి ఉంటే మీరు రేసు గుర్రాల్లగ కారు కూతలు కూసే కంత్రి రావును ఎక్కడికక్కడ అడ్డుకుంటూ ఆ మూసీనోరును ఎప్పుడో అదుపులో పెట్టించేది. కేవలం రేవంత్ రెడ్డిని మాత్రమే కర్త ఖర్మ, క్రియను చేసి మిన్నకుంటే.. పక్కోడికి పుట్టిన బిడ్డను ముద్దాడి నట్టుగా గత కెసిఆర్ ఇలాకాలో గాడికి కట్టిన మంత్రి బసవన్నలవలే మీ బతుకులు కూడా అంతే అన్నట్లు కంత్రి రావులు ఇట్లే రెచ్చిపోయి ప్రజా ఆగ్రహానికి గురిఅయితే మీ బతుకులు కనీసం దేనికి పనికిరానివిగా మారే అవకాశం వందకు వంద శాతం లేకపోలేదు అని గ్రహించి కంత్రి రావులకు ఎప్పటికప్పుడు కౌంటర్లు ఇవ్వాలని ఐఎన్టియుసి ఫెడరేషన్ కార్మిక అధ్యక్షులు గా మీకు హితవు పలుకు తున్న.. ఇక మా ఖర్మ ఇంతే మేము మారము అంటే రేవంత్ కు సైతం కొంతమేరకే సహనం ఉంటది. ఇక తరువాత మీ ఖర్మ అని అతను కూడా యదారాజా తదా ప్రజా అవ్వకుండా చూసుకోగలరు.



- డాక్టర్ మురహరి బుద్దారం
ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు,
నాజా జాతీయ అధ్యక్షులు
9441739988.

## మంత్రి కొండా సురేఖతో భేటీ అయిన కాట శ్రీనివాస్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 22:** శుక్రవారం రోజున సెక్రటేరియట్ లో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ & అటవీ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారిని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ భేటి అయ్యారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

**నామినేటెడ్ పదవుల్లో బీసీ కోటా ఉండాలి**

**సింగిల్ విండో ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం**

**బీసీలకు సబ్ ప్లాన్ అమలు చేయాలి**

**బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

**మహబూబ్ నగర్ వెలుతురు నవంబర్ 22:** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణనను అత్యంత పగడ్బందీగా చేపట్టి ఆ లెక్కలను వెల్లడించి,స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ బిసి కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో "తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ & సభ్యుల" ఆధ్వర్యంలో బీసీల స్థితిగతులపై నిర్వహించిన "బహిరంగ విచారణ" కార్యక్రమానికి హాజరై బీసీ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషన్ కు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ఉద్యోగాలలో కూడా బీసీ రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని, సహకార బ్యాంకు ఎన్నికలలో ఇప్పటివరకు రిజర్వేషన్లు లేవని రాబోయే ఎన్నికల్లో సింగిల్ విండో ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. ప్రతి ఆర్థిక సంవత్సరం బీసీల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో 50 శాతం నిధులు కేటాయించాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెట్టాలన్నారు.

ప్రతి ఆర్థిక సంవత్సరం బీసీ, ఎంబీసీ సంచార జాతుల కార్పొరేషన్లకు పదివేల కోట్లు కేటాయించాలని, బీసీ విద్యార్థులకు పదివేల నిబంధన ఎత్తివేసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థుల వలె ఉన్నత విద్యను అభ్యసిస్తున్న బీసీ విద్యార్థులకు మొత్తం ఫీజు రీఎంబర్సుమెంట్ అమలు చేయాలని కోరారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పున:పరిశీలించాలని, ఐదు శాతం జనాభాలేని వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం వలన బీసీలు అత్యధికంగా నష్టపోతున్నారని, కావున ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను పునః పరిశీలించాలన్నారు.

బిసి గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బీసీలకు కూడా ప్రత్యేక యాక్ట్ తీసుకురావాలని లేదా ఎస్సీ ఎస్టీ యాక్ట్ నుండి బీసీలను మినహాయించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పదవులు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు, ప్రభుత్వ సలహాదారులు, జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరిండెంటులు, జీపీలు, పిపిలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 50% వాటా కల్పించాలని కోరారు.

టిజిపిఎస్సి అమలు చేస్తున్న జీవో 29ని రద్దు చేసి, పాతజీవో నెంబర్ 55ను అమలు చేయాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలన్నారు.

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేసే ఉద్యోగాల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలపై విధించిన క్రిమిలేయరును రద్దు చేసి, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించడంతో పాటు బిసి ఉద్యోగుల రిజర్వేషన్ల రక్షణకు ప్రతి ప్రభుత్వ శాఖలు లిజనింగ్ ఆఫీసర్లను నియమించి, ప్రభుత్వ పోస్టింగులలో ప్రమోషన్లలో బీసీ ఉద్యోగులకు ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటన్న గౌడ్, మదనాపూర్ మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు, అన్నసాగర్ నరసింహ,శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.









## ఆదిలాబాద్ ప్రజల అభిమానంతోనే సేవ చేసే భాగ్యం : ఎమ్మెల్యే పాయలశంకర్

**ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 22:** అదిలాబాద్ నియోజకవర్గ ప్రజల అభిమానంతోనే సేవ చేసే భాగ్యం కలిగిందని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు అన్నారు వసతి గృహాల్లో విద్యార్థులు పడే ఇబ్బందులను చూసి శాసనసభలో ప్రతిపక్ష నాయకునిగా మాట్లాడే అవకాశం రావడంతో హాస్టల్ విద్యార్థుల కష్టాలను మెస్ చార్జీల గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు దీనికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి బీసీ శాఖ మంత్రి కమిటీలు చర్చించి మెస్ చార్జీల పెంపునకు ఆమోదం తెలపడంతో రాష్ట్ర మొత్తంలో వసతి గృహాల్లో ఉండే 8 లక్షల మంది విద్యార్థులకు మేలు జరిగిందని ఆయన అన్నారు వసతి గృహాలపై నమ్మకంతో అనేకమంది పేదలు తమ పిల్లల్ని మీ చేతిలో పెడతారని మీ పిల్లలాగే వసతి గృహాల్లో ఉండే పిల్లలకు పట్ల శ్రద్ధ పెట్టాలని ఆయన అన్నారు వారు ఉన్నతికి బాటలు వేయాలని ఆయన కోరారు తాను సభ దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారమై ఎంతో మంది పేదలకు మేలు జరగడం తనకెంతో సంతృప్తినిచ్చిందని ఇంతకంటే నాయకులకు కావాల్సిందేముందని ఆయన అన్నారు రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలను ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని ఆయన అన్నారు అధికార ప్రభుత్వం సైతం స్పందించి మెస్ ఛార్జీలు పెంచడం అభినందనీయం అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు తినిపించి వారితో కొద్దిసేపు మాట్లాడారు ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది బీజేపీ నాయకులు అశోక్ రెడ్డి. ముకుంద్. దయాకర్. తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న గవర్నమెంట్ ప్రైమరీ బీసీ హాస్టల్ విద్యార్థులకు సన్మానం**

# సంపాదకీయం

## రేవంత్ వర్సెస్ కేటీఆర్

తెలంగాణ రాజకీయం గత కొద్దిరోజులుగా రేవంత్ వర్సెస్ కేటీఆర్‌గా నడుస్తోంది. ఓవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, అసమర్థ పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే.. అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా సీఎం రేవంత్‌కు పాలన చేతకావడంలేదని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ టార్గెట్ చేయగా.. కేటీఆర్‌ను కాంగ్రెస్ టార్గెట్ చేస్తోంది. రెండు పార్టీల కంటే ఇద్దరు వ్యక్తుల మధ్య వార్‌గా తెలంగాణ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఊచలు లెక్కపెట్టాల్సి వస్తోందంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. భారత రాష్ట్ర సమితి రాజకీయ వ్యూహం పక్కా ప్లాన్ ప్రకారం వెళ్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కన్నా రేవంత్ రెడ్డినే ఎక్కువ టార్గెట్ చేస్తోంది. ఒక్కో సారి కాంగ్రెస్ పార్టీని రేవంత్ నాశనం చేస్తున్నారని రాహుల్ కు చెబుతున్నారు కేటీఆర్. గాంధీభవన్ లో గాడ్సే అని.. గాడ్సే శిష్యుడు రేవంత్ అని తాజాగా కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని ప్రత్యేకంగా బలహీనం చేయాల్సిన పని లేదు..రేవంత్ ను బలహీనం చేస్తే చాలని బీఆర్ఎస్ భావిస్తోంది. హైకమాండ్ వద్ద రేవంత్ పలుకుబడి తగ్గించగలిగితే..ఆయన పనైపోయినట్లేనని తమ పని సులువు అవుతుందని అనుకుంటున్నారు. కేసీఆర్‌కు ఎదురు లేదు అనుకున్న రోజుల్లో.. ఆయనకు పోటీగా ఉన్న నేత దరిదాపుల్లో లేరు. అయితే కింది స్థాయి నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి పదేళ్లలోనే సీన్ మార్చేశారు. కేసీఆర్ కు తానే ధీటైన నేత అని నిరూపించారు. దీంతో ప్రజలు ఆయన వైపు మొగ్గారు. కేసీఆర్ ని గద్దె దించి




సీఎం పీఠం ఆయన ఎక్కారు. ఒక వేళ రేవంత్ కాకపోతే కాంగ్రెస్ పార్టీలో కేసీఆర్ కు ధీటైన నేత ఎవరూ లేరన్న అభిప్రాయం ఉండేది. 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడానికి అదే కారణమని 2023లో గెలవడానికి కేసీఆర్ ధీటైన నాయకత్వం ఉండటమే కారణమని రాజకీయ విశ్లేషకులు చెబుతారు. రేవంత్ రెడ్డి ఇంకా యాభైల్లోనే ఉన్న నాయకుడు. ఆయన ఇప్పుడు సీఎంగా స్థిరపడితే తెలంగాణలో ఆయనకు మించిన లీడర్ ఉండరు. ఈ విషయం రాజకీయాల్లో పండిపోయిన బీఆర్ఎస్ అధినేతకు తెలియనిది కాదు. ప్రస్తుతానికి రేవంత్ కు ఉన్న పవర్ హైకమాండ్ వద్ద ఉన్న పలుకుబడితో ముడిపడి ఉంది. ఆయనను హైకమాండ్ వద్ద బలహీనపరిస్తే ఆటోమేటిక్ గా తెలంగాణలోనూ బలహీనమవుతారని అప్పుడు సులువుగా దెబ్బకొట్టవచ్చని బీఆర్ఎస్ పెద్దలు ఆలోచిస్తున్నారు. అందుకే ఏకపక్షంగా రేవంత్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారు. ఆయనతో పాటు కొడంగల్ నియోజకవర్గాన్ని సోదరుని తరపున చూసుకుంటున్న రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డిపైనా ఆరోపణలు చేస్తున్నారు.

ఆయన కుటుంబసభ్యులపై పదే పదే ఆరోపణలు చేస్తున్నారు. విషయం ఉన్నా లేకపోయినా దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదులు చేసి ఏదో జరుగుతోందన్న అభిప్రాయం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ వ్యూహం రేవంత్ రెడ్డి కి అర్థమై ఉంటుంది. కాంగ్రెస్ పార్టీని కాదని తనను టార్గెట్ చేస్తున్నారని.. తన కుటుంబాన్ని టార్గెట్ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీని దెబ్బకొట్టాలని అనుకుంటున్నారని ఆయనకు సులువుగానే అర్థమైపోయి ఉంటుంది. అందుకే విజయోత్సవ సభల్లో రేవంత్ కేసీఆర్‌పై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. తాను బీఆర్ఎస్ ను తొక్కుకుంటూ వచ్చానని మరోసారి మొలకెత్త నీయనని హెచ్చరికలు జారీ చేశారు. అంటే.. తెలంగాణ రాజకీయం రేవంత్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా మారడం స్పష్టమైంది. ఐతే, బీఆర్ఎస్ అర్థంకాని విషయం ఏమిటంటే..ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానం మునపటిలా బలంగా లేదు. పైగా, రేవంత్‌ని దించేస్తే. ఆ స్థాయి ప్రజాకర్షణ కలిగిన నేత ఎవరు? ఈ ప్రశ్నకు కాంగ్రెస్ అధిష్టానం దగ్గర సమాధానం లేదు..అదే రేవంత్ బలం..బీఆర్ఎస్‌కు ఇప్పటికే ఈ విషయం అర్థం కావాలి.

## కాలాష్టమి రోజు..కాలభైరవ పూజ (ఆధ్యాత్మికం)

శివుని ఉగ్ర రూపమైన కాల భైరవుడి జన్మదినాన్ని ప్రతి సంవత్సరం కార్తీక మాసంలోని శుక్ల పక్ష అష్టమి తిథిన జరుపుకుంటారు. ఈ రోజున కాలభైరవుడిని పూజించిన వ్యక్తి అన్ని కష్టాల నుంచి అకాల మరణ భయం నుంచి విముక్తి పొందుతాడని నమ్మకం. శక్తిసంపన్నుడైన కాలభైరవుడు ఉద్భవించిన రోజుని కాలభైరవ అష్టమిగా జరుపుకుంటూ వుంటారు. కాలభైరవ ఆలయాల్లో స్వామికి అభిషేకాలు నిర్వహిస్తారు. లేదంటే శివాలయాల్లోనే పూజాభిషేకాలు జరుపుతారు. ఈ ఏడాది నవంబరు 23వ తేదీ శనివారం కాలాష్టమి అంటే కాల భైరవుడి జన్మదినోత్సవం జరుపుకోనున్నారు. పురాణ గ్రంథాలలో కాల భైరవుడు అపరిమిత శక్తుల దేవుడిగా పరిగణింపబడ్డాడు. శివుని ఈ అవతారం మూలానికి సంబంధించిన కథ ఒకటి శివ పురాణంలో ఉంది. శివ పురాణంలోని శ్రీ శత్రుద్ర సంహిత ఎనిమిదవ అధ్యాయం భైరవ అవతారంలో కాల భైరవుని జనన మూలం వివరించబడింది. శివ పురాణం ప్రకారం ఒకప్పుడు బ్రహ్మ దేవుడు సుమేరు పర్వతంపై కూర్చుని ధ్యానం చేస్తున్నాడు. అప్పుడు దేవతలు అతని వద్దకు వచ్చి ముకుళిత హస్తాలతో స్వాగతం పలికారు. ఆ తర్వాత ఈ ప్రపంచంలో నశించని అంశం ఏమిటి అని అడగడం మొదలుపెట్టాడు. నా కంటే గొప్పవాడు లేడని బ్రహ్మ చెప్పాడు. తన నుంచే ప్రపంచం పుట్టింది. తన వల్లనే ప్రపంచం మొదలవుతుంది.. అంతమవుతుంది. బ్రహ్మ తన గురించి చెప్పిన మాటలు విని అక్కడ ఉన్న శ్రీ మహా విష్ణువు చాలా బాధపడ్డాడు. అప్పుడు విష్ణువు.. బ్రహ్మతో మాట్లాడుతూ నా ఆజ్ఞ ప్రకారం మీరు విశ్వ సృష్టికర్త కనుక మిమ్మల్ని మీరు పొగుడుకోవద్దు. ఆ తర్వాత ఇద్దరూ తాను గొప్ప అంటే తాను గొప్ప అంటూ వాదుకోవడం మొదలు పెట్టారు. తామే గొప్పవారమని నిరూపించుకోవడానికి వేదాలు పఠించారు. క్రమక్రమంగా వారి వివాదం పెరిగిందట. ఆ తర్వాత అతను నాలుగు వేదాలను వాటి ఔన్నత్యాన్ని గురించి అడిగాయి. అప్పుడు ఋగ్వేదం శివుడిని స్మరిస్తూ ఓ బ్రహ్మనా! హే శ్రీ హరీ! భూమి అంతా ఎవరిలో నివసిస్తుందో అతడే శివుడు. అప్పుడు యజుర్వేదం శివుని అనుగ్రహం వల్లనే వేదాల ప్రామాణికత రుజువవుతుందని చెప్పింది. ఆ తర్వాత సామ వేదం మాట్లాడుతూ సమస్త లోక ప్రజలను తప్పుదోవ పట్టించే వాడు.. అతని తేజస్సుతో ప్రపంచం మొత్తాన్ని వెలుగులోకి తెస్తుంది. ఆయనే త్రయంబకుడు శివుడు. వేదాలు చెప్పినది విన్న తర్వాత బ్రహ్మ ఇలా అన్నాడు: 'ఓ వేదలారా మీ మాటలు మీ అజ్ఞానాన్ని ప్రతిబింబిస్తాయి. శివుడు ఎప్పుడూ తన శరీరంపై భస్మాన్ని ధరిస్తాడు. తలపై శిగ, మెడలో రుద్రాక్షలు, పాములను ధరిస్తాడు. శివుడిని అత్యున్నత మూలకం అని ఎలా పిలుస్తారు? ఆయనను పరమ బ్రహ్మగా ఎలా పరిగణిస్తారు? ప్రశ్నించాడు. బ్రహ్మ చెప్పిన మాటలు విన్న శ్రీ హరివిష్ణువు సాకారమైన, నిరాకారమైన రూపంలో ప్రతిచోటా ఉన్న ఓంకార స్వరూపుడు.. శివుడు శక్తితో కూడినవాడు అని చెప్పాడు. అతను గొప్ప లీలాధారి. ఈ ప్రపంచంలో ప్రతిదీ శివుడి



అనుమతి ద్వారానే జరుగుతుంది. అయితే దీని తరువాత కూడా బ్రహ్మ, విష్ణువు మధ్య వివాదం ముగియలేదు. పోట్లాట సాగుతూనే ఉంది. బ్రహ్మ, విష్ణువు మధ్య వివాదం ఎప్పటికీ ముగియలేదు. అప్పుడు వారి మధ్య నుంచి ఒక పెద్ద కాంతి కనిపించింది. శివుడు ఆది అంతం లేని అగ్ని స్తంభం రూపంలో బ్రహ్మ, విష్ణువుల మధ్య కనిపించాడట. ఈ స్తంభం ఆది అంతాలను కనుగొనమని బ్రహ్మ, విష్ణువుకి శివుడు సూచించాడట. ఎంత ప్రయత్నించినా ఇద్దరూ ఆది అంతాన్ని కనుక్కోలేకపోయారట. బ్రహ్మ దేవుడు ఐదవ ముఖం శివుడిని తూలనాడడం ప్రారంభించాడు. దీనితో కోపోద్రిక్తుడైన శివుడు హూంకరించాడు. ఆ హూంకారం నుంచి ఒక భయంకర రూపం ఆవిర్భవించింది. ఆ భయంకర రూపమే కాలభైరవుడు. శివుడి ఆజ్ఞ మేరకు శివుడిని దూషించిన బ్రహ్మదేవుడి ఐదవ శిరస్సుని కాలభైరవుడు ఖండించాడు. అప్పుడు బ్రహ్మదేవుడి గర్వం అణిగిపోయింది.

దీంతో కాల భైరవుడుకి బ్రహ్మ హత్యా దోషం చుట్టుకుంది. అప్పుడు శివుడు అన్ని తీర్థ స్థలాలను సందర్శించమని కాలభైరవుడికి సూచించాడు. భూమిపై ఉన్న అన్ని పుణ్యక్షేత్రాలను సందర్శించిన తరువాత కాలభైరవుడు కాశీకి చేరుకున్నాడు. కాల భైరవుడి చేతికున్న బ్రహ్మ కపాలం మాయమైంది.

# ఈవీఎంలపై ప్రతిసారీ అనుమానాలేనా..!?

ఏ దైనా ఒక వ్యవస్థ స్థానే కొత్తదానిని ప్రవేశపెడితే దానిని గుడ్డిగా వ్యతిరేకించకూడదు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎం)లను ప్రవేశపెట్టి మూడు దశాబ్దాలు దాటింది. దానిపై ఇంకా అనుమానాలను వ్యక్తం చేయడంతగదు. ఈవీఎంలలో నమోదైన ఓట్లను సరిచూసుకోవడం (క్రాస్ చెక్) కోసం ప్రవేశపెట్టిన వీవీ ప్యాట్‌ల ద్వారా వచ్చిన స్లిప్‌లను వందశాతం లెక్కిం చాలన్న అభ్యర్థనలను సుప్రీంకోర్టు శుక్రవారం తోసి పుచ్చింది.

అనుమానాలతో వ్యవస్థనే కాలదన్నడం సరైనది కాదని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. కౌంటింగ్ సమయంలో స్లిప్‌లను లెక్కించేందుకు ఎలక్ట్రానిక్ యంత్రాలను వినియోగిం చాలన్న సూచ నను ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు చేసింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ప్రవేశపెట్టిన కొత్తలో అను మానాలు వ్యక్తం అయిన మాట నిజమే కానీ, ఇప్పటికి నాలుగు, ఐదుసార్లు వీటినే వినియోగించడం జరుగుతున్న ప్పుడు ఇంకా అనుమానాలను వ్యక్తం చేయడం భావ్యం కాదన్నది సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయం. ఓటింగ్ వివరాల కోసం ప్రవేశపెట్టిన వీవీ ప్యాట్ స్లిప్‌లను నూరు శాతం సరిచూడటం కుదరదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే అవకాశాలు లేవని ఎన్నికల సంఘం మరోసారి స్పష్టం చేసింది. ఈవీఎంల పని తీరుపై సాంకేతిక నిపుణులచేత ఎన్నికల సంఘం గతంలో డిమాం స్ట్రేషన్ చేయించింది. ఇప్పుడు మళ్ళీ చేయించింది. వారి అను మా నాలను నివృత్తి చేయడానికే వీవీ ప్యాట్ సిస్టమ్‌ని ప్రవేశపెట్టింది.

ఈవీఎంల స్థానే పాత బ్యాలెట్ పద్ధతిని ప్రవేశపెట్టాలని కోరుతూ ఆమధ్య దాఖలైన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఈవీఎంలను తొలిసారిగా 1998లో ప్రవేశపెట్టారు. అభివృద్ధి



చెందిన దేశాల్లో ఈ యంత్రా లను చాలాకాలంగా ఉపయో గిస్తున్నారు. వీవీ ప్యాట్ లపై అరుణ్‌కుమార్ అగర్వాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను పురస్కరించుకుని వంద శాతం స్లిప్‌లను వంద శాతం సరిచూడటం కుదరదని కోర్టు స్పష్టం చేస్తూనే ఎన్నికల సంఘానికి కొన్ని సూచనలు చేసింది. ఈవీఎంలలో సింబల్ లోడింగ్ పూర్తి అయిన తర్వాత ఆ యూనిట్‌ని సీల్ చేసి 45 రోజుల పాటు భద్రపర్చాలని కోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఫలితాలు వెల్లడైన తర్వాత ఏడు రోజుల లోపుగా అభ్యర్థు లు తమ అభ్యంతరా%అ%లను తెలపాలనీ, అప్పుడు ఇంజనీర్ల బృందం ఈవిఎంలలో రికార్డయిన మెమరీని తనిఖీ చేయాలని కోర్టు ఆదే శించింది. ఇందు కయ్యే ఖర్చంతా అభ్యర్థులు భరించా లని కూడా ఆదేశించింది. ట్యాంప రింగ్ జరిగితే ఆ ఖర్చులు తిరిగి ఇవ్వాలనికూడా ఆదేశించింది. ప్రస్తుతం ఓ అసెంబ్లి నియోజకవర్గంలో ఐదు ఈవీఎం లలో ఓట్లను సరిచూస్తున్నారు. అలా కాకుండా మొత్తం ఈ వీఎంల లోని ఓట్లను సరిచూడాలని పిటిషనర్ కోరారు. అది సాధ్యం కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేయడంతో పిటిషనర్ పిటిషన్‌ని కోర్టు తోసిపుచ్చింది.

అయితే, ప్రతి పార్టీ గుర్తుతో పాటు బార్ కోడ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఎన్నికల సంఘాన్ని కోర్టు ఆదేశించింది.

వివి ప్యాట్‌లపై సుప్రీంకోర్టు తీర్పు ప్రతిపక్షాలకు చెంప దెబ్బ అంటూ ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానిం చారు. అయితే, గతంలో బీజేపీ కూడా ఈవీఎంల పని తీరును వ్యతిరేకించింది. దీనిపై ఆ పార్టీ నాయకుడు ఒకరు పెద్ద పుస్తకమే రాశారు. ఈ విఎంలను ప్రాంతీయ పార్టీల కన్నా, కాంగ్రెస్,బీజేపీలే పదే పదే వ్యతి రేకిస్తున్నారు. ఈ రెండు పార్టీలు ప్రతిపక్షంలో ఉన్న పుడు మాత్రమే వ్యతిరేకిస్తున్నాయి. రాజకీ యంగా తమకు లబ్ధి కలిగితే ఆ వ్యవస్థను పొగడటం, వ్యతిరేక ఫలితాలు వస్తే విమర్శించడం ప్రధాన రాజకీయ పార్టీల తీరుగా కనిపిస్తున్నది. దీని వల్ల వాస్తవం ఏమిటో తెలియక ప్రజలు అనుమానాలకు గురి అవుతున్నారు.

ప్రతిసారి ప్రతిపక్షంలో ఉన్న పార్టీ అనుమానాలను వ్యక్తం చేయడం ఎన్నికల సంఘం ఈ యంత్రాలను నిపుణుల చేత డిమాన్‌స్ట్రేట్ చూపించి అనుమానాలు తీర్చడం జరుగుతోంది. అయినా ఎన్నికల ముందు ఇలాంటి పిటిషన్లుదాఖలు అవుతూనే ఉన్నాయి.

# డిఎపి ఎరువుకు గాజా యుద్ధం బ్రేక్

రబీసాగు విస్తీర్ణం గత ఏడాది కన్నా 7.4 శాతం తగ్గింది. గత ఏడాది నవంబర్ 8 నాటికి 157.73 లక్షల హెక్టార్లలో సాగు విస్తీర్ణం ఉండగా, ఈ ఏడాది 146.06 లక్షల హెక్టార్లలోనే సాగు విస్తీర్ణం కనిపిస్తోంది. సెనగలు, ఆవాలు, గోధుమ, జొన్నలు సాగు విస్తీర్ణం 7 శాతం వరకు తగ్గింది. గోధుమ 15.5 శాతం, సెనగలు 10.4 శాతం, ఆవాలు 1.6 శాతం, జొన్నలు 25.1 శాతం గత ఖరీఫ్ సీజన్ సాగు కన్నా ఈ రబీ సీజన్‌లో తక్కువ సాగు విస్తీర్ణానికి పరిమితం అయ్యాయి. గోధుమ, ఆవాలు పంటల దిగుబడి అధికంగా సాధించాలంటే డై అమోనియం ఫాస్ఫేట్ (డిఎపి) ఎరువులు విరివిగా వాడవలసి ఉంటుంది. కానీ ఇజ్రాయెల్ గాజా యుద్ధ సంక్షోభం డిఎపి ఎరువు కొరతకు దారి తీస్తోంది. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో డిఎపి సరఫరా సమృద్ధిగా చేయాలంటూ ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలపై రైతులు ఒత్తిడి తెస్తున్నారు. డిఎపి మున్ముందు లభిస్తుందో లేదో అని రైతులు ఎరువుల పంపిణీ కేంద్రాల్లో ఆందోళనలకు దిగుతున్నారు.

ఈ మూడు రాష్ట్రాలతో పాటు పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా డిఎపి విని యోగం ఎక్కువే. పంటలకు డిఎపి విరివిగా వినియోగించడం పరిపాటిగా వస్తోంది. పంటల నత్రజని, సల్ఫర్ అవసరాలను డిఎపి బాగా నెరవేరుస్తుంది. కానీ ఈ రాష్ట్రాల రైతులను డిఎపి కొరత తీవ్రంగా వేధిస్తోంది. హమాస్‌పై ఇజ్రాయెల్ యుద్ధంతో ఎర్రసముద్రంలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ యుద్ధం ప్రకంపనలు పశ్చిమాసియాలో విస్తరించి ఇరాన్, లెబనాన్, హెజ్‌బొల్లా, హూతీలు ఎర్రసముద్రంలో అంతర్జాతీయ సముద్ర మార్గం ద్వారా రవాణాకు తీరని ప్రతిబంధకాలు సృష్టిస్తున్నారు. మధ్యధరా సముద్ర మార్గాన్ని సూయెజ్ కాలువ ద్వారా హిందూ మహాసముద్రానికి అనుసంధానం చేసేది ఎర్రసముద్రమే. ఈ ఎర్రసముద్రంపై యెమెన్‌లోని హూతీలు పట్టుసాధించారు. నౌకల రాకపోకలకు తీవ్రఅంతరాయం కల్పిస్తున్నారు. అదేపనిగా నౌకలపై దాడులకు దిగుతుండడంతో ఎర్రసముద్రం మీదుగా సరకు రవాణా తగ్గిపోతోంది. ఆసియా



ఆఫ్రికా ఖండాల మధ్య ఉన్న ఎర్రసముద్రం అంతర్జాతీయ వాణిజ్యంలో కీలకమైనది.

ఈ సముద్ర మార్గం ద్వారా ఐరోపా, పశ్చిమాసియా, ఆఫ్రికా తదితర ప్రాంతాలకు, దేశాలకు భారత్ సరకు రవాణా చేస్తుంది. ఈజిప్టులోని సూయెజ్ కాలువ ద్వారా వెళ్లే ఈ మార్గం విదేశీ వాణిజ్యానికి కీలకం. ఏటా సూయెజ్ కెనాల్ మార్గంలో సుమారు 17,000 వరకు నౌకలు పయనిస్తుం టాయి. అయితే రెండేళ్లుగా జరుగుతున్న రష్యాఉక్రెయిన్ యుద్ధం కారణంగా అంతర్జాతీయ చమురు, ఆహారధాన్యాలు, ఎరువుల ఎగుమతి దిగుమతుల్లో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. గాజాపై ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా ఇరాన్ మద్దతుతో హూతీ తిరుగుబాటుదారులు హింసకు దిగుతున్నారు. ఫలితంగా 2023 నవంబరు నుంచి ఈ మార్గం ద్వారా పయనించే అన్ని నౌకలపైనా దాడులు కొనసాగు తున్నాయి. సమీప భవిష్యత్తులో ఎర్రసముద్రంలో అలజడి తగ్గే అవకాశం కనిపించకపోవడంతో ఎగుమతి దారులు ప్రత్యా మ్నాయ మార్గాలను వెతుకుతున్నారు. ఇందులో భాగంగా దక్షిణాఫ్రికాలోని కేప్ ఆఫ్ గుడ్‌హోప్ మార్గాన్ని వినియోగి స్తున్నారు. దీనివల్ల సుదూర ప్రయాణం చేయాల్సి రావడంతో పాటు గమ్యం చేరడానికి ఎక్కువ రోజులు పడుతుంది. ఫలి తంగా రవాణా రుసుములు, వ్యయాలు మరింత పెరుగుతాయి. ప్రపంచంలోని దిగ్గజ షిప్పింగ్ కంపెనీలు సూయెజ్ కాలువ మార్గాన్ని వాడటం తాత్కాలికంగా నిలిపివేశాయి. ఈ నేపథ్యంలో ఎరువుల దిగుమతులపై ఆధారపడిన భారత్ వంటి దేశాలకు ఎరువులు అందడం కష్టసాధ్యమవుతోంది. భారత్ ఏటా 100 లక్షల టన్నుల డిఎపిని వినియోగిస్తోంది. వీటిలో అధిక భాగం దిగుమతుల ద్వారానే లభిస్తోంది. ఈ పరిస్థితుల్లో డిఎపి లోటు ప్రస్తుతం ఏకంగా 2.4 లక్షల మెట్రిక్ టన్నులకు దాటింది. ఫలితంగా సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో డిఎపి కష్టాలు మరింత పెరిగాయి. సెప్టెంబర్ నవంబర్ సీజన్‌లో కావలసినంత ఎరువును అందుబాటులో ఉంచాలని భావించినా ఆ స్థాయిలో సరకు దిగుమతి కాలేదు. భారత్ 2019 20లో 48.7 లక్షలు, 202324 లో 55.67 లక్షల మెట్రిక్ టన్నుల డిఎపిని దిగుమతి చేసుకుంది. డిఎపికి బదులు నైట్రోజన్, పాస్ఫరస్, పొటాసియం (ఎన్‌పిజి) ఎరువును వాడాలని రైతులకు కేంద్రం సూచిస్తోంది. ఇదిలా ఉండగా అంతర్జాతీయ మార్కెట్‌లో పెరిగిన ధరల వల్ల కూడా భారీగా డిఎపిని కేంద్రం కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. 2023 సెప్టెంబరులో టన్ను డిఎపి 589 డాలర్లు ఉంటే, ఈ సెప్టెంబరు నాటికి ధర 632 డాలర్లకు పెరిగింది. అయినా కేంద్రం రాయితీ ద్వారా ఆ భారాన్ని భరిస్తూ వచ్చింది. 202021 సీజన్ నుంచి 50 కిలోల బస్తా ధర రూ, 1350 దాటకుండా చూసింది. రష్యాతో పాటు సౌదీ అరేబియా, ఈజిప్టు, మొరా కో, చైనాల నుంచి కూడా డిఎపిని దిగుమతి చేసుకుంటోంది.

# 'బుల్డోజర్ న్యాయం'.. ప్రజాస్వామ్యానికి గాయం

బుల్డోజర్ న్యాయం పేరిట కొన్ని రాష్టాలలో ప్రభుత్వ కార్యనిర్వాహక అధికారులే జడ్జిలుగా మారి నిందితులుగా ఆరోపించబడిన లేదా ఒక నిర్దిష్ట మతానికి చెందిన వారి స్థిరాస్తులను కూల్చివేసే పని గత కొన్ని ఏళ్లుగా మన దేశంలో విస్తృతంగా జరుగుతూ ఉంది. జమీయత్ - ఉల్మ్ ఎ- హింద్, అలాగే కొందరు వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలు కూడా సుప్రీం కోర్టులో ఈ బుల్డోజర్ న్యాయాన్ని ప్రశ్నిస్తూ అనేక వ్యాజ్యాలను దాఖలు చేశారు. ఇవన్నీ కలిపి విచారిస్తూ 13 నవంబర్, 2024 నాడు జస్టిస్ బి. ఆర్. గవాయ్, జస్టిస్ కె.వి. విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం ఒక తీర్పు వెలువరించింది. 95 పేజీల వారి తీర్పులో సుప్రీం కోర్టు న్యాయాధీశులు అనేక అంశాలను ప్రస్తావించారు.

అనుమతి లేని, సరైన పత్రాలు లేని అక్రమ నిర్మాణాలకు సంబంధించిన సివిల్ కేసులు దేశ వ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉంటాయి. అనేక ఏళ్లపాటు ఈ సివిల్ తగాదాలు రకరకాల కోర్టుల్లో మగ్గి, చివరికి వాటిపైన తీర్పులు వెలువడిన అనంతరమే అధికారులు వాటిపై తగిన చర్యలు తీసుకోవడం చట్టబద్ధంగా ఉండేది మొన్న మొన్నటి వరకు. ఆ ఆస్తి యజమానులు కూడా వివిధ కోర్టు ద్వారా ప్రభుత్వాధికారులు వారి ఆస్తులను కూలగొట్టకుండా నియంత్రించే, యథాతథ స్థితిని కొనసాగించే ఉత్తర్వులను కూడా తెచ్చుకునేవాళ్ళు. ఇది సర్వసాధారణంగా అన్ని చోట్లా అమలవుతూ వచ్చిన, మనకందరికీ తెలిసిన చట్టపర పద్ధతి. అయితే, గత కొన్ని సంవత్సరాలుగా తమ రాజకీయ ప్రత్యర్థులను, నిందితుల్ని భయభ్రాంతులకు గురిచేసేందుకు బుల్డోజర్‌లను ఉపయో గించి, వారి ఆస్తులను విధ్వంసం చేయడం కొన్ని రాష్ట్రాలలో తరచుగా జరుగుతూ వస్తోంది.

ఉత్తరప్రదేశ్‌లో దాదాపు 15 సంవత్సరాల అనంతరం 2017న బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయింది. యోగి ఆదిత్య నాథ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశాక ఉత్తర్‌ప్రదేశ్‌లో ఈ మాటని ఆయన చాలా ప్రాచుర్యంలోకి తీసుకొచ్చారు. 2022లో ఆయన మరో దఫా గెలిచినప్పుడు కూడా ఈ తక్షణ బుల్డోజర్ న్యాయం అమలుపరచడం వల్లనే ఆ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తూ వుందని, శాంతిభద్రలతో వుందని ఆయన పదే పదే అన్నాడు. ఆయన అన్న మాటలో వాస్తవం ఎంత అనేది వేరే విషయం. హిందూ మతపరిరక్షణ, గో సంరక్షణ, లవ్ జిహాద్‌ని వ్యతిరేకించటం ఇట్లా అనేక అంశాలని చెబుతూ, హిందువులను, న్యాయాన్ని కాపాడటానికి, నిందితుల్ని శిక్షించడానికి కనుగొన్న ఒక మహా అస్త్రంగా బుల్డోజర్‌ను ఆయన పార్టీవారు ఎంతో ఘనంగా కీర్తించారు. అంతే కాదు అంతటా క్రమంగా బుల్డోజర్‌ను శక్తివంతమైన పాలనకు పర్యాయపదంగా ఉపయోగించటం మొదలైంది. యోగి ఆదిత్యనాథ్‌ను ఎంతో ప్రేమగా 'బుల్డోజర్ బాబాగా' ఆయన అనుయాయులు పిలవడం మొదలుపెట్టారు.

2022 శాసనసభ ఎన్నికల ఫలితాల సమయంలో లఖనవ్ లోని బిజెపి కార్యాలయం ముందు బుల్డోజర్ బొమ్మలు పట్టుకొని బిజెపి కార్యకర్తలు డాన్సులు కూడా చేశారు. ఈ సంస్కృతి గొప్పతనాని కీర్తిస్తూ ఉత్తరాది రాష్ట్రాల్లో పాప్ సాంగ్స్ కూడా వచ్చాయి. బుల్డోజర్ బాబా, బుల్డోజర్ మాము, బుల్డోజర్ న్యాయం వంటి మాటలను, అలాగే మాస్ మసాలా బుల్డోజర్ పాటలను సాధారణ జనంలోకి తీసుకెళ్లేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నం జరిగింది. ఎన్నికల సమయంలో ఊరూరా ఈ పాటలు మారుమోగాయి. చట్టాన్ని, రాజ్యాంగాన్ని ఉల్లం ఘించి చేస్తున్న ఇలాంటి చర్యలు సరైనవే అన్న సంస్కృతిని సాధారణ ప్రజలలోకి ప్రవేశపెట్టాక జరిగేది ఏమిటంటే రూల్ ఆఫ్ లా మాయమై బలవంతుల బలప్రయోగాలే అసలైన



న్యాయంగా చలామణి అవుతాయి. ఈ పాపులర్ కల్చర్ వంటపట్టించుకున్న జనం ఇదే నిజమైన న్యాయం ప్రత్యర్థుల్ని అణచివేసేందుకు అని నమ్ముతూ ఈ చర్యలకు, మాటలకు సాధికారతను ఇవ్వడం మొదలు పెట్టారు.

బుల్డోజర్ న్యాయాన్ని తీసుకురావడం అంటే సమాజంలో నియంతృత్వ పాలనని ప్రవేశపెట్టడమే అని ప్రజాస్వామిక వాదులు, మేధావులు హితవు చెప్పారు. ఇలాంటి న్యాయం సమాజంలో జీవిస్తున్న మనుషుల రక్షణకు, వాళ్ళ జీవితాలకు ప్రమాదకరమే కాకుండా వ్యక్తి గత స్వేచ్ఛకు కూడా భంగకరం. నిజానికి అది ప్రాథమిక హక్కులకు, రాజ్యాంగానికి కూడా వ్యతిరేకమైనది. అధికార యంత్రాంగంలోని కొందరికి ప్రభుత్వమే ఇలాంటి హక్కుల్ని ఇవ్వడం జరిగినప్పుడు బాధితులు ఏం చేయగలుగుతారు? ఇక మిగిలిన ఒకే ఒక ప్రత్యామ్నాయం తమ నిరసనను తెలపడం, న్యాయ వ్యవస్థను సంప్రదించడం. బిజెపి పాలిత ఇతర రాష్ట్రాల్లో కూడా మెల్లిగా ఈ విధానాలు అమలులోకి వచ్చాయి.

ఈ బుల్డోజర్ న్యాయం అనేది మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తరాఖండ్ ఇట్లా చాలా చోట్లకి పాకింది. ప్రయాగ్ రా, సహరాన్ పూర్, కాన్పూర్ వంటి జిల్లాల్లో, ఇంకా అనేక చోట్ల అక్రమ నిర్మాణాలు అంటూ అధికారులే కమర్షియల్ కాంప్లెక్స్‌లను, భవనాలను కూల్చేశారు. వాటి యజమానులకి నిరసనకారులతో లేదా సంఘ వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని, అందువల్ల ఈ కూల్చివేతలను జరిపాము అని బాహాటంగానే ప్రకటించారు. ఇది అన్యాయం కదా, అని ఎవరైనా అన్నప్పుడు ఆ కట్టడాలకి అనుమతులు లేవు, అవి అక్రమ కట్టడాలు అని మాట్లాడటం కూడా మొదలుపెట్టారు. మాఫియా ముఠాలను, లైంగిక అత్యాచారానికి పాల్పడ్డ వాళ్ళు ఇళ్లను, అలాగే మత కల్లోలాలకు పాల్పడ్డ వాళ్ళు ఇళ్ళను కూడా కూల్చివేస్తున్నామని చెప్పడం మొదలుపెట్టారు. ఈ బుల్డోజర్లు ఆ ప్రాంతాల్లో ఎప్పుడూ ఒక కమ్యూనిటీకి వ్యతిరేకంగా, వాళ్ళ ఇళ్ళను కూల్చడం కోసమే ఎందుకు వెళు తున్నాయి అనే ప్రశ్నకు సరైన సమాధానం లేదు.

2019, 2020 కాలంలో హిందుత్వవాదులు ఉత్తరప్రదేశ్, ఢిల్లీలలో సిటిజన్ షిప్ యాక్ట్‌ను వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేసిన ఒక కమ్యూనిటీకి చెందినవారి ఇళ్లపైన, వారి విద్యా సంస్థలపైన దాడి చేసి వాటిని కూల్చివేశారు. దీనిని అప్పుడు పోలీసులు కానీ ప్రభుత్వాలు కానీ అడ్డుకోలేదు. నేరస్థులను అణచివేసేందుకే మేము బుల్డోజర్‌ని ఉపయోగిస్తామని బాహాటంగా బిజెపి ప్రతి ఎన్నికల సందర్భంలో, తమ ర్యాలీ లలో చెప్పడం మొదలు పెట్టింది. నిజానికి ఈ కూల్చివేతల బాధితులలో పేదవాళ్లు, సామాన్యులు, రాజకీయ ప్రత్యర్థులు కూడా ఉన్నారు. కాగా, అభివృద్ధి పేరిట జరిగే కూల్చివేతల తీరు మరొక కోవకు చెందినది. దానివల్ల కూడా వేలాది మంది నిరాశ్రయులు అవుతున్నారు. అది కూడా చర్చించవలసిన అంశమే.

అక్రమ కట్టడాలు అనే పేరుతో ఇళ్ళను కూలుస్తున్నప్పుడు అనేక మంది ఢిల్లీలోనూ, ఇంకా దేశంలోని అనేక ప్రాంతాల్లో నిరసన ప్రదర్శనలను చేశారు. ఒకే న్యాయం అన్నప్పుడు అన్ని నిబంధనలను ఉల్లంఘించి, రాజకీయ నాయకులు, ధనవంతులు నివాసాలు ఏర్పరచుకున్నప్పుడు వాటిని ఎందుకు కూల్చడం లేదు అని కూడా ప్రతిపక్షాలు ప్రశ్నించాయి. కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులను అక్రమంగా అనే పేరుతో కూల్చి వేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు తీర్పును తీర్పు చెబుతూ అధికారులే న్యాయ నిర్ణేతల్లా వ్యవహరిస్తూ దోషులని ఆరోపణ చేయబడ్డ వ్యక్తుల స్థిరాస్తులను కూల్చివేయడం సరి అయింది కాదని అంది.

కోర్టు ఆదేశాలను, కూల్చివేత ప్రక్రియలో ఉన్న నిబం ధనలను ఉల్లంఘించి ఇలాంటి పనులకు అధికారులు కనుక పాల్పడితే ఆ నష్ట పరిహారాన్ని అధికారుల జీతం నుండి వసూలు చేయాలని కూడా కోర్టు స్పష్టం చేసింది. నేరం చేసిన నిందితుడు ఆ ఇంట్లో వుండే వారిలో ఒక్కరే అయినప్పుడు, అతడి ఇంటిని కూల్చివేసి, అందులో నివసించే మిగిలిన వ్యక్తులకు ఆశ్రయం లేకుండా ఎట్లా చేస్తారు అని కూడా కోర్టు నిలదీసింది. రహదారులు, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాలు ఇట్లాంటి చోట్ల కట్టిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించమంటూ మినహాయింపులు కూడా ఇచ్చింది. అక్రమ కట్టడాల తొలగింపు సమయంలో కూడా పాటించాల్సిన నియమ నిబంధనలు ఉంటాయని, దాని కోసం మున్సిపల్ అధికారులు ఒక డిజిటల్ పోర్టల్ సిద్ధం చేయాలని చెబుతూ జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ కెవి విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. మొత్తం మీద కొంత ఊరట కలిగించే తీర్పే ఇది. అయినా, ప్రజాస్వామిక విలువలను, రూల్ ఆఫ్ లాను, రాజ్యాంగాన్ని, పౌర హక్కులను లెక్క చేయకుండా పాపులర్ సంస్కృతిగా, భాషగా, రాజకీయ ఆచరణగా, సమాజంలోకి రాజకీయ పార్టీల, నాయకుల, చివరకు, సాధారణ ప్రజల జీవితాల్లోకి చొచ్చుకుపోయిన ఈ బుల్డోజర్ న్యాయాన్ని వదిలించుకోవడం అంత సులభం ఏమీ కాదు..



## ఘనంగా నవీన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**మేడిపల్లి వెలుతురు:**
పీర్జాదిగూడ కార్పొరేషన్ 22వ డివిజన్ కార్పొరేటర్ భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ మేరకు పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హరి హర పుత్ర సేవా సమితి అధ్వర్యంలో అయప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు.

## లిక్కర్ స్కామ్ చేస్తే లేని తప్పు మాట్లాడితే తప్పా సన్నాసుల్లారా

### బీసీ ఆడబిడ్డ మంత్రి కొండ సురేఖను విమర్శిస్తే నాలుక కోస్తాం : జాజుల లింగంగౌడ్ హెచ్చరిక




**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 22:**
గౌరవ మంత్రివర్యులు బీసీ బిడ్డ కొండా సురేఖ వాళ్ళ ఇంట్లో జరిగిన బర్త్ డే వేడుకల్లో ఆల్కహాల్ గురించి మాట్లాడారని విమర్శించే సన్నాసుల్లారా లిక్కర్ స్కామ్ చేసి జైలుకు పోయి వస్తే లేని తప్పు వాళ్ల కుటుంబ సభ్యులతో మాట్లాడినటు వంటి మాటలను వైరల్ చేస్తూ శునకానందం పొందుతున్నటువంటి వెధవలు ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకోవాలని బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు కూతలు కూసేవారి నాలుకలు చీరుస్తామని లింగంగౌడ్ హెచ్చరించారు.

## పార్టీ పటిష్టత కోసం కృషి చేయండి

### - సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి...



**కూకట్‌పల్లి, నవంబర్ 22 వెలుతురు:** మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని శుక్రవారం వారి నివాసంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఏ. బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలు అందరికి చేరేలా చూడాలని పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ రానున్న ఎన్నికలలో పార్టీ విజయానికి సమిష్టిగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని హరి వర్ధన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## బిఆర్ఎస్ నాయకులు కిరణ్ కుమార్ తల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్‌పల్లి, నవంబర్ 22 వెలుతురు:**
తీవ్ర అనారోగ్యంతో అమోర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు కిరణ్ కుమార్ తల్లి విజయను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



పరామర్శించారు. అమోర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ రెడ్డిని పేషంట్ ఆరోగ్య పరిస్థితి గూర్చి అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్స అందజేయాలని కోరారు. కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మూసపేట్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్డును పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...

**కూకట్‌పల్లి, నవంబర్ 22 వెలుతురు:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు వద్ద ప్రధాన రహదారిలో నిర్మాణ పనులు పూర్తయిన నూతన సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు




అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. అలాగే పెండింగ్ ఉన్న రోడ్ల నిర్మాణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, రాజీ రెడ్డి, పోశెట్టి గౌడ్, వాలి నాగేశ్వరరావు, ఏ.ఇ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## తార్నాకలో రోడ్ల పాలవుతున్న కులగణన సర్వే దరఖాస్తులు...

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం

**హైదరాబాద్, వెలుతురు,నవంబర్ 22:**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కులగణన సర్వే దరఖాస్తులు ఎన్యుమరేటర్లు ఇష్టం వచ్చిన రీతిలో రోడ్ల పాలు చేయటం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైద్రాబాద్ మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సర్వే నత్త నడకన సాగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ దృష్టి పెట్టాల్సిన అవసరముందని అన్నారు. అంతేగాకుండా ఇక్కడ సర్వే చేసే వారు కేవలం ఉంటి ఓనర్లను మాత్రమే వివరాలు అడిగి కిరాయి దారులను అడగడం లేదన్నారు.





## వనస్థలిపురం జోన్ నారాయణలో ఘనంగా జోనల్ స్పోర్ట్స్ మీట్ వేడుకలు

**వనస్థలిపురం, వెలుతురు నవంబర్ 22:**
వనస్థలిపురం జోన్ నారాయణ స్కూల్స్ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను నారాయణ ప్రీమియర్ లీగ్ అనే పేరుతో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా వేడుకలు ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు రాచకొండ డిసిపి ప్రవీణ్ కుమార్‌లు మాట్లాడుతూ నారాయణ విద్యా సంస్థలు విద్యార్థులకు అత్యున్నతమైన అకడమిక్ కరిక్యులంతోపాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఆటలు, పాటలు, వ్యాయామాలు, కో-కరిక్యులర్ యాక్టివిటీస్‌కి కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గౌరవ అతిధిగా వచ్చిన విద్యాసంస్థల జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ యాజమాన్యం తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు, విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం వినూత్నంగా ఆలోచిస్తూనే ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే విద్యార్థులను శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులను చేయటం కోసం ఈ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు.

వనస్థలిపురం జోన్ ఏ.జి.ఎం. రవీంద్రబాబు మాట్లాడుతూ ఈ స్పోర్ట్స్‌మీట్‌కు విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పీఈటీలకు, వైస్-ప్రిన్సిపల్స్‌కు, ప్రిన్సిపల్స్ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. ఎంతో వేడుకగా జరిగిన ఈ స్పోర్ట్స్ మీట్ లో ఏజీఎం లు మనోహర్ రెడ్డి, రమణారెడ్డి, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగ అధ్యక్షులు శివరంజని మహేశ్వరి, మీనా అకడమిక్ డీన్స్, కో-ఆర్డినేటర్స్, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్స్ మరియు అధ్యక్షులు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ మెంబర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఘనంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, దళితరత్న అవార్డు గ్రహీత మేకల మైఖేల్ కుమారుడు వివాహం

### నూతన దంపతులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు...

**కూకట్‌పల్లి, నవంబర్ 22 వెలుతురు:** సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దళిత రత్న అవార్డు గ్రహీత మేకల మైఖేల్ కుమారుడు రవితేజ విద్యల వివాహం ఘనంగా జరిగింది. ఈ వివాహానికి మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ సునీత మహేందర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి, లక్ష్మీనారాయణ, రేష్మ ,ప్రవీణ్ కుమార్ ఫణీంద్ర కుమార్, నజీర్ భాయ్ అక్బర్ శివ చౌదరి, నితిన్, బండి సుధా, పొన్నం రజిత, మనీ రాణి, సుభాష్ గౌడ్, కిట్టు, సంధ్య, పులి శివ, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



**అధికారుల విస్తృత పర్యటన**

**పార్కు స్థలాల కబ్జాలపై దర్యాప్తు.**

**పంజా విసిరేందుకు హైడ్రా సిద్ధం అయినట్టేనా.**

## పీర్జాదిగూడపై హైడ్రా కన్ను...

**మేడిపల్లి, వెలుతురు:**
మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం నాడు హైడ్రా అధికారులు పర్యటించారు.పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి 3 వ డివిజన్ సత్యనారాయణ పురం,సాయిప్రియా,సాయిఐశ్వర్య కాలనీల్లోని ప్రభుత్వ భూములు,పార్కు స్థలాల కబ్జాలపై స్థానిక కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన హైడ్రా అధికారులు శుక్రవారం నాడు పలు కాలనీల్లో పర్యటించి కబ్జాలకు గురైన పార్క్ స్థలాలను వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హైడ్రా అధికారులు మాట్లాడుతూ స్థానిక కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు హైడ్రా కమీషనర్ అదేశాల మేరకు ఇక్కడ పర్యటించి నిజనిజాలను అడిగి తెలుసుకున్నామని ఇక్కడి పరిస్థితులను అధికారులకు వివరిస్తామని తెలిపారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి,సుదర్శన్ రెడ్డిలు మాట్లాడుతూ... సత్యనారాయణ పురం,సాయిప్రియా,సాయి ఐశ్వర్య కాలనీల్లో కోట్ల రూపాయల విలువ చేసే పార్క్ స్థలాలను కొందరు కబ్జా దారులు అప్పనంగా నొక్కేయ్యాలని చూస్తున్నారని గతంలో ఎన్నో సార్లు ఫిర్యాదు చేసిన ఎవ్వరూ స్పందించిన దాఖలాలు లేవని ఇప్పుడు హైడ్రా




కమీషనర్ కు కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్వర్యంలో ఫిర్యాదు చేయగా స్పందించిన అధికారులు ఇప్పుడు దర్యాప్తు కోసం వచ్చారని ఇప్పటికైనా పార్క్ స్థలాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండల్ రెడ్డి, దేశగోని శ్రీనివాస్ గౌడ్,జైహింద్ గౌడ్, మల్లా రెడ్డి,రాజేందర్ రెడ్డి,దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి రాపోలు నీలావతి రూ.12 లక్షల విరాళం

**శంకర్‌పల్లి, వెలుతురు నవంబర్ 22**
శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి శుక్రవారం రాపోలు నీలావతి భక్తురాలు రూ. 12 లక్షల చెక్కు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ. 12 లక్షల విలువగల వెండితో స్వామి వారికి గర్భగుడిలో ప్రాణమతం చేయించడానికి అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఆలిండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు, గౌరవాధ్యక్షులు సదానందం గౌడ్, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, అన్నదాన కమిటీ చైర్మన్ దర్శన్ గౌడ్ లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ ఆమెను స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోపాల్, ఆలయ పూజారి ప్రమోద్ ఉన్నారు.

## స్వచ్ఛమైన నీటితో ఎలాంటి అనారోగ్య సమస్యలు రావు

### కమ్యూనిటీ ప్యూర్ వాటర్ డెవలప్మెంట్ సిఇఓ అపరంజిత

**శంకర్‌పల్లి, వెలుతురు నవంబర్ 22**
శంకర్పల్లి మండలం జన్వాడ గ్రామ మండల పరిషత్ పాఠశాల యందు శుక్రవారం నాడు కమ్యూనిటీ ప్యూర్ వాటర్ డెవలప్మెంట్ వారు ఆర్ఓ ప్లాంట్ ఇనాగరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కమ్యూనిటీ ప్యూర్ వాటర్ డెవలప్మెంట్ సీఈవో అపరంజిత మాట్లాడుతూ ప్యూరిఫై వాటర్ ఇంపార్టెన్స్ గురించి చెబుతూ ప్యూరిఫై




అయిన వాటర్ తాగడం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని ఆరోగ్యం బాగుంటుండే విద్యార్థులు బాగా చదవగలరని స్వచ్ఛమైన నీటి గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, ఏఏపిసి సభ్యురాలు నర్సమ్మ, మాజీ ఎంపీటీసీ నాగేందర్, ఉపసర్పంచ్ శ్రీలత రాములు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ఝాన్సీ, జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## డిప్యూటీ మేయర్ దంపతులకు సీఎం పెళ్లిరోజు శుభాకాంక్షలు

**మేడిపల్లి, వెలుతురు:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బోడుప్పల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిషోర్ గౌడ్ తన పెళ్లి



రోజు సందర్భంగా శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జ్ఞాపికను అందచేశారు. అనంతరం ముఖ్యమంత్రి డిప్యూటీ మేయర్ దంపతులకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## షంషీగూడలో హెచ్.కె.జి.ఎన్ చికెన్ సెంటర్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల

**కూకట్‌పల్లి, నవంబర్ 22 వెలుతురు:**
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అల్విన్ కాలనీ డివిజన్ లోని శంషిగుడా లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎచ్.కె.జి.ఎన్ చికెన్ షాప్ ను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శుక్రవారం రిబ్బన్ కట్



చేసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శివరాజ్ గౌడ్, ధాతి రమేష్, పోశెట్టిగౌడ్, పి.సూరిబాబు, ఎం.సంగారెడ్డి, షాప్ యజమాని మహమ్మద్ యాదులు, ఎం.శ్రీనివాస్, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకతీతంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ చేయూత

**కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త కుటుంబానికి చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ**

**వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం నెలసరి నిత్యావసర వస్తువులు అందజేత**



**కేసముద్రం, నవంబర్ 22,(వెలుతురు):**
కేసముద్రం విలేజ్‌కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఎస్కే.మహిముద్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి భార్య గౌసియా కుమారుడు సాదిక్ కూతురు రేష్మా లను పరామర్శించి మహిమూద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్..అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసి మేమున్నాం మీకు అండగా అనే మనోధైర్యాన్ని కల్పించారు.

ఈ సందర్భంగా కేసముద్రం విలేజ్ ముస్లింల కుల పెద్దమనిషి షేక్ యాకూబ్ పాషా మాట్లాడుతూ ఏ గ్రామం లోనైనా సరే పేద కుటుంబాలలో ఎవరైనా జరిగిపోయినట్లయితే వెంటనే స్పందించి వారి కుటుంబంలో ఒక సభ్యుడిగా వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ వారిని యాకుబ్ పాషా తో పాటు అక్కడికి వచ్చిన ప్రతీ ఒక్కరు అభినందించారు.

ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట ఫౌండేషన్ సభ్యులు ఎర్రంశెట్టి అశోక్, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, తేజ,కొమ్ము రాహుల్, తుంపిల్ల వెంకన్న, గాజగోని వీరన్న, డొనికల రాజు, ఉట్కూరి రాజు,వల్లందాసు మహేష్,కీర్తి రజిని,నజీర్, మహమ్మద్, ప్రభాకర్,లక్ష్మి, ఉమా,ఎస్ కే యాకూబి, తహేరా,రాజమ్మ, దేవి,సవిత,భాగ్య, సోమక్కయాకమ్మ తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 22:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్ గ్రామంలో వర్కింగ్ జర్నలిస్టు పోరం అధ్యక్షుడు ఎక్కెల్లీ.జానారెడ్డి నూతన గృహప్రవేశానికి జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జానారెడ్డి గృహ ప్రవేశానికి హాజరైన అతిథులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సీడీసీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, శివ కుమార్, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గం మరియు మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ మరియు యన్.యస్.యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ జిఎంగా బాధితులు చేపట్టిన లక్ష్మీనారాయణకు
# ఘనంగా స్వాగతం పలికిన సెక్యూరిటీ సిబ్బంది



**గోదావరిఖని, వెలుతురు,నవంబర్ 22:**
సెక్యూరిటినూతన జియం,గాపదవి బాధ్యతలుచేపట్టట్టిన సి.హెచ్, లక్ష్మీనారాయణ,మొదటిసారిగా రామగుండం ఏరియా-1 కువచ్చిన సందర్భంగాఆర్జీ. 1 జియంకార్యాలయం నందువారిని యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్, ఇతర అధికారులు వారికి స్వాగతం పలుకుతూ పూలబోకే అందజేసి శాలువాతో సన్మానించటం జరిగింది.

ఈ సందర్భంగా వచ్చిన సెక్యూరిటి జియం ఆర్జీ. 1 ఏరియాలో భద్రత విభాగం ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, ఆధ్వర్యంలో అన్ని గనులు డిపార్ట్మెంట్లో తనిఖీ చేసినారు. జిడికే 5 ఓసి దగ్గర ఉన్న స్క్రాప్ యాడ్‌ను పరిశీలించినారు.

ఏరియావర్క్,షాప్ వద్దఉన్న స్క్రాప్, కేబులను పరిశీలించి కాంపౌండ్ వాల్ పైన రక్షణకొరకు బార్,బుడ్,ఫెన్సింగ్ వేయాలని కాంపౌండ్ ఇరువైపులా చెట్లను బుషెస్‌ను తొలగించాలని సూచించారు.

ఈ సందర్భంగా సెక్యూరిటి నూతన జియం, సి.హెచ్,లక్ష్మీనారాయణ, తెలియజేస్తూరక్షణ భద్రత విషయంలో రాజి పడకూడదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్స్ కిరణ్ బాబు,రవీందర్ రెడ్డి,ఎన్విరాన్‌మెంట్ అధికారి అంజనేయ ప్రసాద్,సీనియర్,పి.వో శ్రావణ్,కుమార్,యస్.అండ్.పి.సి సీనియర్ సెక్యూరిటి అధికారి వీరారెడ్డి, ఐ.టి అధికారిరాజేష్,జూనియర్ ఇన్స్పెక్టర్,ఉమేష్, అక్బర్ అలీ,జమదార్ సంక రాజేష్,తిరుపతి రాధాకృష్ణ,సెక్యూరిటి సిబ్బంది, పాల్గొన్నారు.

## తీగలగుట్టపల్లిలో విద్యుత్ ఉప కేంద్రం ఏర్పాటు చేయండి..

**కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్**

**కరీంనగర్ వెలుతురు నవంబర్ 22:** కరీంనగర్ నగరపాలక సంస్థ 1వడివిజన్ తీగలగుట్ట పల్లిలో విద్యుత్ ఉపకేంద్రం (సబ్ స్టేషన్) ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం రోజున స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.



తీగల గుట్టపల్లిలో 13500 గృహ విద్యుత్ కనెక్షన్ లు ఉన్నాయని , ప్రస్తుతం ఇక్కడ ప్రాంతంలో లో వోల్టేజి సమస్య తీవ్రంగా ఉందని, ప్రతిరోజు రెండు నుండి నాలుగు గంటల విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఫిర్యాదులో తెలిపారు. ముఖ్యంగాలో ఓల్టేజి సమస్యతో ప్రజల విలువైన విద్యుత్ గృహోపకరణ వస్తువులు కాలిపోతున్నాయని, విద్యుత్ అంతరాయంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన చేసిన నిర్మాణానికి భూమి విషయంలో అడ్డంకులు ఏర్పడ్డాయన్నారు. తీగల గుట్టపల్లిలోని సర్వే నెంబర్ 120లో250 కె.ఎల్ వాటర్ ట్యాంక్ వద్ద ప్రభుత్వ భూమి ఉందని, ఆ ప్రాంతంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి అనుకూలంగా ఉంటుందని, ఆ స్థలాన్ని నిర్మాణం కోసం గుర్తించాలని కోరారు.

విద్యుత్ శాఖ కూడా విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి సిద్ధంగా ఉన్నందున తీగల గుట్ట ప్రజల విద్యుత్ సమస్య ను పరిష్కరించడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించాలి

**జిఎం ల తో వీడియో కాన్ఫరెన్స్,నిర్వహించిన సింగరేణి చైర్మన్ బలరాం.**



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్, 22:**
బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత,లక్ష్యాలను సాధించాలని సింగరేణి సంస్థ సి%ఽ%ఎం.డి ఎన్.బలరాం,ఐఆర్ఎస్,డైరెక్టర్, జి.వెంకటేశ్వర్, రెడ్డి, పిపి,%ఽ%ఫా, డైరెక్టర్, ఈ%ఽ% ఎంఅండ్ అఫరేషన్, డి.సత్యనారాయణ రావు,అన్ని ఏరియాల జియంలతో విడియో కాన్ఫరెన్స్,ద్వారా సమీక్షా సమావేశం శుక్రవారం,జియం కార్యలయం నందు విడియో కాన్ఫరెన్స్,ద్వారా సింగరేణి సంస్థ సింగరేణిసి%ఽ%ఎం.డి, ఎన్.బలరాం ఐ ఆర్ ఎస్,డైరెక్టర్, జి.వెంకటేశ్వర్, రెడ్డి,పిపి,%ఽ%ఫా, డైరెక్టర్, ఈ%ఽ%ఎం, అండ్ అఫరేషన్ డి.సత్యనారాయణ రావు, అన్నిఏరియాల జియంలతో విడియో కాన్ఫరెన్స్, లో ద్వారా సమీక్షా సమావేశం అన్ని ఏరియాల జియంలు,రక్షణ జియంలతో బొగ్గు నాణ్యతమీదా విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. సింగరేణి అన్ని రీజియన్స్ క్వాలిటి జియం,లు అన్ని ఏరియాల జియం లు ఈ ఆర్థిక సంవత్సరం నిర్ధారించిన బొగ్గు ఉత్పతి ఉత్పాదకతా లక్ష్యాలను సాదించాలని, బొగ్గుకొనుగోలుదారులకు నాణ్యత విషయంలో రాజీ పడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ.1విడియో కాన్ఫరెన్స్,ద్వారా క్వాలిటి,జియం రవి కుమార్,జిఎం క్వాలిటీ,ఆర్జి రీజియన్ బైద్య,యస్.ఓ.టు జియంగోపాల్ సింగ్, జిడికే ఓ.సిప్రాజెక్ట్ ఆఫీసర్,చంద్రశేఖర్, క్వాలిటి డిజియం సాయిప్రసాద్, సి.యస్.పి యస్. ఇ దాసరి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ్ చందర్‌ను కలిసిన అంబేద్కర్ సంఘాల నాయకులు

**గోదావరిఖని,వెలుతురు, నవంబర్ 22:**
రామగుండం,ఎన్ టి పి సి జ్యోతిభవన్లో శుక్రవారం,నేషనల్ ఎస్సీ,కమిషన్ సభ్యులు,వడ్డేపల్లి రామచందర్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. నవంబర్ 26 నుండి డిసెంబర్ 6వరకు జరిగే,భారత రాజ్యాంగ ఆమోదసభలకు ఆహ్వానించడం



జరిగింది,మంచిర్యాలజిల్లామంచిర్యాలఏసిపి, ఆర్ ప్రకాష్ సార్, రామగుండం సిపి,పోలీస్ కమిషనరేట్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, వీరిని కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టు,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్,మానిటరింగ్ కమిటీ సభ్యులు,గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు,జాతీయ కార్యదర్శి, కొంకటి లక్ష్మణ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంపల్లి సతీష్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్,శనిగరపు రామస్వామి,గాలిపల్లి రాజేష్,కొంకటి సిద్దార్థ ఉన్నారు.

# ఈనెల 23, 24 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెనింగ్...

**అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటరు నమోదు.**

**జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే వారందరూ దరఖాస్తు చేసుకోవాలి.**

**జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు.**



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 22:**
ఎస్ ఎస్ ఆర్ -2025 ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా రెండవసారి ఈనెల 23, 24 తేదీలలో (శనివారం, ఆదివారం) ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9,10 తేదీలలో ప్రత్యేక ఓటరు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, తిరిగి రెండవ సారి శని, ఆదివారాలు (తేదీ: 23.11.2024, 24.11.2024) జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఆయా పోలింగ్ కేంద్రాల బూత్ స్థాయి ఎన్నికల సిబ్బంది ఓటర్ నమోదు దరఖాస్తుల స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 1జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండు యువతీ యువకులు ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నూతన ఓటరు నమోదు (ఫారం 6) తో పాటు తప్పుల సవరణ, అడ్రస్ మార్పు(ఫారం 8), చనిపోయిన వారి పేర్లు జాబితా నుండి తొలగింపు కోసం (ఫారం 7) దరఖాస్తులు సైతం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## హిమాయత్ నగర్‌లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**- మహాలక్ష్మి రామన్ గౌడ్**

**వెలుతురు, హిమాయత్ నగర్, నవంబర్ 22:**
ఖైరతాబాద్ నియోజకవర్గం శాసనసభ్యుడు దానం నాగేందర్ ఆదేశాల మేరకు హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మరియు ఎంఆర్ఓ సంధ్యారాణి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి. షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



హిమాయత్ నగర్ డివిజన్ కు చెందిన లబ్ధిదారులు బోయ భార్గవి చంద్ర నగర్ నివాసులు, బిరాదర్ శ్రీదేవి ముత్యాల భాగ్ నివాసులు, మరియు జినాథ్ ఉనిస ఫరీద్ బస్తి లబ్ధిదారులకు షాదీ ముబారక్. కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు,ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్స్ మహేష్, శేఖర్, జగదీష్, పవన్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# పార్లమెంట్లో మహిళా బిల్లును ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలి

**- మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఉస్తేల సృజన**

**సదాశివపేట, వెలుతురు, నవంబర్ 22:**
ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని పార్లమెంట్ లో ఎలాంటి షరతులు లేకుండా 33% మహిళా బిల్లును తక్షణమే ఆమోదం



తెలపాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన అన్నారు. శుక్రవారం సదాశివపేటలో మహిళా సమాఖ్య సంగారెడ్డి జిల్లా మూడవ జిల్లా మహాసభలను జిల్లా కార్యదర్శి ఆర్. లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేలా సృజన మాట్లాడుతూ రాష్ట్రంలో సమగ్ర సర్వేల పేరుతో మహిళలకు ప్రభుత్వం అన్యాయం చేస్తే ఊరుకునేది లేదన్నారు. జనగణన నియోజకవర్గాల పునర్విభజన అంశాలకు సంబంధం లేకుండా మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. మహిళలకు పని ప్రదేశాల్లో భద్రత కల్పించాలని లైంగిక వేధింపుల చట్టాలను పకడ్బందీగా అమలు పరచాలని కోరారు. పెంచిన నిత్యవసర వస్తువుల ధరలతో మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నిత్యావసరాల వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. మనువాద భావజాలం మహిళల మెడపై కత్తిలా వేలాడుతుందన్నారు. మహిళల స్వేచ్ఛ కోసం మహిళలంతా ఐక్యతతో ముందుకు సాగాలని 2023 రిజర్వేషన్ చట్టాన్ని సవరించి తక్షణ మహిళా రిజర్వేషన్ నామాలు తెచ్చేంత వరకు



పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు రుబీనా బేగం, సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్, నాయకులు బుజ్జమ్మ ,వినోద యాదమ్మ, శంకరప్ప, రమేష్ ,సాదికలి, ముస్తఫా తదితరులున్నారు.



## రాబోయే స్థానిక సంస్థలకు బిజెపి శ్రేణులు సన్నద్ధంగా ఉండాలి

### నారాయణఖేడ్ నియోజకవర్గ క్రియాశీల సభ్యత్వ నమోదు ఇన్చార్జి రవిశంకర్

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 22:**
మెదక్ జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం బూత్ సాయి వరకు బిజెపి నాయకులు కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలని నారాయణఖేడ్ నియోజకవర్గ బిజెపి సభ్యత్వ నమోదు ఇన్చార్జ్ రవిశంకర్ అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ తో పాటు పలువురికి క్రియాశీల సభ్యత్వ పత్రాలను ఆయన అందజేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.. బూత్ స్థాయి వరకు కార్యకర్తలు బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించడంతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రజనీకాంత్... పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్.. ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్.. నాయకులు కృష్ణ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జహీరాబాద్‌లో మిత్ర ఫ్యామిలీ దాబా రెస్టారెంట్ ప్రారంభం...

### ప్రారంభించిన తెలంగాణ శాసనసభాపతి, గడ్డం ప్రసాద్ కుమార్

### తెలంగాణ సెట్విన్ చైర్మన్, యన్.గిరిధర్ రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీనియర్ నాయకులు డా.ఎస్.ఉజ్వల్ రెడ్డి

**జహిరాబాద్ వెలుతురు నవంబర్ 22:**
సంగారెడ్డి జిల్లా జహిరాబాద్ పట్టణంలో మిత్ర ఫ్యామిలీ దాబా & రెస్టారెంట్‌ని గురువారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం.ప్రసాద్ కుమార్ ప్రారంభించి, పూజా కార్యక్రమంలో పాల్గొని యాజమానులైన బి.సంజీవ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జహీరాబాద్ టౌన్ ఆదర్శనగర్ కాలని గెస్ట్ హౌస్ కీ తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం.ప్రసాద్ కుమార్ మొదటిసారిగా రావటంతో తెలంగాణ సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, డా.ఉజ్వల్ రెడ్డి లు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ నాయకులు, మాజీ వైస్ యం.పి.పి.లు, మాజీ సర్పంచ్ లు,మాజీ యం.పి.టి.సిలు, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ & యన్. యస్.యూ.ఐ. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప మనస్సు చాటుకున్న జహీరాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి

### మానవసేవయే మాధవ సేవ

### గ్లోబల్ హాస్పిటల్‌లో మహిళకు కంటి ఆపరేషన్

**జహీరాబాద్, వెలుతురు నవంబర్ 22:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని గడి మహెల నిరుపేద కుటుంబానికీ చెందిన తహేరా బేగం కొన్ని రోజుల నుండి కంటి సమస్యతో బాధపడుతుంది. ఈ విషయాన్ని మాడిగి గ్రామ మాజీ సర్పంచ్ ప్రతినిధి అర్షద్ జమా పటేల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వారు రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి సహాయంతో మహిళకు హైదరాబాద్ లోని గ్లోబల్



హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ చేయించారు. దీంతో వారి కుటుంబ సభ్యులు అడగ్గానే సహాయం అందించిన సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం. ఉజ్వల్ రెడ్డి కీ పూలమాలలు, శాలువా తో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి గొప్ప వ్యక్తులు సమాజానికి అవసరం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ ఆయా మండలాల నాయకులు, యూత్ కాంగ్రెస్ మరియు యన్.యస్.యూ.ఐ. నాయకులు, తహేరా బేగం కుటుంబ సభ్యులు ఉన్నారు.

## అదాని కుంభకోణం వ్యవహారం

# అమెరికా రాజ్యాంగం పరిధి అంశం..

### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదానితో కలిసి పెట్టుబడులు తీసుకుంటే తప్పు లేదా...

### సీఎం రేవంత్ రెడ్డిపై ఏమి చర్యలు తీసుకుంటారో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి : మెదక్ ఎంపీ రఘునందన్ రావు..

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 22:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదానితో కలిసి పెట్టుబడులు తీసుకుంటే తప్పు లేదా ఆయనపై ఏమి చర్యలు తీసుకుంటారో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని అయ్యప్ప స్వామి గుడిలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన పడి పూజ కార్యక్రమం లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మాజీ ఎంపీ బి బి పాటిల్, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. 2012 నుండి కాంగ్రెస్ పార్టీ ఒకే మాట చెప్తూ ప్రధాని మోడీని బదనామ్ చేస్తోందని ఆరోపించారు. అదాని కుంభకోణం వ్యవహారం అమెరికా రాజ్యాంగం పరిధి అంశమని అన్నారు. అమెరికా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రకటించిన నాలుగు రాష్ట్రాలు బిజెపి పాలించినవి కావని గుర్తు చేశారు.

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నిరాధార ఆరోపణలతో మరో పప్పుల వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అదాని తో కలిసి పెట్టు బడులు తెస్తే తప్పు లేదా అని ప్రశ్నించారు. అలాంటప్పుడు మీ ముఖ్యమంత్రులపై ఎలాంటి చర్యలు తీసుకుంటావో రాహూల్ గాంధీ సమాధానం చెప్పాల న్నారు. నరేంద్రమోదీ భారత దేశంలో పారదర్శకంగా పరిపాలి స్తున్నారని, కాబట్టే నాలుగో సారికూడ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలిపారు.

దేశంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నాశనం అయిాతుందంటే



దానికి కారణం రాహుల్ గాంధీ అని , అబద్ధాల ప్రచారాలను తెలంగాణ ప్రజలు నమ్మొద్దని కోరారు. వక్ఫ్ సవరణ చట్టం బిల్లును వచ్చే పార్లమెంట్ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో ఒకటే దేశం ఒకే చట్టం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ నాయకులు సుధీర్ బండారి, శ్రీనివాస్ గౌడ్, పాండురంగారెడ్డి, శివాజీ పాటిల్, విశ్వనాథ్, పొద్దుటూరి శ్రీనివాస్, పూల సంతోష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోహెడలో నిర్మించబోయే మార్కెట్ స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకుడు ఉదయ్ కుమార్

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా. నవంబర్ 22:**
అబ్దుల్లా పూర్ మెట్ మండలం కోహెడ గ్రామ ప్రాంతంలో రైతులకు అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో నూతన మార్కెట్ ను నిర్మిస్తామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకుడు ఎస్.ఉదయ్ కుమార్ (ఐ ఏ ఎస్)



పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గం మరియు సంబంధిత అధికారులతో కలిసి శుక్ర వారం కోహెడ లో చేపట్టబోయే మార్కెట్ స్థలాన్ని సందర్శించిన రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు ఉదయ్ కుమార్ (ఐఎఎస్ )సందర్శించారు ,అబ్దుల్లాపూర్ మెట్ మండలం రెవెన్యూ పరిధిలోని కోహెడ గ్రామ పరిశిలించడాని కవిచ్చేసిన ఉదయకుమార్ కు గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మరియు పాలకవర్గం ఘనంగా స్వాగతం పలికారు,ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నూతన మార్కెట్ నిర్మాణ డిపిఆర్ ను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు,ఫేజ్-1 క్రింద చేపట్టే నిర్మాణాలను అధికారులను



అడిగిఈసందర్భంగా తెలుసుకున్నారు

అనంతరం అధికారులు పాలకవర్గం సభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు,కొహెడ లో మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగాఉన్నదని అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్ నిర్మాణం చేపడతామని అన్నారు.రైతులకు ఉపయోగపడేవిధంగా అన్ని రకాల సదుపాయాలతో నిర్మాణం ఉంటుందని ఉదయ్ కుమార్ తెలిపారు,దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద మార్కెట్ హబ్‌గా కోహెడ ఉండేవిధంగా తీర్చిదిద్దుతామని అన్నారు.అదేవిధంగా సమీకృత మార్కెట్ కూడ నిర్మిస్తామని అన్నారు.సమీకృత మార్కెట్ నిర్మాణం ద్వార మంచి ఎగుమతులు .దిగుమతులు జరుగుతాయన్నారు.

త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు .మార్కెటింగ్ శాఖ సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి.వైస్ చైర్మన్ బాస్కర చారి.మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి .అంజయ్య.మచ్చేందర్ రెడ్డి.రఘుపతి రెడ్డి.గణేష్ నాయక్ .బండి మధుసూదన్ రావు.నవరాజ్ .గోవర్ధన్ రెడ్డి.వెంకట్ గుప్తా.ఇబ్రహీంతో పాటు అధికారులు రాష్ట్ర మార్కెటింగ్ అదనపు సంచాలకులు.ఆర్ ,లక్ష్మణుడు.ప్రాంతీయ సంచాలకులు ఈ,మల్లేశం.జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్.ఎస్ ఈ లక్ష్మణ్ గౌడ్.డీఈ రవీందర్. మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్ ,శ్రీనివాస్.మార్కెట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిలుక నరసింహారెడ్డి. హర్ష. విజయ్. మురళి.ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటానికి సన్నద్ధం కండి

### డిసెంబర్ ఒకటి నుండి 5 వరకు జరిగే ప్రోగ్రామ్‌లన్ని సక్సెస్ చేయాలి...

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి

**తిమ్మాపూర్ మండలం వెలుతురు నవంబర్ 22:**
అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేకపోయిందని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల పై పోరాటాలకు మానకొండూరు నియోజకవర్గ బిజెపి శ్రేణులు సిద్ధం కావాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం రోజున తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్లోని శ్రీ తపాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణ ఆవరణలో బిజెపి మానకొండూరు నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పార్టీ ఆధ్వర్యంలో డిసెంబర్ 1 నుండి 5 జరిగే ప్రోగ్రామ్‌ల గురించి మానకొండూరు నియోజకవర్గం బిజెపి శ్రేణులతో విస్తృత చర్చ జరిపి అభిప్రాయాలను సేకరించారు. అనంతరం ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను నిరసిస్తూ డిసెంబర్ 1న మానకొండూరు నియోజకవర్గంలో నీ అన్ని మండలాల మీదుగా భారీ వాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రోగ్రాంలో భాగంగా మానకొండూరు నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభకు కూడా ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా



రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గ ట్టడానికి, ప్రజలకు అండగా నిలబడడానికి పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజానీకానికి ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు, డిక్లరేషను అమలు చేసే వరకు బిజెపి విడిచిపెట్టదన్నారు. ఇట్టి సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, జిల్లా అధికార ప్రతినిధి , ప్రోగ్రాం కోకన్వీనర్ అలివేలు సమ్మిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర , మాజీ సర్పంచ్ ఏలేటి చంద్ర రెడ్డి, మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, రాపాక ప్రవీణ్, నాయకులు లక్ష్మణాచారి, దొంగల రాములు, గడ్డం అరుణ్, తిరుపతిరెడ్డి , అబ్బని తిరుపతి, అంబటి తిరుపతి రాజు , నరేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభకు విరివిగా విరాళాలు ఇవ్వండి

### సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యుడు ఎస్.మహిపాల్

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 22:**
ప్రజా పోరాటాల సారధి సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలు జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరుగుతున్న సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం జహీరాబాద్ పట్టణంలో ఇంటింటికి సిపిఎం పేరుతో విరాళాల సేకరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యుడు ఎస్.మహిపాల్ మాట్లా డుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం ఈ మూడు సంవత్సరాలలో




నిర్వహించిన పోరాటాలు ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించేందుకు జరుగు తున్న సిపిఎం రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లాలో మొదటి సారిగా జరుగుతున్నాయని, ఈ మహాసభల బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజన్ హాజరవుతున్నారని, రాష్ట్ర నలుమూలల నుండి ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు కార్మికులు అన్ని తరగతుల ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్తు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అన్నారు.

మహాసభల జయప్రదనికి ప్రజానీకం విరివిగా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సలీమొద్దిన్ , ముత్తబీర్, దుర్గాప్రసాద్, నరేష్ మల్లేశ్, మహేశ్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### 149 అక్రమ ఇసుక తరలింపు

# వాహనాల పట్టివేత

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**25 లక్షల 99 వేల జరిమానా వసూలు**

**ఇక నుంచి అక్రమ ఇసుక తరలింపుకు ట్రాక్టర్‌కు 25 వేలు, టిప్పర్ కు లక్ష రూపాయల జరిమానా**

**సాండ్ ట్యాక్సీ ద్వారా 24 గంటల్లో ఇసుక డెలీవరి**

**అక్రమ ఇసుక రవాణాపై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,నవంబర్ 22,(వెలుతురు న్యూస్):** పెద్దపెల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో నవంబర్ 21 నాటికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 149 వాహనాలను నిర్బంధించి 25 లక్షల 99 వేల 790 రూపాయల జరిమాన వసూలు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పెద్దపల్లి జిల్లాలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 86 ట్రాక్టర్లు, 63 టిప్పర్లు, ను పట్టుకొని కేసులు బుక్ చేశామని, వీరి వద్ద నుంచి ఇప్పటి వరకు 25 లక్షల 99 వేల 790 రూపాయల జరిమాన వసూలు చేశామని అన్నారు. ఇక నుంచి జిల్లాలో అక్రమంగా ఇసుక తరలించే ట్రాక్టర్ నుంచి 25 వేల రూపాయలు, టిప్పర్ నుంచి లక్ష రూపాయల జరిమానా వసూలు చేయడం జరుగుతుందని, ఇదే కాకుండా అక్రమ ఇసుక రవాణా దారుల పై సెక్షన్ 379,21 ఎంఎండిఆర్ యాక్ట్ 1957, పీడి యాక్ట్‌ల క్రింద కేసు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

పెద్దపల్లి జిల్లా ప్రజలు ఇసుకను ఆన్‌లైన్ ద్వారా సాండ్ ట్యాక్సీ నందు బుక్ చేసుకోవాలని, బుక్ చేసుకున్న 24 గంటలలో ఇసుక డెలివరీ చేయడం జరుగుతుందని, సాండ్ ట్యాక్సీ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కంటి శస్త్రచికిత్సలను వినియోగించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, నవంబర్ 22,(వెలుతురు న్యూస్):** జిల్లా ఆస్పత్రిలో 15 లక్షల రూపాయలతో కంటి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేశామని, ఈ రోజు కంటి శస్త్ర చికిత్సలను ప్రారంభించామని,ఈ సదుపాయాన్ని పేషంట్స్ జిల్లా ప్రజలు వాడుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లా ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభమైందని, మొదటిరోజు విజయవంతంగా 4 కంటి శస్త్ర చికిత్సలు ఆప్తామాలజిస్ట్ వైద్యులు డాక్టర్ సబీహా మరియు డాక్టర్ సింధూర నిర్వహించారని అన్నారు. కంటి శస్త్ర చికిత్స అవసరమైన వారు ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని, నైపుణ్యం అనుభవం కలిగిన వైద్యులు, అవసరమైన పరికరాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని అవసరం ఉన్న ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




### తల్లిండ్రుల పెళ్లిరోజున

## కుమార్తెల సేవా కార్యక్రమం..

**గోదావరిఖని, నవంబర్ 22,(వెలుతురు న్యూస్):** గోదావరిఖని గణేష్ నగర్ ప్రాంతానికి చెందిన,ఏ గుర్ల సతీష్ మంజుల పెళ్లిరోజు సందర్భంగా, వారి కుమార్తెలు ఏగుర్ల మృదు నయన, ఏగుర్ల సహస్ర ఎన్ టి పి సి న్యూ పోరట్ పల్లి ప్రాంతానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కిడ్నీ బాధితుడు రాజయ్యకు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, 25 కేజీల బియ్యం అందించడం జరిగింది. అనంతరం సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్. డాక్టర్, సురభి శ్రీధర్ మాట్లాడారు. ఏగుర్ల సతీష్ మంజుల దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని తమ పిల్లలు మహోన్నతమైన సేవ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, చేపడుతున్న సేవా కార్యక్రమాలకు సతీష్ తనవంతుగా సహాయ సహాయాలు అందించడం జరుగుతుందని తెలిపారు. తండ్రి సేవ మార్గంలో తమ పిల్లలు ప్రయాణించడం ఆనందంగా ఉందన్నారు. సేవ చేయాలంటే ఎంతో అదృష్టం ఉండాలని. నిస్సహాయులకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేయడమేనని సురభి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేముల రమేష్, చందన రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





## మినిస్టరీ ఆఫ్ కోల్ మైంన్, క్లోజర్ పోర్టల్ వినియోగంపై శిక్షణ,,

**ఎస్ ఓ టు,జి ఎం గోపాల్ సింగ్**

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 22:** ఆర్జీ.1జియం కార్యాలయంనందు ఆర్జీ, రీజియన్ రామగుండంఏరియా 1,2,3, భూపాలపల్లి ఏరియాల మైన్ ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్లు,ఏరియా ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్స్,ఏరియాల మైన్ సర్వేయర్,లతో శుక్రవారం,మినిస్టిరి ఆఫ్,కోల్,యొక్క మైన్ క్లోజర్,పోర్టల్ వినియోగంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఆర్జీ.1జియం కార్యాలయంనందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు యస్.ఓ.టు జియం గోపాల్,సింగ్,ప్రారంభించారు.ఈ సందర్భంగా యస్.ఓ.టు,జియం, గోపాల్ సింగ్,స్వాగత ఉపన్యాస్యంచేస్తూ, మైన్ క్లోజర్,పోర్టల్ వినియోగంపై శిక్షణ నిమిత్తం వచ్చిన అధికారులు సక్రమంగా అవగాహన పెంచుకొని వినియోగించుకోవాలని కోరారు.ఈ,పోర్టల్ శిక్షణఇ వ్వడానికి కార్పోరేట్ కొత్తగూడెం నుండి వి,తిరుపతి, అడిషినల్ మేనేజర్ ఎన్విరాన్‌మెంట్, డిపార్ట్మెంట్, యం.రవీంద్ర నాథ్, అడిషినల్ మేనేజర్ కార్పోరేట్ ప్రాజెక్ట్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ నుండి వచ్చిపవర్ పాయింట్ ద్వారా శిక్షణకార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలోఆర్జీ రీజియన్1,2,3, భూపాలపల్లిఏరియాల ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్స్,ఏరియాల మైన్, సర్వేయర్ ఆర్జీ. 1నుండి అంజనేయప్రసాద్,సర్వే అధికారి ప్రభాకర్,పాల్గొన్నారు.

# కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్యసేవలు

**రోగుల ఫైల్ (కే షీట్)లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, నవంబర్ 22,(వెలుతురు న్యూస్):** కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో నూతనంగా తయారు చేసిన పేషంట్స్ ఫైల్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మాతా శిశు ఆరోగ్య కేంద్రం, జిల్లా ఆసుపత్రిలో ఇన్ పేషెంట్‌ల రిపోర్ట్స్, డిశ్చార్జ్ సమ్మరీ భద్రపర్చేందుకు నూతనంగా ఫైల్ లను తయారు చేయడం జరిగిందని, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా మన ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. గత 4 నెలల కాలంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య, ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సలు , డెంటల్ శస్త్రచికిత్సలు,స్కానింగ్ సేవలు చిన్నపిల్లల వైద్యం ఔట్ పేషెంట్ ఇన్పేషెంట్ సేవలు,కంటి శస్త్ర చికిత్సలు, టీ - హబ్ ద్వారా 56 రకాల రక్త పరీక్షలు, ఇతర వైద్య చికిత్సలు అధికంగా జరుగుతున్నాయని అన్నారు.

ఇన్ పేషెంట్ రోగుల రికార్డు నిర్వహణకు ఉపయోగపడే విధంగా ఫైళ్లను తయారు చేసినందుకు సూపరింటెండెంట్ నీ మరియు సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మరింత మెరుగైన వైద్య చికిత్సల అందించే దిశగా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, వైద్యాధికారులు డాక్టర్ వాసు దేవరెడ్డి డాక్టర్ స్రవంతి , డాక్టర్ భార్గవి , తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతకు వీ-హబ్ తోడ్పాటు

**వీ-హబ్ ప్రతినిధులతో బేటి నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి, నవంబర్ 22,(వెలుతురు న్యూస్):** జిల్లాలోని మహిళల సాధికారత సాధన కోసం వీ-హబ్ తోడ్పాటు అందిస్తుందని, దీనిని వినియోగించుకొని మహిళలు పారిశ్రామికవేత్త లుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వీ- హబ్ ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణా శ్రీతో కలిసి సమావేశమయ్యారు. మహిళ సంఘాల చే ఏర్పాటు చేసే చిన్న, కుటీర పరిశ్రమలు, వాటి ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడం, లాభసాటిగా మహిళలు వ్యాపారం చేయడానికి అవసరమైన శిక్షణ తదితర అంశాల గురించి చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని ప్రసక్తి మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసే వ్యాపారాలకు మంచి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని అన్నారు.వీ-హబ్ ప్రతినిధులు అందించే సహకారాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, మన జిల్లాలో మహిళా సాధి కారత దిశగా మనమంతా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీ-హబ్ ప్రతినిధులు సీతా, జహీద్ అక్తర్ షేక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటు తప్పదు

**కూల్చడమే లక్ష్యంగా పెట్టుకొని కలలు కంటున్నా నాయకులు.**

**మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు**

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్. 22:** అధికార పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగుబాటు తప్పదని,ప్రజలబుద్ధి చెప్పే రోజులు వచ్చాయని,డిప్యూటీ మేయర్, అభిషేక్ రావు,అచ్చ వేణులు,అన్నారు. శుక్రవారంగోదావరిఖని ప్రెస్,క్లబ్,లోఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోవారు మాట్లాడుతూ 6సార్లు ఎమ్మెల్యేగా,మంత్రిగా పని చేసిన కొప్పుల ఈశ్వర్ పై ఏ హోదాతో విమర్శలు చేసావని వారుప్రశ్నించారు. రామగుండం నియోజకవర్గంలో ప్రజలను మభ్యపెడుతూ కూల్చడమేతప్ప అభివృద్ధి ఏమి జరగడం,లేదని అన్నారు.అసలు ఎందుకు కూల్చివేతలు చేస్తున్నారో అధికారులకే,తెలియదని కనీసం దీనిపై మీకుఅయిన పూర్తి అవగాహనా ఉందా అని ప్రశ్నించారు.అంతే కాకుండా కేవలం రామగుండంలో కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.విలేకర్ల సమావేశంలోఅసలు కాంగ్రెస్,పార్టీ నాయకులు,ఏం మాట్లాడు తున్నారో అర్థంకానీపరిస్థితి నెలకొంటుదన్నారు. ఎటువంటి ప్రణాళికలు లేకుండానే కూల్చివేతలు చేయడంఏంటని ప్రశ్నిం చారు. మాజీ మంత్రి రాజకీయాల్లోకి వచ్చినప్పుడు అసలు నువ్వుఏస్థాయిలో ఉన్నవో ఆలోచించుకోవాలని అన్నారు.మరోసరి ఇలాంటి ఆరోపణలు చేయడం మానుకోవాలని వారు సూచించారు. గత ప్రభుత్వంలో వచ్చిన200 కోట్ల నిధులతో ప్రారంభించిన అభివృద్ధిపనులు తప్పా ఇప్పటి ఎమ్మెల్యే చేసింది ఏమిలేదని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో 30 సంవత్సరాలతర్వాత కాంగ్రెస్,పార్టీ ఎమ్మెల్యే కావడంతో,ఆ సంతోషంలోకాంగ్రెస్ నాయకులు మదమెక్కినమాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. రామగుండం కార్పొరేషన్,లో అభివృద్ధి జరిగేటప్పుడు కౌన్సిల్ లోఅందుకుసంబంధించిన చర్చగాని,మాస్టర్ ప్లాన్ ఏమిటనేది చర్చించాల్సిన అవసరం ఉందా లేదా అని కాంగ్రెస్, కార్పొరేటర్లు ప్రశ్నించారు.అది అడిగిన,బి ఆర్ ఎస్, కార్పొరేటర్లపై,మాజీ ప్రజా ప్రతినిధులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం అవివేకమని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు కూల్చడం తప్పా ఇప్పటివరకు చేసిన అభివృద్ధి అంటే మాట్లాడండి తప్పా, మాజీ మంత్రి, మాజీ ప్రజా ప్రతినిధుల పట్ల అమర్యాదగా మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు.

ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా వెళుతున్న కాంగ్రెస్, ప్రభుత్వానికి రానున్న, మున్సిపల్,స్థానికఎన్నికల్లో పరాభవం తప్పదని హెచ్చరించారు.

ఈ విలేఖరుల సమావేశంలో అంతర్గం, మాజీ జెడ్పీటీసీ, ఆమూల నారాయణ,బిఆర్ఎస్, కార్పొరేటర్లు, నాయకులు కల్వచర్ల కృష్ణవేణీ,గాదం విజయ,బాదే అంజలి,గోపూ ఐలయ్య యాదవ్,అచ్చే వేణు,మెతుకు దేవరాజు,నూతి తిరుపతి, తోకల రమేష్, ముద్దసాని సంధ్యారెడ్డి,సమ్మెట స్వప్న,అల్లం నారాయణ, సట్టు శ్రీనివాస్, తిమోతి,ఆవునూరీ వెంకటేష్,ఇరుగురాళ్ల శ్రావణ్,గడ్డం నారాయణ,మౌనిక,కిరణ్ జీ,చింటూ పాల్గొన్నారు.




### డిసెంబర్1న మాలల సింహ గర్జనను

# విజయవంతం చేయండి

**విలేకరులతో మాల సంఘం నాయకులు గుమ్మడి కుమారస్వామి**

**గోదావరిఖని, నవంబర్ 22, వెలుతురు:** హైదారాబాద్,జింఖానాగ్రౌండ్,వేదికగా డిసెంబర్ 1 న జరుగనున్న, మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాల సంఘం నాయకులు గుమ్మడి కుమారస్వామి, బద్ధం డానియల్ పిలుపు నిచ్చారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రిజర్వేషన్లు మాలలు ఎక్కువగా పొందుతున్నారని, మాదిగలు నష్టపోతున్నారని చెబుతూ మందకృష్ణ మాదిగ ప్రచారంచేస్తూ వస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పంచిన భూముల్లో ఎక్కువ భాగం మాదిగలకే చెందిందని,దళిత బంధుకూడా మాదిగ లే పొందారని తెలిపారు. దళితులు అందరూ సమానత్వంతో రిజర్వేషన్లు పొందాలని అంబేద్కర్,కోరుకున్నారని,రిజర్వేషన్ల కోసం దళితులు కొట్లాడు కోవడం మంచిది కాదని,మాలలు, మాదిగలు కొట్లడుకోవడం మంచిది కాదన్నారు.ఇక చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ పై కొందరు మాదిగ సోదరులు అసభ్య పదజాలంతో విమర్శలు చేస్తున్నారని, విమర్శచేయడం తప్పుకాదని అది సంస్కారవంతంగా ఉండాలని హితవు పలికారు.మాదిగలకు ఒక కులవృత్తిఅంటూ ఉందని, మాలలకు ఎలాంటి కులవృత్తి కూడాలేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధ్యం కానిదని,అందుకోసం మనం కొట్లాడుకోవడం వ్యర్థమన్నారు. దళితులమంతా ఒక్కటేనని కలిసుందామని, అవసరమైతే కుల గణన ప్రకారం వాటాను నిర్ణయిస్తే మంచిదని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో మాల సంఘం నాయకులు నల్లాల కనకరాజు, దశరథం,రొడ్డ శ్రీనివాస్, మద్దెల శ్రీనివాస్,మాలెం మధు,సంబోధి సుశీల, ఆరె దేవకరుణ,దేవి లక్ష్మినర్సయ్య, శ్రీహరి,నాగరాజు, జక్కుల.నారాయణ,పిట్టల వేంకటి,ఎరుకల లింగమూర్తి, కత్తెరమల్ల రమేష్,కారం వినయ్,దేవ వెంకటేశం పాల్గొన్నారు.






### కార్మికుల హక్కుల సాధన ధ్యేయంగా

# సమ్మెకు దిగుతాం

**కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశిక హరి**

**గోదావరిఖని, నవంబర్ 22, వెలుతురు:** కార్మిక హక్కుల సాధనే ధ్యేయంగా అనరమైతే నిరవధిక సమ్మెకు దిగుతామని కేశోరాం కాంట్రాక్టుకార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరి,తెలిపారు. బసంత్ నగర్, కేశోరాం సిమెంట్,ఫ్యాక్టరీలో కాంట్రాక్ట్ కార్మికులకు బోనసులు చెల్లించాలని,కౌశిక హరి, యజమాన్యాన్ని కోరగా మొండి వైఖరి అవలంబించడంతో మొదటటూల్,డౌన్ సమ్మెకు పిలుపునిచ్చారు. మూడు రోజుల టూల్ డౌన్,సమ్మె తర్వాత కూడా యాజమాన్యం వైఖరి మారకపోవడంతో శుక్రవారం,ఫ్యాక్టరీ గేటుముందు కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఇలాగే యాజమాన్యం స్పందించకపోతే సోమవారం నుండి నిరవధిక సమ్మె చేపడతామని వారన్నారు.

ఈ సమ్మెకు పోలీసులు, అధికారులు,రాజకీయ వర్గాలు సహకరించాలని వారు కోరారు.



## కుల గణన డెడికేటెడ్ కమీషన్‌కు నివేదికను ఇవ్వనున్న తెలంగాణ జాగృతి

- కవిత ఆధ్వర్యంలో జరిగిన జాగృతి సమావేశం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 22:
జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో శుక్ర వారం తెలంగాణ జాగృతి నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవిత మాట్లాడుతూ త్వరలో కులగణన డెడికేటెడ్ కమిషన్‌కు నివేదిక అందించనున్నట్లుగా ఆమె వెల్లడించారు.తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర కుల గణన సర్వే పై సమీక్ష సమావేశం ను నిర్వహించిన జాగృతి నాయకులు వాటిలోని తప్పు ఒప్పులను పరిశీలించి నివేదిక సమర్పించాలని కవిత జాగృతి నాయకులను కోరారు, ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ జాగృతి నాయకులు పాల్గొన్నారు.

## రైతుల భూముల్లో ఫార్మాసిటీ ఏర్పాటు వద్దు

### సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



హైదరాబాద్,నవంబర్22(వెలుతురు న్యూస్): రైతుల పంటలు పండించే భూముల్లో ఫార్మాసిటీ ఏర్పాటు చేయడాన్ని సీపీఐ వ్యతిరేకిస్తుంది. గిరిజనుల భూములు వారికే ప్రభుత్వం అప్పగించి ఫార్మాసిటీని జనావాసాలు లేని చోట ఏర్పాటు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లాకేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మంద పవన్‌తో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. లగచర్ల ఫార్మాసిటీని ఫోర్త్ సిటీగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రూ.2 లక్షల పైన పంట రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని, వీటిపై ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలని పార్టీ క్యాడర్‌కు ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఏం చేసిందని, మరో నాలుగేండ్లలో ఏమి చేస్తారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ వందేళ్ల ఉత్సవాలను రాష్ట్రంలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. సమావేశంలో గడప మల్లేశ్, దయానంద్,జనార్దన్, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ జిల్లాలో విషాదం..

### పురుగుల మందు తాగి పత్తి రైతు ఆత్మహత్య

కుమ్రంభీం ఆసిఫాబాద్,నవంబర్22(వెలుతురు న్యూస్): కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పత్తి పంట దిగుబడి రాక.. ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. జైనూర్ ఎస్ఐ సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామానికి చెందిన రైతు డక్రే రాందాస్ తనకున్న రెండు ఎకరాల్లో పత్తి సాగు చేశాడు. పత్తి పంట సరిగ్గా పండక పోవడంతో మనస్థాపం చెంది గురువారం సాయంత్రం గ్రామ శివారులోని రోడ్డు పక్కన పురుగు మందు తాగి స్పృహ కోల్పోయి పడి ఉండడంతో అతని భార్య శకుంతలతొ పాటు ఆమె మరిది దేవిదాస్ మరియు అల్లుడు కలసి రాందాస్ ను వెంటనే ఉట్నూరు హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో శుక్రవారం మృతుడి భార్య శకుంతల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## మహారాష్ట్రలో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే

### ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు తప్పవుతాయి

### కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

కర్ణాటక,నవంబర్22(వెలుతురు న్యూస్): మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భాగస్వామిగా ఉన్న కూటమిలే విజయం సాధిస్తాయని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. రెండు రాష్ట్రాల్లో బీజేపీ కూటమిలే విజయం సాధిస్తాయంటూ ఎగ్జిట్ పోల్స్ వేసిన అంచనాలు



తప్పవుతాయని డీకే చెప్పారు.ఉత్తర కన్నడ జిల్లాలోని మురుడేశ్వర దేవాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడిన శివకుమార్.. 'తప్పకుండా మేమే గెలుస్తాం. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారవుతాయి' అని అన్నారు. తాను మహారాష్ట్రలో ప్రచారం నిర్వహించానని, అక్కడి జనాధరణను చూస్తే తప్పకుండా గెలుస్తామనే నమ్మకం కలిగిందని డీకే చెప్పారు.ఇదిలావుంటే మహారాష్ట్రలో స్వల్ప తేడాతో కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్న ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమే విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. తాను మహారాష్ట్రకు వెళ్లానని, పలువురు నేతలతో మాట్లాడానని, పరిస్థితి ప్రతిపక్ష కూటమికే అనుకూలంగా ఉందని చెప్పారు.

## చత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

### పది మంది నక్సల్స్ హతం

సుక్మా,నవంబర్22(వెలుతురు న్యూస్):చత్తీస్‌ఘడ్ లోని సుక్మాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పది మంది నక్సల్స్ హతం అయ్యారు. బెజ్జి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు జరిగినట్లు బస్తర్ రేంజ్ ఐజీ పీ సుందర్‌రాజ్ తెలిపారు. అయితే నక్సలైట్లను మట్టుపెట్టిన తర్వాత డిస్ట్రిక్ రిజర్వ్ గార్డులు సంబరాలు చేసుకున్నారు. నక్సల్స్‌ను హతమార్చిన ఆనందంలో చిందేశారు. గన్నులు పట్టుకుని .. గుంపులుగా డ్యాన్స్ చేశారు. గిరిజన తెగల స్టయిల్‌లో నృత్యం చేశారు. కొరాజ్‌గూడ, దంతేస్పురం, నాగారం, బందార్పదార్ గ్రామాల్లోని అటవీ ప్రాంతాల్లో కొంటా, కిస్టారం ఏరియా కమిటీ నక్సల్స్ సంచరిస్తున్నట్లు సమాచారం రావడంతో.. ఉదయం ప్రత్యేక దళాలు ఆపరేషన్ చేపట్టాయి. ఆ ప్రాంతం నుంచి 10 మంది నక్సలైట్ల మృతదేహాలను రికవరీ చేసినట్లు ఐసీ సుందర్‌రాజ్ తెలిపారు. నక్సల్స్ నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇన్సాస్ రైఫిళ్లు, ఏకే-47, ఎస్ఎల్ఆర్ గన్లను కూడా సీజ్ చేశారు.జిల్లా రిజర్వ్ గార్డులతో పాటు సీఆర్పీఎఫ్ దళాలు కూడా కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి.





## పండుగ వాతావరణంలో ప్రజాపాలన విజయోత్సవాలు : ఉప ముఖ్యమంత్రి భట్టి

- సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం
- పాల్గొన్న మంత్రులు ఉత్తమ్,శ్రీనివాస్ రెడ్డి,సీతక్కలు ప్రభుత్వ సలహాదారులు కె.కె మరియు నరేందర్ రెడ్డిలు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 22:
పండుగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాల నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు, రాష్ట్ర సచివాలయంలో ప్రజా పాలన విజయోత్సవ సంబురాలపై క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం శుక్ర వారం ఉప ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగింది.

ఈనెల 30న మహబూబ్ నగర్‌లో రైతు దినోత్సవం సభను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ సభ విజయవంతం కావడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.

అలాగే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు,ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గడప గడపకు చేరేలా విస్తృత ప్రచారం కార్యక్రమాలు చేయాలని విక్రమార్క సూచించారు.ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ధనసారి సీతక్క , ప్రభుత్వ సలహాదారులు,కే. కేశవరావు .వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మరియు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## పాలి క్లినిక్‌లను తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి రఘునాథ స్వామి

వెలుతురు, మేడ్చల్ మల్కాజ్ గిరి, నవంబర్ 22:
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ టి. రఘునాథస్వామి మరియు కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య %ద% ఆరోగ్య అధికారి డాక్టర్ సత్యవతి,



క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ జిల్లా ప్రోగ్రాం అధికారిణి డా గీత ప్రసాద్ పి శ్రీనివాస్ సిబ్బంది తో కలసి నమోదుకాని పాలీ క్లినిక్‌ను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. M/s సత్యం




హియరింగ్ క్లినిక్, నాగోల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తనిఖీలో M/s సత్యం హియరింగ్ క్లినిక్‌ని నిర్వహిస్తున్న హన్మీ రెడ్డి అర్హతలు లేనివాడు క్లినిక్‌ను నడుపుతున్నట్లు గుర్తించారు, అదనంగా, వైద్య పరిక రాల, ఆంటిబయోటిక్ మందులు తనిఖీ సమయంలో దొరికాయి, అతను సరైన అర్హతా లేకుండా, చట్టవిరుద్ధంగా చికిత్స నడుపు తున్నట్టు స్పష్టమైంది. అతను ఎలాంటి అనుమతి లేకుండా క్లినిక్‌ను నడుపుతున్నాడు అతను వైద్య నిపుణుడిగా మెడిసిన్ అభ్యసిస్తున్నాడు, ఇది అల్లోపతి చట్టం 2010 ఉల్లంఘన యాజమాన్యం అర్హత కలిగిన వైద్యులు మరియు సిబ్బంది లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఆసుపత్రిని నడుపుతోంది.

ఇది ప్రజలకు నష్టం కలిగిస్తుంది అని తెలిపారు, ఈ క్లినిక్‌లు చట్టవిరుద్ధంగా అర్హత కలిగిన వైద్యులచే నమోదు లేకుండా చిన్న శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నాయి, అనుమతి లేకుండా వైద్య నిపుణులుగా ప్రాక్టీస్ చేసి ప్రచారం చేసుకుంటున్నారని కూడా గమనించారు. దీంతో డీఎంహెచ్ఓ-అధికారుల బృందం సమక్షంలో ప్రజా రోగ్యానికి శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొనిపై క్లినిక్లను సీజ్ చేయడం జరిగింది మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో నిబంధనలు ఉల్లంఘించిన ఏ ఆసుపత్రిగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## రేవంత్ రెడ్డి తలకాయ లేని ముఖ్యమంత్రి

### అబద్దాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటైనది

### గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాయి

### తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్, రేవంత్ క్షమాపణ చెప్పాలి

### మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలంటున్న రైతులు

### రైతులందరూ కళ్ళల్లో నీళ్లు పెట్టుకుని బాధపడుతున్నారు

### మార్పు మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ

### ఏం మార్పు వచ్చింది? .. అన్ని పథకాలు బంద్

### మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,నవంబర్22(వెలుతురు న్యూస్):
హైదరాబాద్‌కు మూడు దిక్కుల సముద్రం ఉందని చెప్పిన తలకాయ లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడడం.. అబద్దాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటు అయిపోయిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాసి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి. కరోనా కష్టకాలంలో కూడా మంత్రుల ఎమ్మెల్యేల జీతాలు బందు పెట్టి రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. రూ. 15000 రైతుబంధు ఇస్తామని చెప్పి ఉన్న రూ. 10000 కూడా ఎగ్గొట్టిండు రేవంత్ రెడ్డి. ఇది ఏంటి అని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం. ప్రతిపక్షాల గొంతు నొక్కడం వంటివి చేస్తున్నాడు. ఇగురం లేనోడు వ్యవసాయం చేస్తే వడ్లు వాగులో గడ్డి గాళ్ళలో కొట్టుకుపోయింది అంట. ఈ రేవంత్ రెడ్డి పాలన ఇట్లనే ఉన్నది. అందుకే నువ్వు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అదానీ గురించి ఢిల్లీ కాంగ్రెస్ ఒక మాట గల్లీ కాంగ్రెస్ ఒక్క మాట.రాహుల్ గాంధీ ఏమో అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాడు. అదానీ నుండి రూ. 100 కోట్ల చెక్కు తీసుకున్న రేవంత్ రెడ్డిని ఏం చేయాలో రాహుల్ గాంధీ చెప్పాలి. అంతర్గత ఒప్పందాలతో కాంగ్రెస్ పార్టీ డ్రామాలు చేస్తున్నది. కేసీఆర్ ఉన్నప్పుడు అదానీ అనేవాడు తెలంగాణకు రాగలిగాడా? ఒక రూపాయి అయినా తెలంగాణలో పెట్టుబడి పెట్టగలిగాడా? అవినీతి ఆరోపణలతో అమెరికాలో అదానీని అరెస్టు చేయాలని చూస్తున్నారు. అలాంటి అదానీతో లోపాయికారీ ఒప్పందం చేసుకుంది రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఖమ్మం మార్కెట్ యార్డులో వెళ్ళినప్పుడు రైతులందరూ కళ్ళల్లో నీళ్లు పెట్టుకుని బాధపడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. మళ్లీ కేసీఆర్ సార్ ప్రభుత్వమే రావాలి అని ఖమ్మం రైతులు చెప్తున్నారని ఆయన పేర్కొన్నారు. మార్పు



మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ. ఏం మార్పు వచ్చింది? రైతుబంధు, బతుకమ్మ చీరలు, గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్, దళిత బంధు, గొర్రె పిల్లల పంపిణీ, బీసీ బంధు.. ఇలా అన్నీ బంద్ అయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటి హామీ మహిళలకు రూ. 2500 ఇస్తామని గ్యారెంటీ ఇచ్చారు. భట్టి విక్రమార్క ఇంటింటికి బాండ్ పేపర్ మీద రాసి హామీ ఇచ్చాడు. ఒక్కొక్క మహిళకు రూ. 27500 కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది ఈ 11 నెలల్లో. మహిళల ఓట్లు దండుకొని మోసం చేశారు. కల్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అని మోసం చేశారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా అమలు చేశారు. కళ్యాణ లక్ష్మి ఎన్నికల్లో హామీ ఇవ్వ కుండా అమలు చేసి చూపించాడు కేసీఆర్. లక్ష రూపాయలు ఆడబిడ్డ పెళ్లికి అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. గత 11 నెలల్లో తెలంగాణలో 6 లక్షల పెళ్లిళ్లు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఆరు లక్షల తులాల బంగారం బాకీ పడింది. బస్సు తప్ప అంత తుస్సే. బస్సు సర్వీసులు తగ్గించి ఆడబిడ్డలను ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని దేవుని మీద ఒట్టు పెట్టి మోసం చేసిండు రేవంత్ రెడ్డి. ఏ ముఖ్యమంత్రి అయినా దేవుడి మీద ఒట్టు పెట్టి మాట తప్పుతారా? పాలకులు పాపం చేస్తే ప్రజలకు నష్టం జరుగుతుందని అయ్యగారు చెప్తే నేను దేవాలయాలకు వెళ్ళాను. రేవంత్ రెడ్డి పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తానని ఒట్టు పెట్టి మోసం చేశాడని పాపపరిహారం చేశాను.

అయితే తిట్లు లేదంటే దేవుని మీద ఓట్లు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఒక రైతుకైనా సన్నరకం వడ్లకు బోనస్ వచ్చిందా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అడిగారు. సకాలంలో మిల్లులు అనుసంధానం చేయకపోవడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, గన్నీ బ్యాగులు ఇవ్వకపోవడం వల్ల ధాన్యం దళారుల పాలైందని హరీశ్‌రావు తెలిపారు. శంకర్, రమాదేవి అనే రైతులు 8 ఎకరాల్లో పత్తి పండిస్తే, కనీసం 5 క్వింటాళ్ల పంట కూడా రాలేదని, వచ్చిన దానికి కూడా మద్దతు ధర ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2021లో రూ.11,000కు పత్తి కొనుగోలు చేయడం జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు సగానికి సగం పత్తి ధర పడిపోయింది? ఇది దళారుల దోపిడీ వల్లే. రూ.7,520 మద్దతు ధరను పత్తి రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.రైతులకు కనీసం రూ.500 బోనస్ ఇవ్వాలని కూడా డిమాండ్ చేస్తున్నాం. దళారులు రూ.6,500కు పత్తి కొనుగోలు చేసి, సీసీఐ కేంద్రాలకు రూ.7,500కు అమ్ముతున్నారు. మిర్చి రైతులను కూడా ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసింది. గత సంవత్సరం రూ.23,000 మద్దతు ధర వస్తే, ఈసారి రూ.13,000 కూడా రావడం లేదు. మాయమాటలు చెప్పి రైతులను నట్టేట ముంచడం మంచిది కాదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు. రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు. రూ.15,000 రైతు భరోసాను ఇవ్వమని మోసం చేశారు. రూ.15,000 కౌలు రైతులకు ఇస్తామని మోసం చేశారు. రూ.12,000 రైతు కూలీలకు ఇస్తామని మోసం చేశారు. రూ.500 బోనస్ ఇస్తామని కూడా మోసం చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా, ప్రజా సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో లేరు. ఒకరిపై ఒకరు పైచేయి కోసం పాకులాడడమే తప్ప, ప్రజా సమస్యల కోసం పనిచేయడం లేదు. 4 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరగం వడ్లు ఖమ్మం జిల్లాలో పండితే, ఇప్పటివరకు 19 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని హరీశ్‌రావు తెలిపారు.ముఖ్యమంత్రి మద్యం అమ్మకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు, కానీ పత్తి వరి కొనుగోళ్లపై సమీక్ష చేయడం లేదు. మద్దతు ధరకు ధాన్యం కొనకపోతే, ఎవరికి మెమోలు జారీ చేయడం లేదు. తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా చేయాలని ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారేమో.

ఈరోజు పత్తి రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా అన్ని రకాల పంటలకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. పత్తిని రూ.7,500కు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు తెలిపారు.

## జాతీయ అవార్డును అందుకున్న రాష్ట్ర మత్స్య శాఖ

( రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 22:
2024 సంవత్సరానికి ఉత్తమ అంతర్గత మత్స్యకారుల జాతీయ అవార్డును తెలంగాణ రాష్ట్రం అందుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అభినందించారు.

మత్స్య పరిశ్రమల అభివృద్ధికి, చేపట్టిన వినూత్న కార్యక్రమాలకు గుర్తింపుగా ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా అందించే అవార్డు తెలంగాణ రాష్ట్రానికి దక్కింది.కేంద్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతుల మీదుగా జాతీయ అవార్డును తెలంగాణ అధికారులు అందుకున్నారు.

మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, ఆ శాఖ డైరెక్టర్ శ్రీమతి ప్రియాంక ఆల సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి కి ఈఅవార్డును అందించారు. తెలంగాణ మత్స్య శాఖ దేశంలోనే అగ్రగామిగా నిలవడంపై ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వారిని ఈ సందర్భంగా అభినందించారు.



GeneralNEWS
జనరల్ న్యూస్
శనివారం
23, నవంబర్ 2024





# ఆనందయోగ మార్గమిదే



**భౌతికమైన సంపద ఎంత ఉన్నా అది ప్రాపంచిక సౌఖ్యాలు ఇవ్వగలదు. కానీ ఆనందాన్ని ఇవ్వలేదు. మన అంతరంగంలో జ్ఞానం పీఠం వేసుకొనే దాకా శాంతి లభించదు. ప్రకృతిని జయించానని విర్రవీగుతున్న మానవుడు తన భావోద్వేగాల మీద నియంత్రణ సాధించలేకపోతున్నాడు. వ్యక్తిగత జీవితంలోను, ఇతరులతో కలిసి నివసించే సహజీవనంలోను, ఉద్యోగ వ్యాపారాల్లోను తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నాడు. వీటన్నింటికీ విరుగుడు ధ్యాన, జ్ఞాన మార్గాలే!**

జీవితం ఒక ఆనంద సీమ అని అందరం అనుకుంటూ ఉంటాం. కానీ, చాలా మంది జీవితం ఎందుకంత నిర్లిప్తంగా ఉంటోంది? ఎందుకంటే మన జీవితంలో దేనికి స్థిరత్వం లేదు. ఏదీ శాశ్వతం కాదు. అయితే పరిణామక్రమంలో పరిణితి ఒక ప్రక్రియ. నిరంతరం చైతన్య శీలంగా ఉండటమే ఈ ప్రక్రియకున్న ఏకైక మార్గం. వ్యక్తుల అంతరంగాలు అనునిత్యం కొత్తదనాన్ని సంతరించుకోవాలి. అప్పుడే అవతలి వ్యక్తుల్లోని భిన్నత్వాన్ని, వ్యతిరేక తత్వాన్ని కూడా జీర్ణించుకోగలుగుతారు. కానీ ఆధునిక ప్రపంచంలో ఇది జరగడం లేదు. కొత్తదనాన్ని సంతరించుకోని వారిలో స్వార్థం పెరుగుతూ వెళ్తుంది. సర్వ అశాంతులకూ, సమస్త సంఘర్షణలకూ అదే కారణమవుతుంది. స్వార్థశక్తులకు, మార్పునకు మధ్య జరిగే ఘర్షణ వల్లే అశాంతి ఏర్పడుతుందంటాడు బుద్ధుడు.

### తోటలో పువ్వుల్లా...

ప్రపంచంలో అందరూ ఒకరితో మరొకరికి సంబంధం లేకుండా బతకగలిగితే ఇన్ని సమస్యలు ఉండవు. ఎవరి అభిప్రాయాలు వారివి. కానీ ఒక సంఘంలో నివసిస్తున్నప్పుడు సహజీవనం అనివార్యమవుతుంది. ఇతరుల దృక్పథాల్ని, అభిప్రాయాల్ని గౌరవించాల్సి వస్తుంది. పరమ విరుద్ధమైన ఆలోచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి వస్తుంది. సాధారణంగా మనతో ఏకీభవించేవారితో కలవటానికే మనం ఇష్టపడతాం. కానీ దాని వల్ల వృద్ధి ఉండదు. అభిప్రాయాల మధ్య ఘర్షణ, ఆలోచనలలో రాపిడీ ఉన్నప్పుడే ఎదుగుదల సాధ్యమవుతుంది. ఇతరుల వాదనలో ఉన్న సత్యాన్ని గ్రహించి, దానిని ఆచరించగలిగితే కొత్త మార్గాలు మన కళ్ల ముందు గోచరమవుతాయి. ఇతరులతో స్నేహంగా ఉండడం అంటే ప్రకృతితో స్నేహంగా, ఉండడమే. శరీరం కాలిపోయేంతటి ఎండలోనూ మనం జీవిస్తాం. దానికి పరమ విరుద్ధంగా ఉండే చలిలోనూ జీవిస్తాం. నిలువెల్లా తడిపి ముద్దచేసే వర్షంలోనూ జీవిస్తాం. వాటిలో మనం దేన్నీ ద్వేషించం. పరమ విభిన్నమైన వాతావరణ పరిస్థితుల్లో జీవించడానికి మనం సిద్ధమైనట్లే విభిన్నమైన వ్యక్తుల మధ్య జీవించడానికి కూడా మనం సిద్ధంగా ఉండాలి. మనం మన శత్రువుల్ని ప్రేమించగలంతటి ఉన్నతులం కాకపోవచ్చు. కానీ, మన ఆరోగ్యం , మన సంతోషం కోసమైనా కనీసం వారిని మన్నించి మరిచిపోవాలి. సాధారణంగా అందరికీ వైరుధ్యం అంటే ఒక వ్యతిరేకత ఉంటుంది. దాని నుంచి దూరంగా జరిగిపోవటానికి ప్రయత్నిస్తారు. కానీ దానిని అర్థం చేసుకుంటే గొప్ప సత్యాలు తెలుస్తాయి.

### దాంపత్యంలో....

పెళ్లిల్లు స్వర్గంలో నిర్ణయిస్తారు అంటారు. కానీ దాంపత్యం సరిగ్గా లేకపోతే ఆ జీవితాలు నరకకూపాలవుతాయి. దంపతుల హృదయాలలో కేవలం స్వార్థం మాత్రమే ఉంటే ఆ బంధం ఎంతో కాలం నిలబడదు. అడుగడుగునా తలెత్తే వైరుధ్యాలను అర్థం చేసుకొని, అసూయ, ఆగ్రహం, అనుమానం వంటి మానసిక స్థితులకు అతీతంగా ఉండటానికి సహనం కావాలి. ఔన్నత్యం మనిషిని దేవుడిగా మారుస్తుంది. హీనత్వం మనిషిని నిర్వీర్యం చేస్తుంది. ఇక్కడ మనం దేవతలంటే ఎవరో కూడా తెలుసుకోవాలి. దేవతలంటే సకల సద్గుణ సంపన్నులు అని కాదు.

ప్రపంచంలో ఎవరూ పరిపూర్ణులు కాదన్న సత్యాన్ని గుర్తించి వ్యవహరించే వారని అర్థం. ఇలాంటి ఔనత్యాన్ని కలిగినప్పుడు దాంపత్యం సజావుగా సాగిపోతుంది.

### మూలాలు పెకిలిస్తేనే...

అవగాహన, సహనం ఈ రెండు గుణాలతో వైరుధ్యాలను అధిగమించవచ్చు. ఇది సాధ్యం కానప్పుడు అశాంతి ప్రబలుతుంది. ప్రస్తుతం మనం అలాంటి పరిస్థితుల్లో ఉన్నాం. మునుపెన్నడూ లేనంతగా మనం శాంతి కోసం వెతుకుతున్నాం. ఇప్పుడు ఏర్పడిన అంశాంతి అంతా భౌతిక సంపద కోసం వెంపర్లాటం వల్ల వచ్చేదే. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో ప్రగతి సాధించిన అగ్ర రాజ్యాలు కూడా ఈ సమస్యతోనే బాధపడుతున్నాయి. భౌతికమైన పురోగతి మనిషిని సంతోషపెట్టలేదనే సత్యాన్ని మానవాళి విస్మరించింది. దానికి మూల్యం చెల్లిస్తోంది. జ్ఞానం దాని వల్ల సంక్రమించే నీతి, ఉదాత్తత, ఇవి మాత్రమే శాశ్వతమైనవని గ్రహించిన రోజు శాశ్వతంగా శాంతి ఏర్పడుతుంది. ఆ శాంతి సాధనకు పునాదిగా నిలిచే జ్ఞానాన్ని సముపార్జించటానికి ధ్యానం తోడ్పడుతుంది.

మన దేశంలో సుప్రసిద్ధ బౌద్ధ గురువుల్లో వెన్ దీపాంకర ఒకరు. ఆయన ఒక సారి టిబెట్‌లో దమ్మ తత్వం మీద ప్రసంగించటానికి వెళ్లారు. ఆయన తనతో పాటుగా ఒక వంట మనిషిని కూడా తీసుకువెళ్లాడు. ఆ వంట మనిషికి వంట సరిగ్గా రాదు. పైగా పేచీకోరు. అది గమనించిన కొందరు భక్తులు 'మీరు ఎందుకు ఆ వంట మనిషిని భరిస్తున్నారు? అతనిని వెనక్కి పంపేయండి. మీ అవసరాలు మేం చూసుకుంటాం' అని దీపాంకర వద్దకు వచ్చి ప్రశ్నించారు. అప్పుడు దీపాంకరుడు " అతన్ని నేను ఒక నౌకరుగా చూడటం లేదు. ఒక గురువుగా భావిస్తున్నాను. అతని అసమర్థత, పేచీకోరుతనం నాకు ప్రతి రోజూ పాఠాలు నేర్పుతూ ఉంటాయి. నాలో సహనాన్ని, నిబ్బరాన్ని పెంచుతూ ఉంటాయి.." అని సమాధానమిచ్చాడు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవటంలోనే మనిషి అసలైన సమర్థత దాగి ఉంటుంది.

---

# వృద్ధులకు ఆరోగ్య నియమాలు అవసరం



**పిండి పదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వు పదార్థాలు, ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు రోగ నిరోధక శక్తికి కావలసిన విటమిన్లను, శరీర పోషణకు కావలసిన పదార్థాలను కలిగిన పదార్థాలే కాకుండా శరీరానికి నూతనోత్సాహాన్నిచ్చే కాఫీ, టీ లాంటివి కూడా ఆహార పదార్థాల జాబితాలోకే వస్తాయి. ఈ విషయంలో వృద్ధులకు మరింత అవగాహన అవసరం అంటున్నారు వైద్యులు..**

పండ్లు, కూరగాయలు, గింజలు, పప్పులు, కందమూలాలు, సుగంధ ద్రవ్యాలు మనకు ప్రకృతి ప్రసాదం. అన్నంతో కూడా ప్రకృతి సిద్ధమైన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలను ఆహారంగా తీసుకుంటేనే శరీరానికి కావలసిన అన్ని రకాల పోషకాలు అందుతాయి. వయసు పైబడిన తరువాత అనేక కారణాలరీత్యా ఆహార విషయాల్లోనూ కొన్ని నియమాలు పాటించక తప్పదు. వృద్ధులకు విటమిన్‌డి, కాల్షియం, విటమిన్ బి12, పీచు, పొటా షియం వంటి పోషకాల అవసరం ఎక్కువ. అందుకే వాటికి సంబంధించిన అవగాహన ఉంటే ఆ ఆహారాన్ని తీసుకునే వీలుంటుంది.

వయసు పైబడినవాళ్లు ఎప్పుడూ తక్కువ కొవ్వు ఉండే పాల పదార్థాలు, ఆకు కూరలు, చేపలు తగినంతగా తీసుకోవటం ద్వారా విటమిన్‌డి, కాల్షియం పొందవచ్చు. ఇవి ఎముక పుష్టికి దోహదం చేస్తాయి.

చేపలు, సముద్ర ఆహారం, తేలికైన మాంసం నుంచి విటమిన్‌బి12 అందుతుంది.

సాధారణంగా వృద్ధాప్యంలో తప్పనిసరిగా వేధించే సమస్య మలబద్ధకం. రోజువారీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, ముడి బియ్యం లేదా దంపుడు బియ్యం వంటి పొట్టు తీయని ధాన్యం ఎక్కువగా తీసుకుంటే ఆ బాధ నుంచి తేలిగ్గా బయటపడొచ్చు. ఎందుకంటే వీటన్నింటిలోనూ పీచు అధికంగా ఉంటుంది.

పండ్లు, కూరగాయలు, తక్కువ కొవ్వు ఉన్న పాల పదార్థాలలో వృద్ధులకు అవసరమైన పొటాషియం కూడా ఉంటుంది.

అందరిలాగే వృద్ధులు కూడా నూనె పదార్థాలు, వేపుళ్లు తగ్గించడం మంచిది. ముఖ్యంగా నెయ్యి, డాల్డా వంటి సంతృప్త కొవ్వులు తగ్గించి పొద్దు తిరుగుడు నూనె వంటివి మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది.

# వానాకాలంలో పిల్లలు జాగ్రత్త..!

- ఇపుడిపుడే వర్షాలు ప్రారంభమవుతున్నాయి. వర్షం వస్తే పచ్చదనం పలకరిస్తుంది.. వాతావరణం చల్లబడుతుంది. అయితే ఈ వర్షంతో పాటు రకరకాల వ్యాధులు కూడా పలకరిస్తాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు ఉండే తల్లిదండ్రులు మరీ జాగ్రత్తగా ఉండాలి. వానచినుకుల్లో చిందులేయాలని పిల్లలు తెగ ఆరాటపడతారు. వానలో తడిస్తే మాత్రం జలుబు.. దానివెంటే దగ్గు, జ్వరం వస్తుంది. ముఖ్యంగా వర్షాకాలంలోనే పిల్లలకి వ్యాధులు అతి సులువుగా వ్యాపిస్తాయి. అందుకే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి.
- వర్షాకాలం అంటే ఇల్లయినా, పరిసరాలైనా సరే చిత్తడితో కూడుకుని ఉంటాయి. ముందుగా వర్షం నీళ్లు ఇంటిచుట్టూ ఎక్కడైనా ఉండే వాటిని తేసేయాలి. అలాగే ఉంచితే మాత్రం ఈగలు, దోమలకి స్వాగతం పలికినట్లే. తద్వారా పిల్లలకి సులువుగా కలరా, మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వచ్చే అవకాశముంది. అంతేనా అలర్జీలు, ఇన్‌ఫెక్షన్‌లు పిల్లల్ని త్వరగా అటాక్ చేసేది వర్షాకాలంలోనే.



- తడి బట్టలను, తడి టవల్స్‌ను ఇంట్లో ఉంచితే బాక్టీరియా, ఫంగస్ అభివృద్ధి చెందుతుంది. అందుకే వాటిని గాలి తగిలేట్లు ఆరేయాలి.

మృదువైన యాంటీబాక్టీరియా సోప్‌తో కనీసం రోజుకు రెండుసార్లు పిల్లలకి స్నానం చేయించాలి.

- వానాకాలంలో పిల్లలకి మలేరియా వంటి జబ్బులు వచ్చే ప్రమాదముంది. తాగే నీళ్లు కలుషితం కాకుండా చూసుకోవాలి. తాజా ఆహారాన్నే తీసుకోవాలి. వర్షాకాలంలో పిల్లల జీర్ణక్రియ తగ్గుతుంది.
- ఇంటి ఫుడ్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. ఆ ఆహారంలో అల్లం, పసుపు లాంటి యాంటీఆక్సిడెంట్స్ ఉండేట్లు చూసుకోవటం ఉత్తమం. వేడి ఆహారాన్ని మాత్రమే పిల్లలకి పెట్టాలి. పచ్చిగుడ్డు, ఫ్రూట్ సలాడ్, లస్సీ, బటర్‌మిల్క్‌లకు దూరంగా ఉంచాలి.
- ప్యూరిఫైడ్ నీళ్లు పిల్లలకి తాగించాలి. లేకుంటే నీటిని కాచి వడబోసి తాగించాలి. దీని వల్ల సాధ్యమైనంత వరకు పిల్లల జోలికి వ్యాధులు దాదాపు రావు.
- ఇంట్లోని కూలర్లు, ఫ్లవర్‌వాజ్‌లను శుభ్రంగా ఉంచాలి. ఏ.సి.లను వానాకాలం వాడకపోవటం మంచిది. ఇక పిల్లల పాదాలను శుభ్రంగా ఉంచాలి. దీంతో పాటు పిల్లల షూస్‌ని క్లీన్‌గా ఉంచాలి.
- వర్షాకాలంలో లైట్ కాటన్, లూజ్ క్లోత్స్‌ని పిల్లలకి వేయాలి. పిల్లలు బయట ఆడుకొని వచ్చాక శుభ్రపరచాలి.
- వానాకాలంలో పిల్లల గోర్లలో చేరుకున్న మట్టిని క్లీన్ చేయాలి. ఎందుకంటే పిల్లలు తరచూ వేళ్లను నోట్లో పెట్టుకోవడం వల్ల కడుపునొప్పి సమస్యలు వస్తాయి... మొత్తానికి వానాకాలం వచ్చే వ్యాధుల బారినుండి పిల్లల్ని కాపాడాలంటే ముందు జాగ్రత్తలే శరణ్యం.

---

# అమ్మాయిలూ... ఆలస్యం వద్దు

**గడియారంతో పరుగులు పెట్టందే కెరీర్‌లో దూసుకెళ్లడం కష్టమే! కానీ ఆ క్రమంలో బయొలాజికల్ క్లాక్ దెబ్బతింటుందేమో గమనించారా? మరీ ముఖ్యంగా అమ్మాయిలు ఈ విషయంలో అప్రమత్తంగా లేకపోతే... గర్భధారణ, ప్రసవ సమస్యలు తప్పవు!**

మరీ చిన్న వయసులో 14 నుంచి 18 ఏళ్లలోపు గర్భం దాల్చినా కష్టమే! 30 ఏళ్లు దాటిన తర్వాత గర్భం దాల్చినా క్లిష్టమే! పెళ్లీడుకు తగిన వయసు 20 నుంచి 25 ఏళ్లు. ఈ వయసు కంటే ముందు గర్భాశయం పూర్తిగా వికసించి ఉండదు. గర్భం దాల్చడానికి తగినట్టుగా శరీరం ఎదిగి ఉండదు. 20 నుంచి 25 ఏళ్ల వయసులో నాణ్యమైన అండాలు విడుదలవుతాయి. తద్వారా ఆరోగ్యకరమైన బిడ్డ పుట్టే వీలుంటుంది. 25 ఏళ్లు దాటినప్పటి నుంచి అండాల నాణ్యత సన్నగిల్లడం మొదలవుతుంది. కాబట్టి ఆరోగ్యకరమైన పిల్లలు కావాలని కోరుకునేవారు 30 ఏళ్లలోపే బిడ్డకు జన్మనివ్వాలి. వ్యక్తిగత కారణాలరీత్యా గర్భం దాల్చడాన్ని వాయిదా వేయాలనుకుంటే, అండాలను ఎగ్ బ్యాంక్‌లో నిల్వ చేసుకోవాలి. ఆ తరువాత అవసరమైనప్పుడు గర్భం దాల్చవచ్చు.

### ఆరోగ్యకరమైన జీవనశైలి కీలకం

వేళకు నిద్ర, ఆహారం, వ్యాయామం గర్భధారణకు ఉపకరించే అంశాలు. భార్యాభర్తల్లో ఎలాంటి శారీరక అనారోగ్యం లేకపోయినా పిల్లలు కలగకపోవడానికి కొన్ని కారణాలున్నాయి. సమతులాహారం, క్రమం తప్పని వ్యాయామం, రోజుకు 8 గంటల నిద్ర.... వీటిని అనుసరించకపోతే శరీర జీవక్రియలు క్రమం తప్పుతాయి. నెలసరి సమస్యలు తలెత్తుతాయి. అండాల విడుదల అటకెక్కుతుంది. దాంతో గర్భం దాల్చే అవకాశాలు సన్నగిల్లుతాయి. కాబట్టి వేళకు పోషకాహారం తీసుకుంటూ, కంటి నిండా నిద్రపోతూ, రోజుకి కనీసం 30 నిమిషాలపాటు వ్యాయామం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి.

### బయోలాజికల్ క్లాక్ దెబ్బతిందా?

పగటి వేళను నిద్రకు కేటాయిస్తూ, రాత్రి వేళ డెస్కులకు అతుక్కుపోయి పని చేసే ఉద్యోగినుల బయొలాజికల్ క్లాక్ అస్తవ్యస్తం అవడం సహజం. ఫలితం... నెలసరి స్రావాల్లో హెచ్చుతగ్గులు, తేదీల్లో తారుమార్లు. బయొలాజికల్ క్లాక్ పనితీరు దెబ్బతింటే శరీరంలో హార్మోన్ల విడుదలలోనూ అవకతవకలు చోటు చేసుకుంటాయి. దాంతో నెలసరి క్రమం తప్పుతుంది. దాంతో గర్భం దాల్చే అవకాశాలు తగ్గుతాయి.

గర్భం నిలవకపోవడం, పదే పదే గర్భస్రావం జరగడం నేటి యువతులు ఎదుర్కొంటున్న అతి ప్రధాన సమస్య. ఈ సమస్యను వైద్య పరిభాషలో 'ఎంబ్రియో ఎలర్జీ' అంటారు. ఈ ఎలర్జీ కలిగిన వారి శరీరం అండాన్ని రిజెక్ట్ చేస్తుంది. దాంతో గర్భం దాల్చినా నెలసరి ఆగిపోదు. అండం గర్భాశయంలో నాటుకోకపోవడం మూలంగా గర్భం దాల్చినా, నెలసరి స్రావంతో పాటు పిండం బయటకు వచ్చేస్తుంది. ఇలా జరుగుతున్న విషయం ఎవరంతటట వాళ్లు గ్రహించలేనంత సహజంగా జరిపోతూ ఉంటుంది. నెలసరి క్రమం తప్పక వస్తున్నప్పటికి, ఎటువంటి గర్భనిరోధక పద్ధతులూ పాటించకుండా ఏడాదిపాటు కాపురం చేసినా పిల్లలు కలగకపోతే వైద్యుల్ని సంప్రతించి ఎంబ్రియో ఎలర్జీ ఉందేమో నిర్ధరించుకోవాలి.



### గర్భం మధుమేహం

గర్భం దాల్చినప్పుడు మధుమేహం తలెత్తితే దాన్ని 'జెస్టేషనల్ డయాబెటిస్' అంటారు. గర్భం దాల్చే సమయానికే మధుమేహం ఉన్నా, లేకపోయినా ఈ స్థితి ఎవరికైనా తలెత్తవచ్చు. మరీ ముఖ్యంగా తల్లితండ్రులకు మధుమేహం ఉంటే, ఆ యువతులు గర్భం దాల్చినప్పుడు, జెస్టేషనల్ డయాబెటిస్‌కు గురయ్యే అవకాశాలు ఎక్కువ. ఒకసారి ఈ సమస్యకు గురయితే, ఆ మహిళలు జీవితాంతం మధుమేహంతో బాధపడవలసి ఉంటుంది. పుట్టే బిడ్డ కూడా అధిక బరువుతో పుట్టే అవకాశాలుంటాయి.

### అధిక రక్తపోటు ఉంటే?

అధిక రక్తపోటు ఉన్న మహిళలు గర్భం దాల్చినప్పుడు కచ్చితంగా రక్తపోటు పెరుగుతుంది. ఇలాంటి మహిళలు కూడా గర్భం దాల్చింది మొదలు వైద్యులను సంప్రతిస్తూ రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి. అలాగే మూత్రపిండాలు, కాలేయం పనితీరులను పరిశీలించుకుంటూ ఉండాలి. అధిక రక్తపోటు ఉండి గర్భం దాల్చిన మహిళలకు మూర్ఛ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువ. కాబట్టి వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ, అవసరమైన పరీక్షలు చేయించుకుంటూ జాగ్రత్తగా మెలగాలి.

### వరుస గర్భస్రావాలు

గర్భం దాల్చిన మూడు వారాల్లోపే కొందరికి గర్భస్రావం అయిపోతూ ఉంటుంది. ఇలాంటప్పుడు గర్భం దాల్చింది మొదలు వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ, అవసరమైన పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకుంటూ అప్రమత్తంగా ఉండాలి. థైరాయిడ్ స్రావంలో అవకతవకలు, రక్తంలో చక్కెర స్థాయులు ఎక్కువ ఉండడం, క్రోమోజోమల్ డిజార్డర్లు.... మొదలైన సమస్యలు ఉన్నాయేమో వైద్యులు పరీక్షించి తదనుగుణ చికిత్సను అందిస్తారు. 'యాంటీబాడీ సిండ్రోమ్' వల్ల కూడా అబార్షన్లు కలగవచ్చు. ఈ సమస్యలకు చికిత్సలున్నాయి. కాబట్టి వరుసగా గర్భస్రావం అవుతూ ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల్ని కలవాలి.

---

# చినుకుల్లో చకచకా!

**వర్షంలో చెప్పులు తడిస్తే చికాకు అనిపిస్తుంది. అలాగని చెప్పులు లేకుండా అడుగు బయట పెట్టలేం. మనకు ఇష్టమైన చెప్పుల్నీ ఈ వర్షాల్లో వేసుకోలేము. ఈ సీజన్‌లో ఎలాంటి చెప్పులు వేసుకోవాలి? పాదాల సంరక్షణ పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

**జెల్లీషూస్:** ఒకప్పటి స్టయిలే ఇది! జెల్లీషూస్‌ను కాలేజీ అమ్మాయిలు మొదలుకొని గృహిణుల వరకు అందరూ ఇష్టపడేవారు. అయితే అప్పట్లో భిన్నమైన రంగుల్లో, స్టయిల్స్‌లో దొరికేవి కావు. ఇప్పుడు మార్కెట్‌లో రోజుకొక డిజైన్‌తో దర్శనమిస్తున్నాయివి. జెల్లీషూస్ వర్షాకాలంలో భలే సౌఖ్యం. ఒకవేళ నీళ్లలో తడిచినా ఫర్లేదు. క్షణాల్లో తేమ ఆరిపోతుంది. షూస్‌కు పైన రంధ్రాలు ఉంటాయి కాబట్టి కాళ్లకు గాలిసోకి.. తేమతో వచ్చే ఇన్‌ఫెక్షన్లు రావు. నీళ్లలో నడిచినా షూస్ పాడవ్వవు.

**గమ్‌బూట్స్:** ఈ సీజన్‌లో ఎప్పుడు వర్షం వస్తుందో ఊహించలేము. ఏ లెదర్ చెప్పులో వేసుకుంటే పాడైపోతాయి. స్లిప్పర్స్ అయితే జారే ప్రమాదం ఉంది. అందుకే గమ్‌బూట్స్ తొడిగితే ఏ సమస్యా ఉండదు. ఇవి మెత్తటి ప్లాస్టిక్, ఫైబర్‌లతో తయారవుతాయి. కాబట్టి నీళ్లలో గంటలకొద్దీ నానినా ఏ ఢోకా ఉండదు. రబ్బరుకు నీటిని పీల్చుకునే గుణం ఉండదు. తెగిపోవడమూ అరుదు. ఇంట్లో ఒక జత గమ్‌బూట్స్ ఉంటే మంచిది. వరుసగా వానలు పట్టుకున్నప్పుడు.. ఇవెంతో ఉపకరిస్తాయి. అందులోను వీటి ధర కూడా చాలా చౌక.

**ఫ్లోటర్స్:** వర్షాకాలంలో కాలేజీ అమ్మాయిలు.. తమకు ఇష్టమైన చెప్పులు వేసుకునే అవకాశం ఉండదు. అలాగని వర్షాకాలంలో రబ్బరు చెప్పులు వేసుకోవడమూ ఇష్టం ఉండదు. అందుకే ట్రెండీ, స్టయిల్స్‌ను కోరుకునే వారు ఫ్లోటర్స్‌ను ఎంచుకోవచ్చు. పాదానికి బెల్టు బిగుతుగా ఉంటుంది కాబట్టి.. వేగంగా నడిచేందుకూ ఇబ్బంది ఉండదు.

**యొ జెలో శాండిల్స్:** ఒక ప్రత్యేకమైన సింథటిక్‌తో తయారుచేసిన చెప్పల్స్ ఇవి. చూసేందుకు అద్భుతమైన



షైనింగ్‌తో కనిపిస్తాయి. వీటిని ఎంచక్కా వర్షాకాలంలో వాడుకోవచ్చు. జెలోశాండిల్స్‌ను వీలైనంత వరకు వేడి తగిలే ప్రాంతంలో ఉంచకూడదు. బ్రష్‌తో పాలిష్ చేయొద్దు. పొడిబట్టతోనే తుడవాలి. వీటిలో హైహీల్స్ చెప్పులు కొనకపోవడమే మేలు. ఒక్కోసారి జారే ప్రమాదం ఉంది. సల్వార్‌కమీజ్, పంజాబ్‌డ్రెస్, జీన్స్‌ప్యాంట్లలోకి జెలో శాండిల్స్ అదుర్స్!

**ఆక్వావేవ్ వాటర్ షూస్:** తొడుక్కోవడం, వదలడం బహు తేలిక. వర్షాకాలంలో సముద్రతీర ప్రాంతాల్లోని బీచ్‌లు లేదంటే నదుల వద్దకు వెళ్లినప్పుడు, స్విమ్మింగ్ పూల్స్ దగ్గరా ఎంతో ఉపకరిస్తాయి. ఈ షూస్‌తో మెత్తటి ఇసుకలోను, తడిమట్టిలోను నడవడం సులభం. షూస్ అడుగుభాగంలోని రబ్బర్ టెక్చర్ వల్ల నడకకు పట్టు లభిస్తుంది. జారిపడే అవకాశమే ఉండదు.

**ఫ్లిప్‌ఫ్లాప్:** మనం రోజు వేసుకునే స్లిప్పర్స్‌లాంటివే ఇవి. మన చెప్పుల స్టాండ్‌లో.. ఫ్లిప్‌ఫ్లాప్ చెప్పులు సైతం ఒక జత తప్పనిసరి. వర్షంలో టక్కున బయటికి వెళ్లాల్సి వస్తే.. వీటిని వేసుకోవచ్చు. ఇంట్లోనూ వాడుకోవచ్చు. కేవలం వర్షాకాలంలోనే కాకుండా అన్ని సీజన్లలోను ఆల్‌ఇన్‌వన్‌లా పనికొస్తాయి.

### ఎలాంటివి వేసుకోకూడదు?

వర్షాకాలంలో కాన్వాస్ షూస్ జోలికి వెళ్లకండి. తడి పట్టుకుంటే ఒక పట్టాన వదలవు. మూడునాలుగుసార్లు వర్షంలో తడిస్తే ఇక పనికిరావు. పడేయాల్సిందే!

ఫార్మల్ షూస్, లెదర్ షూస్‌లను కూడా వాడకపోవడం మేలు. తోలుతో తయారైనవి కాబట్టి నీళ్లకు తడిస్తే త్వరగా దెబ్బతింటాయి. అందులోను దుర్వాసనను వెదజల్లుతాయి. తద్వార ఇన్ఫెక్షన్లు రావొచ్చు.

సాక్స్‌లు లేని షూకు ప్రాధాన్యం ఇవ్వాలి. వర్షంలో సాక్సులు నానిపోయి.. చికాకు తెప్పిస్తాయి. తడి వల్ల కాళ్లు నవ్వలుపెట్టి.. ఎర్రటి నీటి బొబ్బలు వచ్చే ప్రమాదం ఉంది. హైహీల్స్ అస్సలు వేసుకోవద్దు. వర్షంలో రోడ్లు తడిచిపోతాయి. సహజంగానే హైహీల్స్ చెప్పులతో నడకే ఇబ్బంది. అలాంటిది వర్షాల్లో జారే ప్రమాదం లేకపోలేదు.



# చెత్తపన్ను రద్దుకు అసెంబ్లీ ఆమోదం

## సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్న జనం

**అమరావతి,నవంబర్22(వెలుతురు):**
పట్టణ ప్రాంతాల్లో చెత్తపన్ను రద్దుకు శాసనసభ ఆమోదం తెలిపింది. మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణ బిల్లు ప్రవేశపెట్టగా స్వల్ప చర్చతో సభ ఆమోదించింది. దీంతో సర్వత్రా హర్ష్ వ్యక్తం అవుతోంది. గతంలో వైఎస్ జగన్ హయాంలో చెత్తపన్ను వేయగా, రాష్ట్రంలో నిరసనలు పెల్లుబికాయి. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో చెత్తపన్ను వసూలు, కాంట్రాక్టుల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. టిడిపి హయాంలో మున్సిపాలిటీల్లో ఒక్క రూపాయి కూడా ట్యాక్స్ పెంచలేదని అన్నారు. ఇంటి పన్ను రూ.50 వున్న పేద వారి నుంచి చెత్తపన్ను ఏడాదికి రూ.360 వసూలు చేశారని ఎద్దేవా చేశారు. చెత్త తొలగింపు కాంట్రాక్టర్లకు సొమ్ము చెల్లించేందుకు వీలుగా ఈ పన్ను వసూలు చేశామని గత పాలకులు చెప్పారన్నారు. 2014-19 మధ్య టిడిపి అధికారంలో ఉన్న సమయంలో మున్సిపాలిటీల్లో ఒక్క రూపాయి కూడా ట్యాక్స్ పెంచలేదని తెలిపారు. కానీ వైసిపి చెత్తపన్నుతోపాటు ఆస్తి పన్ను పెంచిందన్నారు.

# సమర్థంగా కేంద్రప్రభుత్వ పథకాల వినియోగం

## కలెక్టరేట్‌లో దిశ సమావేశంలో కోటిరెడ్డి సూచన

**నల్లగొండ,నవంబర్22(వెలుతురు):**
కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను సమర్థవంతంగా వినియోగించు కోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూచించారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కేంద్ర విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశానికి స్థానిక ఎంపీ రఘువీర్ రెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా పేదరిక నిర్మూలన, ఉపాధి అవకాశాల పెంపు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. కేంద్ర పథకాల అమలుకు సంబంధించి తన ఎంపీ అనుభవాలను సభ్యులతో పంచుకుంటూ, వాటిని ఎఫెక్టివ్‌గా అమలు చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతీ జిల్లాలో దిశ కమిటీలను ఏర్పాటు చేసి, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణకు అవసరమైన సమన్వయం అందిస్తోందని మంత్రి తెలిపారు. తుమ్మల నాగేశ్వర్ రావుతో కలిసి నల్లగొండ జిల్లాలో అమలవుతున్న పథకాలపై సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు నేనావత్ బాలు నాయక్, వేముల వీరేశం, మందుల సామేల్, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎపి అసెంబ్లీ వద్ద ఆసక్తికర పరిణామం

## బొత్సను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న పవన్

**అమరావతి,నవంబర్22(వెలుతురు):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతోన్న వేళ.. అసెంబ్లీ ప్రాంగణంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.. మండలి వేదికగా హాట్ కామెంట్లు చేసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. శుక్రవారం ఆప్యాయంగా కౌగిలించుకున్నారు..



ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కారెక్కేందుకు వస్తుండటం చూసిన వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. ఎదురుగా వెళ్లి పవన్‌ను పలకరించారు.. పవన్ కల్యాణ్ తనవైపు వస్తుండటం చూసి ఎదురెళ్లి ఆలింగనం చేసుకున్నారు బొత్స.. మరోవైపు పవన్ వస్తుండడాన్ని చూసి పక్కకు వెళ్లిపోయారు మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి, ఇతర వైసీపీ ఎమ్మెల్సీలు. అయితే, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కారు ఎక్కేందుకు వస్తున్న సమయంలో పవన్ కంటపడి నమస్కారం చేశారు బొత్స సత్యనారాయణ.. ఇక, బొత్స స్పందనను చూసి ఆయనకు ఎదురెళ్లారు పవన్ కల్యాణ్.. అయితే, పవన్ కల్యాణ్ తనవైపు వస్తుండటం చూసి ఎదురెళ్లి ఆలింగనం చేసుకున్నారు బొత్స.. అంతే కాదు.. బొత్స భుజంపై తట్టి మర్యాదపూర్వకంగా కరచాలనం చేసి నమస్కారం పెట్టి అక్కడి నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కారువైపు వెళ్లిపోయారు.. అయితే, ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిపోయింది..

# ఢిల్లీలో కొనసాగుతున్న వాయు కాలుష్యం

## వర్క్ ఫ్రమ్ హోమ్‌లో ఉద్యోగులు

**న్యూఢిల్లీ,నవంబర్22(వెలుతురు):**
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 11.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. దీంతో రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 373తో చాలా పేలవమైన కేటగిరీలో నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా



ప్రకారం.. నగరంలోని మొత్తం 38 మానిటరింగ్ స్టేషన్లలో తొమ్మిదింటిలో ఏక్యూఐ లెవల్స్ తీవ్రమైన కేటగిరీలో నమోదయ్యాయి. ఆనంద్ విహార్, బవానా, జహంగీర్‌పురి, ముండ్కా, నెహ్రూ నగర్, షాదీపూర్, సోనియా విహార్, వివేక్ విహార్, వజీర్‌పూర్‌లో గాలి నాణ్యత సూచీ చాలా అధ్వానంగా ఉంది. ఈ స్టేషన్లలో ఏక్యూఐ లెవల్స్ 400 కంటే ఎక్కువే నమోదైంది. తీవ్ర వాయుకాలుష్యంతో ప్రజలు ఆరోగ్య సమస్యలను నివేదిస్తున్నారు. ఉదయం 8:30 గంటలకు నగరంలో తేమ స్థాయిలు 97 శాతంగా ఉన్నాయి. రోజంతా మోస్తరు పొగమంచు కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ (ఎఓఆ) అంచనా వేసింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 27 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ప్రస్తుతం ఎన్‌సీఆర్ పరిధిలో గాలి విషపూరితంగా మారిన నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. 50శాతం మంది ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోం విధానాన్ని అమలు చేస్తున్నది. ఢిల్లీ ప్రభుత్వంలోని 80 విభాగాలు, వివిధ ఏజెన్సీలతో పాటు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం ఉద్యోగుల సంఖ్య దాదాపు 1.40 లక్షలుగా ఉన్నది. అలాగే, గురుగ్రామ్‌లోని ఐటీ కంపెనీలు సైతం ఉద్యోగులకు ఇంటి నుంచే పని చేసే అవకాశం కల్పిస్తున్నది. గురుగ్రామ్, సోనిపట్, ఫరీదాబాద్‌తో పాటు ఎన్‌సీఆర్‌లోని పలు నగరాల్లో కాలుష్యం కారణంగా కళాశాలలు మూతపడ్డాయి. భవన నిర్మాణం, కూల్చివేతలపై కూడా ప్రభుత్వం నిషేధం విధించింది. పలు వాహనాలను రాజధాని ప్రాంతంలోకి అనుమతించడం లేదు.

# ప్రభాస్ ఎవరో తనకు తెలియదు

## పిల్లల మీద ఒట్టేసి చెబుతున్నా...అదంతా అబద్ధం
## జగన్ తన సైతాన్ సైన్యంతో దుష్ప్రచారం
## ఆదానీతో చంద్రబాబు బంధం తెంచుకోవాల్సిందే
## మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల



**అమరావతి,నవంబర్22(వెలుతురు):**
ప్రభాస్ ఎవరో తనకు ఇప్పటికీ తెలియదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తన సైతాన్ సైన్యంతో ప్రభాస్‌తో తనకు సంబంధం ఉన్నట్లు ప్రచారం చేయించారని ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో జగన్ మోహన్ రెడ్డి , ఆదానీలపై వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను ప్రభాస్ అనే వ్యక్తిని ఇంత వరకూ చూడలేదు. నా బిడ్డలపై ప్రమాణం చేసి చెబుతున్నా, ప్రభాస్ ఎవరో నాకు ఇప్పటికీ తెలియదు. ఆయనతో నాకు ఎలాంటి సంబంధం లేదు. జగన్‌కు ఇవ్వన్నీ తెలిసి కూడా, నాకు వ్యక్తిత్వం లేనట్లు ప్రచారం చేయించారు. ప్రభాస్‌తో సంబంధం ఉన్నట్లు గత ఐదేళ్లుగా జగన్ తన సైతాన్ సైన్యంతో సోషల్‌మీడియా వేదికగా విమర్శలు చేయించింది నిజం కాదా? మీకు చెల్లెలిపై ప్రేమ ఉందా? అసలు మీకు సిగ్గు ఉందా?మళ్లీ నా వీడియోనే ప్లే చేసి, మీకు మైలేజీ వచ్చేటట్లు వాడుకుంటున్నారు. మీకు పేరు వస్తుందంటే తల్లి, చెల్లి ఎవరి పేరైనా వాడేస్తారు. నాన్న పేరు సీబీఐ ఛార్జ్ షీట్‌లో పెట్టిస్తారు. మీకు మీరే సాటి' అంటూ తీవ్ర స్థాయిలో అన్న జగన్ మోహన్‌రెడ్డిపై మండిపడ్డారు.
ఏపీ మాజీ సీఎం జగన్‌కు పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ రూ.1,750 కోట్ల లంచం ఇచ్చినట్లు అమెరికా ఏజెన్సీల దర్యాప్తులో వెల్లడైన నేపథ్యంలో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ తన స్వప్రయోజనాల కోసం చెల్లి, తల్లి పేర్లను వాడుకుంటున్నారని మండిపడ్డారు. బాలకృష్ణగారి నివాసంలో ఉన్న ఐపీ అడ్రస్ నుంచి నాపై తప్పుడు ప్రచారం జరిగిందని జగన్‌మోహన్‌రెడ్డి కేసు పెట్టినట్లు ఇటీవల ఎంటర్‌టైనింగ్‌గా చెప్పారు. మీకు నిజంగానే చెల్లెలిపై ప్రేమ ఉంటే, బాలకృష్ణగారి నివాసంలోని సిస్టమ్ ఐపీ అడ్రస్ నుంచి తప్పుడు ప్రచారం జరిగిందని నమ్మితే, ఐదేళ్లు సీఎంగా ఉండి మీరేం గాడిదలు కాశారు? బాలకృష్ణ మీద ఎందుకు విచారణ చేపట్టలేదు? మీరిప్పుడు చెల్లెలిపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడుతున్నారు. ప్రభాస్‌కూ నాకూ సంబంధం ఉందని నాపై జరిగిన అసత్య ప్రచారంపై నేను కేసు పెట్టిన వెంటనే ఎందుకు స్పందించలేదని అన్నారు. నా మీద బాలకృష్ణ ఇంటి నుంచి తప్పుడు ప్రచారం జరిగిందని జగన్ ఒక్క ఎంటర్‌టైన్‌మెంట్ వీడియో చూయించారు. మీకు ఇలా జరిగిందని తెలిసి ఉంటే మీరు ఐదేళ్లు సీఎంగా ఉన్నారు. అప్పుడు గాడిదలు కాశారా. విచారణ ఎందుకు చేయలేదు. ప్రభాస్‌కు నాకు సంబంధం ఉందని వైసీపీ సోషల్ మీడియా ప్రచారం చేయలేదా. మా పిల్లల మీద ఒట్టేసి చెబుతున్న ప్రభాస్ ఎవరో నాకు తెలియదు. ఆయన్ని నేను ఎప్పుడూ చూడలేదు. జగన్ ఈ ప్రచారం చేయించారు. నా వీడియో చూయించి జగన్ సానుభూతి పొందాలని చూశారు. జగన్ ఆయన స్వార్థం కోసం అమ్మపై కేసు పెడతారు ...నాన్న పేరు సీబీఐ చార్జి షీట్‌లో పెడతారు.. తనపై దుష్ప్రచారం చేయిస్తారు' అని వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ బాటలో ఏపీ సీఎం చంద్రబాబు నడవొద్దు. ఇక మీదట ఏపీ నుంచి అదానీకి ప్రాజెక్ట్స్ ఇవ్వొద్దు. మోదీ అదానీ వేర్వేరు కాదు. మోదీ అదానికి రక్షణ కల్పిస్తున్నారు.అదానీ మోదీకి డబ్బులు ఇస్తున్నారు. సెబీ చీఫ్ కూడా అదానీ చేతిలో ఉంది. అదానీపై అమెరికాలో కేసు నమోదు చేసిన భారతదేశంలో ఆయనపై ఎటువంటి చర్యలు లేవు. దీన్ని చూస్తేనే అర్థం అవుతుంది మోదీ అదానీల బంధం అని విమర్శలు గుప్పించారు. పదేళ్లలో అదానీ అందనంత ఎత్తుకు ఎదిగాడు. ఇంత డబ్బులు సంపాదించడం ఎలా సాధ్యం. అదానీ వ్యవహారం మోదీకి , దేశానికి అవమానం. కాంగ్రెస్ అడిగే ఒక్క ప్రశ్నకు అయిన మోదీ సమాధానం చెప్పాలి. మోదీ అదానీనీ అమెరికాకు అప్పగిస్తారా. మోదీ అండతోనే దేశంలో ఇంత అవినీతి జరుగుతుంది. జస్టిస్ డిపాటంమెంట్ ఆఫ్ యూఎస్‌ఏ గౌతమ్ అదానీపై అభియోగాలు చేసింది. అదానీ టీం దేశంలో కొంతమంది సీఎంలకు లంచాలు ఇచ్చింది. ఇందులో ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఇచ్చింది. ఆగస్టు 2021లో జగన్‌కు ముడుపులు ముట్టాయి. పవర్ సప్లైలో అదానీ జగన్‌ను కలిసి మీకు ఏమి కావాలో ఇస్తామని ప్రామిస్ చేశారు' అని వైఎస్ షర్మిల గుర్తుచేశారు.
'అదానీతో జగన్‌కు కొన్ని కీలక విషయాల్లో డిస్కస్ జరిగింది. జగన్ మోదీకి దత్త పుత్రుడు. ఆయన మీద విచారణ చేయిస్తారా. అదానీపై జేపీసీ వేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అదానీనీ బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి. ఒక సహచరిగా రేవంత్‌కు విజ్ఞప్తి చేస్తున్నాను.. అదానీతో బిజినెస్ చేయొద్దు. నేను జగన్మోహన్ రెడ్డినీ ఎత్తి చూపకపోతే నా ఆస్తి నాకు ఇస్తానని అంటున్నారు. కానీ నేను మాట్లాడకుండా ఉండలేను. నేను కాంగ్రెస్ పార్టీ చీఫ్ ... ఇలాంటివి నేను మాట్లాడకుంటే ఎలా' అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్‌ను దెబ్బతీసిన వైకాపా పాలన

## వ్యవస్థలను నిర్వీర్యం ...అప్పుల కుప్పగా ఆర్థిక రంగం
## ఇప్పుడిప్పుడే గాడిలో పెట్టే ప్రయత్నాలు చేపట్టాం
## 'వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' నినాదంతో ముందుకు
## అసెంబ్లీలో సిఎం చంద్రబాబు వెల్లడి

**అమరావతి,నవంబర్22(వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్‌ను దెబ్బతీసేలా వైకాపాపాలన సాగిందని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. అన్ని వ్యవస్థలను దెబ్బతీసారని, ఆర్థికంగా దోచుకున్నారని మండిపడ్డారు. మళ్లీ ఎపిని గాడిలో పెట్టేందుకు నానా అగచాట్లు పడుతున్నామని శాసనసభ సమావేశాల్లో ఆయన వెల్లడించారు. 'జగన్ చేసిన అవినీతి అంశాన్ని ప్రస్తావించడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తోంది. మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తాం. మరొకరు ఇలాంటి తప్పులు చేయకుండా చూస్తాం. అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీట్ కూడా మా దగ్గర ఉంది. దీనిపై అధ్యయనం చేసి ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకుంటాం' అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్స్ చేస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని సీఎం చంద్రబాబుఅన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని.. రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని చెప్పారు. భద్రత లేకుంటే రాష్ట్రంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రారన్నారు. శాసనసభ లో 'స్వర్ణాంధ్ర-2047' డాక్యుమెంట్‌పై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. 'వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' నినాదంతో దీన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. 'వైకాపా ప్రభుత్వ అక్రమాలపై లోతుల్లోకి వెళ్లే కొద్దీ ఆశ్చర్యకర విషయాలు తెలుస్తున్నాయి. చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ ఇన్ని తప్పులు చేయరు. వ్యవస్థలు విధ్వంసమయ్యాయి.
అధికార యంత్రాంగం మొత్తం నిర్వీర్యమైంది. అప్పులు పరాకాష్ఠకు చేరాయి. తప్పుడు ప్రచారాన్నే ఆధారంగా చేసుకుని పనిచేశారు. వాస్తవాలు చెప్పినా వాటిని పక్కన పెట్టి అసత్యాలను పదేపదే చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని చూశారు. ఇది చాలా



దురదృష్టకరమైన రాజకీయం. బరితెగించి తప్పులు చేసి వాటిని ఒప్పులుగా చిత్రీకరించారు. ఇలాంటి విచిత్ర పరిస్థితిని నా 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎప్పుడూ చూడలేదు. ఎన్నికల్లో ప్రజలు విస్పష్ట తీర్పు ఇచ్చారు. 93 శాతం స్ట్రయిక్ రేటుతో కూటమికి అధికారం కట్టబెట్టారు. 1995లో నేను తొలిసారి సీఎం అయినప్పుడు ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. ప్రజలకు చెప్తే సహకరించారు.
అనివార్య పరిస్థితుల్లో అప్పట్లో రూ.2కి అందించే కిలో బియ్యం ధర పెంచాల్సి వచ్చింది. 1999లో విజన్-2020 తీసుకొచ్చాం. నాలెడ్జ్ ఎకానమీకి హైదరాబాద్ చిరునామాగా మారింది. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే భద్రత ఉండాలి. ప్రజలు కూడా దీన్ని అర్థం చేసుకోవాలి. వారికి చెప్పాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. ప్రజలను చైతన్యం చేయాలి. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు అవుతుంది. ప్రధాని మోదీ వికసిత్ భారత్ పిలుపునిచ్చారు. మనం స్వర్ణాంధ్ర-2047 నినాదంతో ముందుకెళ్లాలి. ఎమ్మెల్యేలపై గురుతర బాధ్యత ఉంది. నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి. 2047 నాటికి మీ నియోజకవర్గం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అందులో పొందుపర్చాలి.
ప్రజలకు సేవ చేస్తే ఏ నియోజకవర్గమైనా గెలిపిస్తారు'అని చంద్రబాబు అన్నారు. ఇదిలావుంటే తన అవినీతి ఖ్యాతిని జగన్ విశ్వవిఖ్యాతం చేసుకున్నారని తెదేపా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శించారు. శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. రూ.60 వేల కోట్లు దోచుకొని జగన్ ఈడీ కేసుల్లో ఉన్నారన్నారు. 12 ఏళ్లుగా కేసును నడుపుకొంటూ వెళ్తున్నారని చెప్పారు. వాటిని ఎలా పొడిగించాలో తెలిసిన వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. అటువంటి వ్యక్తికి రూ.1,750 కోట్లు లంచం తీసుకోవడం ఓ లెక్కా అని ఎద్దేవా చేశారు. విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలతో భారీగా దోచుకునేందుకు ప్రణాళిక చేశారని ఆరోపించారు.
'జగన్ దోపిడీతో రాష్ట్రానికి నష్టం జరిగింది. అదానీతో చాలా ఒప్పందాలు చేసుకున్నారు. ఓ తెలుగు వాడు నిర్వహిస్తున్న గంగవరం పోర్టును అక్రమంగా అదానీకి కట్టబెట్టారు. జగన్ అవినీతిని పరాకాష్ఠకు చేర్చారు. ప్రభుత్వ ఖర్చుతోనే తన నివాసానికి ఇనుప బారికేడ్లు పెట్టుకున్నారు. సీఎంగా పర్యటనకు వస్తే చెట్లు కొట్టేయాలా? పరదాలు పెట్టుకోవాలా? దుకాణాలు మూసేయాలా? ఇలాంటి పిరికి వ్యక్తి సీఎం ఎలా అయ్యారు? అమెరికాలో కేసులు వాయిదా వేయించుకునే అవకాశం లేదు. దేశంలో అయితే కేసులు వాయిదా వేయించుకోవచ్చు. జగన్ చేసిన నేరాలు, అక్రమాలపై విచారణ చేయాలని కోరుతున్నాం' అని బుచ్చయ్య చౌదరి అన్నారు.

# అరకోటి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ

## పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

**విజయవాడ,నవంబర్22(వెలుతురు):**
దీపం పథకంలో మూడు వారాల్లోనే అద్భుతంగా 50 లక్షల మైలురాయిని దాటామని పౌరసరఫరాల శాఖ మంత్రి మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గ్యాస్ బుక్ చేసుకున్న 48 గంటల్లోనే మీ ఖాతాలో డబ్బులు జమ చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయి. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచిత గ్యాస్ అందిస్తాం. ఎవరికీ ఎటువంటి అపోహలు అవసరం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మహిళల కళ్లల్లో ఆనందం నింపే విధంగా దీపం2 పథకాన్ని సీఎం నారా చంద్రబాబునాయుడు ఇచ్ఛాపురంలో ప్రారంభించారని గుర్తుచేశారు. కృష్ణలంకలో దీపం పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్‌లను శుక్రవారం మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కృష్ణలంకలో అందజేశారు. ఉచిత గ్యాస్ సిలిండర్లను కృష్ణలంకలో ఈరోజు మహిళలకు అందజేశామని తెలిపారు.
ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... చంద్రబాబు 1999లోనే దేశంలోనే మొదటిసారిగా మహిళల ఆరోగ్య భద్రత గురించి ఆలోచన చేసి దీపం పథకం అమలు చేశారని.. ఉమ్మడి ఏపీలో గ్యాస్ బండలు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కోటి 55 లక్షల 200 గ్యాస్ కనెక్షన్ ఏపీలో ఉన్నాయని





వెల్లడించారు. 'ప్రతి కుటుంబానికి ఉచిత గ్యాస్ బండ అందించే విధంగా నిర్ణయించాం. ఈపథకానికి గ్యాస్ కనెక్షన్, ఆధార్ కార్డు, వైట్ రేషన్ కార్డు ఉండాలి. ఈ మూడు అంశాలు ప్రాతిపదికనే మేము ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తున్నాం. కావాలనే వైసీపీ నేతలు ఈ పథకంపై అసత్యం ప్రచారం చేస్తున్నారు. మొన్న వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి చాలా ఆశ్చర్యంగా కోటి 85 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని ప్రకటించారు. మరి అదనంగా 30 లక్షల గ్యాస్ కనెక్షన్‌లకు ఇంట్లో కూర్చుని బటన్ నొక్కారా. గ్యాస్ కంపెనీల సమాచారం మేరకే కోటి 55 లక్షల 200 కనెక్షన్ మాత్రమే ఉన్నాయి. 894 కోట్ల రూపాయలు అడ్వాన్స్ కింద ఇప్పటికే జమ చేశాం. అద్భుతమైన భవిష్యత్తు ఇవ్వాలని మహిళలకు చంద్రబాబు. పవన్ కల్యాణ్ కోరుకుంటున్నారు. ఇటువంటి పథకాలు ద్వారా ఏపీవ్యాప్తంగా ప్రతి కుటుంబాన్ని ఆదుకునే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ఈ పథకం అమల్లో ఎవరికి ఎటువంటి అనుమానాలు అవసరం లేదు. ప్రతి ఒక్కరికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందుతాయి. మాకు ఇప్పటివరకు 521 ఫిర్యాదులు మాత్రమే వచ్చాయి అంటే మేము ఎంత పారదర్శకంగా పథకాల అమలు చేస్తున్నామో ప్రజలు అర్థం చేసుకోవాలి. మార్చి 31 2025 వరకు సమయం ఉన్నప్పటికీ మూడు వారాల్లోనే 50 లక్షల మంది ఉచిత గ్యాస్ పథకాన్ని ఉపయోగించుకున్నారు. మా ప్రభుత్వం ప్రజలకు సేవలందించే విషయంలో ఎంత ముందంజలో ఉందో ఆలోచన చేయండని అన్నారు.

# ముగిసిన ఎపి అసెంబ్లీ సమావేశాలు

## 21 బిల్లులకు ఆమోదం తెలిపిన సభ
## మండలిలో 8 బిల్లలుకు ఆమోదం



**అమరావతి,నవంబర్22(వెలుతురు):**
ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. పదిరోజులపాటు జరిగిన సమావేశాలు శుక్రవారంతో ముగిసాయి. దాదాపు 60 గంటలపాటు సమావేశాలు జరిగాయని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ సమావేశాల్లో 21 బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో 120 మంది సభ్యులు ప్రసంగించారని వివరించారు. సమావేశాల్లో చివరి రోజు మూడు బిల్లులకు ఆమోదం తెలిపింది. వీటిలో విశాఖ డెయిరీ అక్రమాలపై సభాసంఘం వేయాలని నిర్ణయించామని స్పీకర్ వెల్లడించారు. 75 ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెప్పారని వివరించారు. ఏపీ కౌన్సిల్ సమావేశాలు సైతం శుక్రవారంతో ముగిసాయి. ఇదిలావుంటే ఇప్పటికే శాసనసభలో ఆమోదం పొందిన 8 కీలక బిల్లులకు శుక్రవారం శాసనమండలి ఆమోదం తెలిపింది. విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని కేంద్ర పౌరవిమానయాన శాఖను కోరుతూ మండలి తీర్మానం చేసింది. చెత్తపన్ను విధిస్తూ గత ప్రభుత్వం చేసిన చట్టాన్ని శాసనమండలి రద్దు చేసింది. లోకాయుక్త సవరణ బిల్లు 2024కు శాసనమండలి ఆమోదం తెలిపింది. గూడ్స్ అండ్ సర్వీసెస్ సవరణ బిల్లు 2024కు శాసన మండలి ఆమోదం తెలిపింది. ఏపీలో సహజవాయు వినియోగంపై జీఎస్టీ పన్నును తగ్గిస్తూ జీఎస్టీ సవరణ బిల్లుకు మండలి ఆమోదం లభించింది. ఏపీ హిందూ ధార్మిక, మత సంస్థలు దేవాదాయ చట్ట సవరణ బిల్లుకు శాసన మండలి ఆమోదం ఇచ్చింది. ఏపీ మౌలిక సదుపాయాల న్యాయపరమైన పారదర్శకత జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 2024 రద్దుకు శాసనమండలి ఆమోదం తెలిపింది. పీడీ యాక్ట్ సవరణ బిల్లు 2024కు ఆమోదం తెలిపింది. కీలక బిల్లులకు ఆమోదం తెలిపిన అనంతరం శాసనమండలి నిరవధిక వాయిదా పడింది.



# మరో డిఫరెంట్ కథతో విశ్వక్‌సేన్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ కెరీర్ బిగినింగ్ నుంచి కాస్త విభిన్నమైన కథలే ఎంచుకుంటున్నాడు. జయాపజయాలతో పని లేకుండా తనవంతుగా ఏదో ఒక కొత్త ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు. జనాల నోటిలో తన సినిమా ఉండేలా ప్రమోషన్స్ కూడా ప్లాన్ చేసుకుంటాడు. ఇటీవల ఆయన నుంచి వచ్చిన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' నిరుత్సాహ పరిచింది. ఈసారి ఎలాగైనా హిట్టు కొట్టాలనే తపనతో చేసిన చిత్రం 'మెకానిక్ రాకీ'. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం కూడా కొంత డిఫరెంట్‌గా ఉందని టాక్. రాకీ అంతంత మాత్రంగా చదివే ఓ కుర్రాడు. తండ్రి రామకృష్ణ(నరేష్)కు ఓ మెకానిక్ గ్యారేజీ కమ్ డ్రైవింగ్ స్కూల్ ఉంటుంది. చదువు మీద శ్రద్ధలేకపోవడంతో రాకీ కూడా తండ్రి నడిపే షెడ్ పని చేయాల్సి వస్తుంది. తను నడిపే డ్రైవింగ్ స్కూల్‌కి రాకీ స్నేహితుడు శేఖర్ చెల్లి ప్రియా (మీనాక్షి చౌదరి) మాయ (శ్రద్ధా శ్రీనాథ్) డ్రైవింగ్ నేర్చుకోవడానికి వస్తారు. రాకీ షెడ్డు ఉన్న స్థలంపై రంకి రెడ్డి (సునీల్) కన్ను పడుతుంది. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి ఆ స్థలం కాజేయాలనుకొంటాడు. దాన్ని అడ్డుకోవాలంటే రాకీకి రూ.50 లక్షలు కావాలి. మరి ఆ రూ.50 లక్షలు ఎలా సంపాదించాడు? రాకీ స్నేహితుడు శేఖర్ ఎందుకు చనిపోయాడు? ఇన్సూరెన్స్ పేరుతో జరిగిన స్కామ్‌లో మాయ (శ్రద్ధా శ్రీనాథ్) పాత్ర ఏంటి? అన్నది తెరపైనే చూడాలి. ఇక ఆత్మహత్యతో సినిమా ప్రారంభమవుతుంది. చనిపోయింది ఎవరు.. ఏంటి అనేది చెప్పకుండా కాసేపు అంతా సీరియస్‌గా నడుస్తోంది. ఆ తదుపరి హీరో రాకీ కథలోకి ఫన్నీగా తీసుకెళ్లాడు దర్శకుడు. మొదటిభాగం అంతా రాకీ కాలేజ్, ప్రియాతో ప్రేమ, తండ్రితో తిట్లు.. గ్యారేజ్ గొడవ, దానిని కాపాడుకోవడానికి పడే పాట్లతో ఫస్టాఫ్ ముగుస్తుంది. అంతకు మించి ప్రథమార్ధంలో ఆసక్తికర అంశాలు లేదు. హీరోయిన్ మీనాక్షి చౌదరిని పిసినారిగా చూపించడం కాస్త ఫన్ క్రియేట్ చేసింది. దొంగ బ్యాగ్ కొట్టేసే సీన్ నవ్వులు పూయిస్తుంది. సెకండాఫ్ ప్రారంభంలో అసలు కథ మొదల వుతుంది. ఫస్టాఫ్ అంతా ఫన్ రైడ్‌తో లవ్‌స్టోరీలాగా నడిచిన కథ ఒక్కసారి టర్న్ అవుతుంది. లవ్ జానర్ అనుకున్న కథ క్రైమ్ జానర్‌లో సాగే థ్రిల్లర్‌గా మారిపోతుంది. మొదటి ట్విస్ట్‌తో కథ ఏంటి అనేది అర్థమవుతుంది. సెకండ్ ట్విస్ట్ ప్రేక్షకుడి ఊహకు అందనిదే. ఆ విషయంలో పాత్రల్ని ట్విస్ట్‌లకు అనువుగా వాడుకోవడం బాగుంది. ఫస్టాఫ్ సాగదీతగా సాగడంతో ద్వితీయార్థమే సినిమాకు బలంగా నిలిచింది. మధ్య తరగతి ఆశ, అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు చేసే మోసాలను ఇందులో చూపించారు. ఇన్సూరెన్స్ పేరుతో జరుగుతున్న సైబర్ క్రైం, ఆ మోసగాళ్ల ప్లాన్స్ ఎలా ఉంటాయనేది.. దానిలో ఎత్తులు, పైఎత్తులను బాగా డీల్ చేశారు. కొన్ని సన్నివేశాల్లో ఇలా కూడా జరుగుతుందా అనిపిస్తుంది. అయితే అక్కడక్కడ సహజత్వం లోపించింది.

నటీనటుల పనితీరుకొస్తే.. విశ్వక్ ఎనర్జీ ఎనర్జీని దర్శకుడు బాగా వాడుకున్నాడు. సినిమా మొత్తం అతని చుట్టూ తిరుగుతుంది. తనదైన మాస్ స్టైల్‌ని చూపించాడు. మాస్ డైలాగులు తనదైన స్టైల్‌లో చెప్పి మెప్పించాడు. మీనాక్షి చౌదరి పద్దతి గల పాత్రలో మెప్పించింది. ఆ పాత్రలతో పాటు శ్రద్ధా శ్రీనాథ్ చేసిన పాత్ర కూడా సినిమాకు కీలకం. గ్లామర్‌కు పరిమతం కాకుండా ఇద్దరి పాత్రలకు పాధాన్యం కల్పించారు.

నరేష్ తన పాత్ర మేరకు నటించారు. వైవా హర్ష కొన్ని చోట్ల నవ్వించాడు. హర్షవర్ధన్ పాత్ర ఫర్వాలేదు. సునీల్‌ని మొదట్లో పెద్ద డాన్‌లా చూపించి పిల్లిని చేసేశారు. ఇక దర్శకుడు రవితేజకు ఇది తొలి సినిమా.

రాసుకున్న కథ, తను చెప్పాలనుకున్నది కరెక్ట్‌గానే ఉన్నా.. అక్కడక్కడా తడబాటు కనిపించింది. తను పూర్తి సెకెండాఫ్ ట్విస్ట్‌ల మీదే ఆధారపడినట్లు అనిపించింది. ఫస్టాఫ్‌కు ఇంకాస్త వర్క్‌వుట్ చేసి ఎమోషన్స్ జోడించి ఉంటే బావుండేది. సెకండాఫ్‌ని డీల్ చేసిన పద్ధతి బాగుంది. పూర్తిగా ట్విస్టుల్ని నమ్ముకొన్న కథ కావడంతో ఆ ట్విస్ట్‌ల కోసం ఫస్టాఫ్ ఓపికగా చూడాలి.

# రష్మికతో ప్రేమలో విజయ్

## అసలు విషయం చెప్పకనే చెప్పేసిన రౌడీబాయ్



రౌడీ బాయ్ 'విజయ్ దేవరకొండ' ఎట్టకేలకు రష్మికతో తన బంధాన్ని బయట పెట్టాడు. ఇటీవల రిలీజైన 'సాహిబా' సాంగ్ ప్రమోషన్స్ లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ కంపోజర్ జస్లీన్ రాయల్ తో పాటు హీరోయిన్ రాధికా మదన్ పాల్గొని విజయ్ లవ్ లైఫ్ సీక్రెట్స్ ని బయటపెట్టారు. దీంతో ఎట్టకేలకు రష్మిక, విజయ్ సంబంధం ఏంటో తెలిసిపోయింది అంటున్నారు ఫ్యాన్స్. ఇంతకీ విజయ్ ఏమన్నారంటే..
ఃాలీవుడ్ సెన్సేషనల్ మ్యూజిక్ కంపోజర్ జస్లీన్ రాయల్ 'హీరీయే హీరీయే' సాంగ్ సక్సెస్ తర్వాత విజయ్ దేవరకొండ, రాధికా మదన్ కాంబినేషన్ లో 'సాహిబా' సాంగ్ రూపొందిచిన విషయం తెలిసిందే. ఈ సాంగ్ మంచి వ్యూస్ సంపాందించుకొని యూట్యూబ్ లో దూసుకుపోతున్న నేపథ్యంలో టీమ్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే టీమ్ విజయ్ ని లవ్ రిలేషన్షిప్ గురించి అడిగారు. విజయ్ ఆ ప్రశ్నలకి ఆసక్తికరమైన సమాధానాలు చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. 'నేను నా కో స్టార్ ఒకరితో డేటింగ్ లో ఉన్నాను. నా వయసు 35, నేను ఒంటరిగా ఉంటానని మీరు ఎలా భావించారు. రొమాంటిక్ రిలేషన్షిప్ లోకి వెళ్లేముందే నేను ఆ వ్యక్తులతో క్లోజ్ గా ఫ్రెండ్షిప్ చేస్తాను. నేను ప్రత్యేకించి డేట్‌లకు వెళ్ళాను, ఎవరితోనైతే చాలా కాలం నుండి ఫ్రెండ్షిప్ ఉంటాదో వాళ్ళతోనే బయటకెళ్తాను. నాకు షరతులు లేని ప్రేమ కావాలి. నాకు ప్రేమించడం తెలుసు, ప్రేమను తీసుకోవడం తెలుసు' అన్నారు. అయితే ఇప్పటికే రశ్మికకి, విజయ్‌కి మధ్యలో మంచి స్నేహం ఉంది. దీపావళి కూడా కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు. దీంతో విజయ్, రష్మికతో రిలేషన్షిప్ లో ఉన్నట్లు ఫిక్స్ చేసేస్తున్నారు నెటిజన్లు.



# గేమ్ చేంజర్ నుంచి మెలోడి సాంగ్

రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా సినిమా 'గేమ్ ఛేంజర్' . కియారా అద్వానీ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 10న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇటీవల రిలీజైన టీజర్ సూపర్ రెస్పాన్స్ సాధించగా, విడుదలైన రెండు పాటలు చాట్ బస్టర్ లుగా నిలిచాయి. ఈ తరుణంలోనే మరో మెస్మరైజింగ్ సర్ప్రైజ్ ఇచ్చేందుకు మూవీ టీమ్ రెడీ అవుతుంది. అందరు భావిస్తునట్లే మూవీ టీమ్ సినిమా నుండి థర్డ్ సింగిల్ ని రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతోంది. దీనిపై మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఆసక్తికర ట్వీట్ షేర్ చేశారు. ఈ సాంగ్ ని నవంబర్ 22న అనౌన్స్ చేయనుండగా, ప్రోమోని 25న, సాంగ్ ని 27న రిలీజ్ చేయనున్నారట. ఇక ఇదొక మెలోడీ సాంగ్ అని తమన్ కన్ఫామ్ చేశారు. రామ్ చరణ్ మూవీ నుండి ఒక మెలోడీ వచ్చి చాలా రోజులైంది. దీంతో శంకర్ డైరెక్షన్, తమన్ మ్యూజిక్, రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ ఈ కాంబినేషన్‌లో మెలోడీ అంటే మెగా ఫ్యాన్స్ చెవులు కోసుకుంటున్నారు. ఇక లిరిసిస్ట్ రామజోగయ్య శాస్త్రి ట్వీట్ చేస్తూ.. 'విని చాలా రోజులైంది. కానీ ఇంకా నా మనసులో మారు మ్రోగుతూనే ఉంది. విన్న వెంటనే నచ్చేసే మోలోడీ' అంటూ పోస్ట్ చేశారు. అలాగే తమన్ నుండి రాబోతున్న నెక్స్ట్ లెవల్ సాంగ్ గా చెప్పుకొచ్చారు. దీంతో చరణ్ అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది.

# రెహమాన్‌కి మరో అత్యున్నత పురస్కారం

ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్‌కి మరో అంతర్జాతీయ స్థాయి అత్యున్నత పురస్కారం లభించింది. హాలీవుడ్ మ్యూజిక్ ఇన్ మీడియా అవార్డ్స్‌లో ఏఆర్ రెహమాన్‌కి పురస్కారం లభించింది. 'ది గోట్ లైఫ్' సినిమాకు గాను ఉత్తమ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించినందుకు గాను రెహమాన్‌కి ఈ అత్యున్నత పురస్కారం దక్కింది. లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ఈ అవార్డు వేడుకలో రెహమాన్ పాల్గొనలేక పోయారు. ఆయన తరపున ది గోట్ లైఫ్ సినిమా దర్శకుడు బ్లెస్సీ ఆ అవార్డును అందుకున్నారు. విదేశీ భాషా చిత్రం విభాగంలో ఉత్తమ నేపథ్య సంగీతం అవార్డును



సొంతం చేసుకున్న ఏఆర్ రెహమాన్‌కి అంతర్జాతీయ స్థాయిలో అభినందనలు దక్కుతున్నాయి.
పృథ్వీరాజ్ సుకుమారన్, అమలా పాల్ ఇంకా ప్రముఖ నటీనటులు నటించిన ఈ సినిమాకి బ్లెస్సీ దర్శకత్వం వహించగా తెలుగులో మైత్రి మూవీ మేకర్స్ వారు విడుదల చేయడం జరిగింది. ఈ సినిమా కోసం



పృథ్వీరాజ్ సుకుమారన్ పదుల కొద్ది కేజీల బరువు తగ్గడంతో పాటు, ఏడారిలోని సన్నివేశాలు అద్భుతంగా చిత్రీకరించారు. చాలా నేచురల్‌గా ఉన్న సన్నివేశాలకు సంగీత దర్శకుడు రెహమాన్ ఇచ్చిన సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సినిమా విడుదల సమయంలోనే రెహమాన్ నేపథ్య సంగీతంకు విమర్శకుల ప్రశంసలు దక్కిన విషయం తెల్సిందే. ది గోట్ లైఫ్ సినిమా బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కి అవార్డు రావడం పట్ల రెహమాన్ స్పందిస్తూ సినిమాను చాలా నేచురల్‌గా రూపొందించిన దర్శకుడు బ్లెస్సీకి అభినందనలు అన్నారు. అంతే కాకుండా ఈ అవార్డును ఇచ్చిన జ్యూరీ మెంబర్స్‌కి రెహమాన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుతం రెహమాన్ పలు బాలీవుడ్ సినిమాలతో పాటు తెలుగులో రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా కోసం సంగీతాన్ని అందిస్తున్నారు. త్వరలో తెలుగు లో మరిన్ని సినిమాలతో ఆయన ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

# పుష్ప-2 విడుదలతో పూనకం

విశాఖలో భారీ కటౌట్ ఏర్పాటులో అభిమానులు టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ నటిస్తోన్న పాన్ ఇండియా సినిమా పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. ఈయేడాది డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏదో ఒక అప్‌డేట్‌తో నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో అరుదైన రికార్డును ఖాతాలో వేసుకోబోతుందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకీ విషయమేంటంటే.. బన్నీ అభిమానులు వైజాగ్‌లోని సంగం శరత్ థియేటర్‌లో అల్లు అర్జున్ భారీ కటౌట్‌ను రెడీ చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం పెద్ద ఎత్తున కటౌట్‌ను నిర్మిస్తున్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అతిపెద్దది కావడం విశేషం. భారీ కటౌట్‌తో సరికొత్త రికార్డును ఖాతాలో వేసుకుంటుండగా.. ఆ కటౌట్‌ను చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు. సీక్వెల్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా సందడి చేయనుంది. ఈ చిత్రంలో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీకి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# విభిన్నంగా సత్యదేవ్ జీబ్రా మూవీ

టాలెంటెడ్ యాక్టర్ సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హైలీ యాంటిసిపేటెడ్ మల్టీ స్టారర్ 'జీబ్రా' ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిషినాటో హీరోయిన్స్ గా నటించారు. తాజాగా ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జీబ్రా..అనేది బ్లాక్ అండ్ వైట్ కి మెటాఫర్. బ్లాక్ మనీ, వైట్ మనీ చుట్టూ జరిగే కథ ఇది. అలాగే చివరివరకూ ఎవరు మంచి ఎవరు చెడు అనేది తెలీదు. ప్రతి ఒక్కరిలో గ్రే వుంటుంది. అందుకే టైటిల్ ఫాంట్ కి గ్రే పెట్టి, సినిమాకి జీబ్రా అనే టైటిల్ పెట్టారు. తెలుగు సినిమా ప్రేక్షకుల కోరిక నెరవేరినట్లు తెలుస్తోంది. ఎంతో టాలెంట్ ఉన్న యాక్టర్ సత్యదేవ్ కి రావాల్సినంత సక్సెస్ రాలేదు అనేది వాస్తవం. 'జీబ్రా' మూవీతో ఆయన ఆ సక్సెస్ ని అందుకున్నట్లు తెలుస్తోంది. ఓవరాల్ ట్విట్టర్ వేదికగా సినిమాకి పాజిటివ్ రివ్యూస్ కనిపిస్తున్నాయి. మంచి కంటెంట్ తో దర్శకుడు ఎంగేజింగ్ గా కథని చూపించడంలో సక్సెస్ అయినట్లు తెలుస్తోంది. ఇక యాక్టింగ్ లో ఎప్పటిలాగానే సత్యదేవ్ తో పాటు ధనుంజయ అదరగొట్టారు అంటున్నారు.



క కథని ఈశ్వర్ కార్తీక్ చాలా బ్రిలియంట్ గా రాశారంటూ పొగడ్తలతో ముంచేస్తునారు. కామెడీ, సస్పెన్స్, థ్రిల్లర్, యాక్షన్ అన్ని విభాగాల్లోనూ సినిమాకి పాజిటివ్ మార్కులు వేస్తున్నారు. ఇక ధనంజయ క్యారెక్టరైజేషన్ అద్భుతంగా తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. ఇక మరికొందరు సినిమా ఫస్ట్ హాఫ్ ఓకే, సెకండాఫ్ బ్లాక్‌బస్టర్ అంటూ రివ్యూలు ఇస్తున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com